ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 189, పేజీలు : 12 వెల : 6.50

## డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## తుఫాను ముప్పుతో మూడేళ్లలో 300 మంది మృతి

9లో



సోమవారం హైదరాబాద్‌లో గద్దర్ అంతిమయాత్ర దృశ్యం

# గద్దర్‌కు విప్లవ జోహార్లు

### మంత్రి బొత్స సహా ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

### అంత్యక్రియలనకు అశేష సంఖ్యలో హాజరైన అభిమానలు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎర్రసూరీడు యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ అంత్యక్రియలు అశేష జనవాహిని నడుమ అధికార లాంఛనాలుతో పూర్తి అయ్యాయి. సిఎం కెసిఆర్‌తో పాటుగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు కవులు, కళాకారులు ఉద్యమ నేతకు నివాళులర్పించారు. సాయంత్రం మూడు గంటలు సమయంలో ఎల్బీ స్టేడియం నుంచి పార్థివ దేహాన్ని అల్వాల్‌లోని ఆయన నివాసానికి తీసుకుని వచ్చారు. వేలాదిగా తరలివచ్చిన ఆయన అభిమానులు రాజకీయ నాయకులు కళాకారులు ఆఖరి చూపు కోసం బారులు తీరారు. సిఎం కెసిఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు గద్దర్ నివాసానికి వచ్చి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సాభూతిని వ్యక్తం చేశారు. ఇంటి నుంచి సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో మహాబోధి పాఠశాలకు వచ్చిన మృత దేహంతో పాటు భార్య విమాలా గద్దర్ కుమారుడు సూరీడు కూతురు వెన్నెల ఉన్నారు. తండోప తండాలుగా వచ్చిన అభిమానులు స్థానిక ప్రజానికాన్ని అదుపు చేయడం పోలీసులకు ఒకానొక సందర్భంలో కష్టతరంగా మారింది. ముందు జాగ్రత్త చర్యగా కుటుంబ సభ్యులు, మీడియా, రాజకీయ ప్రముఖులను మాత్రమే ఖనన ప్రదేశంలోకి అనుమతించారు. గద్దర్ పార్థివ దేహాన్ని చూసేందుకు చెట్లు చేమలు ఇళ్ళపై ఎక్కి తమ అభిమాన పోరాట యోధుడిని చూడడానికి అష్టకష్టాలు పడ్డారు. కొన్ని సందర్భాలులో ప్రహరీ గోడలు దూకి లోపలికి ప్రవేశించారు. హిందూ బుద్ధయిజం ఆచార సాంప్రదాయాలు ప్రకారం కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గద్దర్ పార్థివ దేహానికి పూజలు అనంతరం అంత్యక్రియలు స్థలం వద్దకు తీసుకుని రావడానికి కష్ట పడాల్సి వచ్చింది. వేలాదిగా ఉన్న అభిమానులు ఆఖరి చూపు కోసం మరింత సమయం పార్థివ దేహాన్ని ఉంచాలని పట్టు పట్టారు. కార్యక్రమం నిర్వాహకులు ≫2



# సభలోకి మళ్లీ రాహుల్

### లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీ

### జైలు శిక్షపై సుప్రీం స్టే నేపథ్యంలో పార్లమెంటు సభ్యత్వం యథావిధిగా కొనసాగింపు

### సంబరాలు చేసుకొన్న కాంగ్రెస్ నేతలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మళ్లీ లోక్‌సభలో అడుగుపెట్టారు. ఆయనపై వేసిన అనర్హతను ఎత్తివేసినట్లు లోక్‌సభ సచివాలయం సోమవారం ప్రకటించింది. 'మోడీ ఇంటి పేరు'పైచేసిన వ్యాఖ్యల కేసులో ఆయనకు దిగువస్థాయి కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం సోమవారం నోటిఫికేషన్ జారీచేసింది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంటు భవన్‌కు చేరుకుని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ≫10

# త్వరలోనే పోలవరం ప్యాకేజి



సోమవారం కూనవరం సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

### కేంద్రం ఆమోదిస్తుందన్న సిఎం జగన్

### వరద బాధితులకు పూర్తి సాయం

### లీడార్ సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు

### కూనవరం వరదబాధితుల పరామర్శ సభలో ముఖ్యమంత్రి

**చింతూరు/కూనవరం ఆగస్టు 7 ప్రభాతవార్త:** పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం వరదబాధితులను పరమర్శించేటందుకు కూనవరం వచ్చిన ఆయన వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ, గోదావరి వరద ఉధృతికి దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని, దాంతో అనేక గ్రామాలు నీటమునిగి ప్రజలు ఇబ్బంది పడ్డారని అందుకే వరద బాధితులకు సహాయం మాటల్లో కాదని, అది చేతల్లో చేసి చూపించామని ఆయన అన్నారు. లీడార్‌సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు చేరినట్టు సిఎం ప్రకటించారు. మీలో ఎవరికైతె వరద సహాయం అందలేదో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని ఇక్కడి అధికారులను అడుగుదామని, వరద బాధితులందరికి సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని, అధికారులు వారం రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు న్యాయం జరిగేలా చేశారని, వరదలు వచ్చినప్పుడు ఫోటోల కోసం తాను వెళ్లకుండా అధికారులకు అన్ని వనరులు సమకూర్చినట్టు ఆయన తెలిపారు.
గ్రామ సచివాలయం, వాలంటీర్లు, రెవెన్యూ, పోలీసుతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారని వారందరిని పేరు పేరునా అభినందిస్తున్నానని ఆయన సభా వేదికమీద ప్రకటించారు. కలెక్టర్‌ను ఎంపవర్ చేసి వారిని యాక్టివ్ చేసి ఏ ఒక్కరు కూడా సహాయం అందలేదు అనకుండా చూడాలని ఆదేశించానని ఆయన అన్నారు. చూట్టూ వరద వచ్చి ఇండ్లలోకి వరద రాకున్నా నిత్యవసరాలు అందిచాలని, రేషన్ ఇవ్వాలని ఆదేశించామని, ఈ ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వం అని అన్నారు. ముంపు ప్రాంతాలను లీడార్ సర్వే చేయించామని 41.15 కాంటూరు పాయింటులో తమ గ్రామాలను చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని, రహదారి సౌకర్యం కోల్పోతున్న గ్రామాలు సైతం ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఇతర ప్రాంతాలకు తరలివెళ్లటానికి సిద్ధంగా ఉన్నట్టు చెపుతున్నారని, అందుకోసమే లీడార్ సర్వే చేపట్టి మొత్తం 48 గ్రామాలను ఫస్ట్ ఫేజ్‌లో 41.15కాంటూరు పాయింట్‌లో చేర్చామని, ఇప్పటికే నివేదికలు సిద్ధంచేసి పోలవరం ఆథారిటికి, కేంద్రానికి, కేంద్ర జలశక్తికి నివేదిక ≫2

## 73 ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతి 'నో'

**విజయవాడ.ఆగస్టు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం 73 ఇంజినీరింగ్ కళాశాలలకు కౌన్సిలింగ్ జాబితా నుంచి తొలిగించింది. ఈ కళాశాలల్లో రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ అనుమతించింది. విశ్వవిద్యాల యాలకు అనుబంధ గుర్తింపు, ఇతరత్ర సేవల కింద చెల్లించాల్సిన ఫీజుల బకాయిలను ఆయా కళాశాలలు చెల్లించలేదనే కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో ఎఐసిటిఇ ( అఖిలభారత సాంకేతిక విద్యామండలి) 252 కళాశాలలకు అనుమతిచ్చింది. అయితే ఆయా విశ్వవిద్యాల యాల నుంచి లభించిన సమాచారం. అభ్యంతర కారణాలతో 179 ఇంజినీరింగ్ కళాశాలలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇదే సందర్భంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో బిటెక్, బీఆర్క్, మెరైన్ ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 2023-24 సంవత్సరానికి కనీస ఫీజు ≫2

## అద్భుతాలు సృష్టిస్తున్న నేత కార్మికులు

### సేంద్రియ విధానంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి

**విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేత ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లో నేత కార్మికులు అద్భుతాలను సృష్టిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి కె.సునీత వ్యాఖ్యానించారు మన రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులకు విదేశాల్లో అనుహ్య ఆదరణ లబిస్తోందన్నారు. సేంద్రీయ విధానంలో మన రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇందుకు సీఎం జగన్ ఎంతో ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని స్టెలా మేరిస్ ఇండోర్ స్టేడియంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆప్కాబ్ ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్గానిక్ హ్యాండ్‌లూమ్‌కు పెరుగుతున్న ప్రాచుర్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ఏడాది 800 ఎకరాల్లో సేంద్రీయ పద్ధతిలో పత్తిసాగు ≫2

# 'అసైన్డ్'పై యాజమాన్య హక్కులు




### ● సాగుదారుల కోసం ఆర్డినెన్స్ జారీ
### ● నిబంధనలు కచ్చితంగా అమలు ● అభ్యంతరాల కోసం 7 రోజుల వ్యవధి: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అసైన్డ్ భూములపై 20 ఏళ్ల దాటి స్వాధీనంలో ఉన్న వారికి యాజమాన్య హక్కులను ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆర్డినెన్స్‌ను అనుసరించి సాగుదా రులకు హక్కులు కల్పిస్తూ సంబంధిత చట్టంలో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు అనుగుణంగా ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ అమలుకు సంబంధించి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తిస్థాయిలో తగిన పరిశీలన చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. లబ్దిదారులు ఎవ్వరికి అన్యాయం జరగకూడదన్నారు. క్షుణంగా పరిశీలన చేసి, ఇందుకు సంబంధించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలా తీసుకున్న అంశాలను క్రాస్ చెకింగ్ చేయాలని అధికారులకు ఆయన నేరుగా ఆదేశాలు జారీ చేసారు. ఈ ప్రక్రియను అమలు చేయాలంటే ఆ తరువాతే యాజమాన్య హక్కులు కల్పించే భూముల జాబితాను గుర్తించాలన్నారు. వాటిని 22(ఎ) జాబితా తొలగించాలని జిల్లా రిజిస్ట్రార్లుకు కలెక్టర్లు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి భూపరిపాలన ప్రధాన కమీషనర్, రెవెన్యూశాఖల ద్వారా కలెక్టర్లు ఈ -ఫైల్ విధానంలో ఆదేశాలివ్వాలని సిఎం వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ అధికార యంత్రాంగం తెలిపిన వివరాలను అనుసరించి సిఎం జగన్ అధికారులకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించే విషయంలో పూర్తి స్థాయిలో నిఘా, పారదర్శకత ఉండాలన్నారు. ప్రభుత్వం భూమి కేటాయించిన వ్యక్తి, అతను లేకపోతే అతని వారసుల ఆధీనంలో ఆభూమి ఉంటేనే యాజమాన్యహక్కులు కల్పించాలని సూచించారు. ఆ భూములను 1908 రిజిస్ట్రేషన్ల చట్టంలోని నిషేధిత జాబితా22(ఎ) నుంచి తొలిగించాలని ఆదేశించారు. లంక భూములు, నీటి వనరులకు పంబంధించిన భూములకు ఇందులో నుంచి మినహాయించాలని సూచించారు.
వీఆర్ వోలు, తహసీల్దార్లు ఆర్డీవో/ సబ్‌కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు ఏం చేయాలనే అంశాలను నిర్దిష్టంగా మార్గదర్శకాల్లో వివరించారు. మనం రూపొందించిన ఆర్డినెన్స్‌ను అనుసరించి రికార్డులు సంప్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ (పీవోఎల్‌ఆర్)లో కీలక మార్పులకు సంబంధించి తహశీల్దార్లు, వ్యవసాయం, ఇళ్లపట్టాల కోసం అసైన్ చేసిన భూములను గుర్తించాలి. వాటిని బట్టి వీర్వోలు ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం వివరాలను సమకూర్చాలి. ఇప్పటికే గుర్తించిన సర్వే నంబర్లు ప్రకారం ఆ భూముల డీకేటి రిజిస్టర్లు, 1బీ, అడంగల్ 22(ఎ) జాబితా, ఇతర రెవెన్యూ రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో వందశాతం తనిఖీలు నిర్వహించాలి. ప్రతి సర్వే నెంబ ≫2

# జాబిల్లికి చేరువలోకి..

### కక్ష్యలోకి వెళ్లగానే చిత్రాలు తీసిన చంద్రయాన్-3



చంద్ర కక్ష్యలో క్రమేణా వృత్తాకారంలోకి చంద్రయాన్-3



చంద్రయాన్ తీసిన జాబిలి చిత్రం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 7 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 జాబిలి కక్ష్యలోకి అడుగు పెట్టీపెట్టగానే చందమామ ఫొటోలు తీసేసింది. ఇస్రో సగర్వంగా ఈ ఫొటోలను వీడియో రూపంలో విడుదల చేసింది. ప్రస్తుతం చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో ప్రయాణం చేస్తోంది. దీర్ఘ వృత్తాకారం నుంచి వృత్తాకార కక్ష్యలోకి చంద్రయాన్-3 మళ్లుతోంది. సోమవారం చంద్రునికి దగ్గరగా 4313 కిలోమీటర్లు, చంద్రునికి దూరంగా 18వేల 074 కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. ఆదివారం రాత్రి జరిగిన చంద్రయాన్-3కి సంబంధించిన మొదటి మూన్ బౌండ్ ఆర్బిట్ ఆపరేషన్ విజయవంతమైంది. ఈ నెల 9న మధ్యాహ్నం జరగనున్న మరో కీలక ఆపరేషన్ ద్వారా చంద్రునికి మరింత దగ్గరగా చంద్రయాన్‌ను మళ్లించబోతున్నారు. ఇదిలావుంటే చంద్రుని కక్ష్యలో ప్రవేశించిన అనంతరం చంద్రయాన్-3 అప్పుడే తన పనితనం మొదలుపెట్టింది. చంద్రుని ఫొటోలను తీసి పంపించడంలో చంద్రయాన్-3లోని కెమెరాలు విజయం సాధించాయి. వీటిని ఒక వీడియో రూపంలో ఇస్రో విడుదల చేసింది. 45 సెకన్ల ఈ వీడియోలో చంద్రునిపై ఉన్న బిలాలు కనిపిస్తున్నాయి. చంద్రయాన్-2లాగే చంద్రయాన్-3 కూడా చంద్రుని చుట్టూ తిరుగుతూనే విభిన్న ప్రదేశాల్లో ఫొటోలు తీసి భూకేంద్రాలకు పంపించడం మొదలైంది. ఈ సారి ఈ ఫొటోలు చాలా స్పష్టంగా ఉండటం విశేషం. శాస్త్రవేత్తలు జాబిలి రంగులను, అక్కడున్న ఎత్తుపల్లాలను కూడా స్పష్టంగా గుర్తించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఉంచుతున్నారు.



# ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు 'పెద్దల' ఆమోదం


### రాజ్యసభలో 131-102 ఓట్ల తేడాతో మద్దతు

### ఎన్డీయేకు బాసటగా టిడిపి, బిజెడి, వైఎస్సార్సీలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించిన వివాదాస్పద బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొందింది. జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంత ఢిల్లీలోని సవరణ బిల్లు 2023ను సోమవారం 131 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. విపక్షాలతరపున 102 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. విపక్షాలపరంగా ఈ బిల్లుకు వ్యతిరేకంగా శక్తివంతంగా పోరా ≫2

# పోలవరం పూర్తికి చిత్తశుద్ధిలేని సర్కార్

### ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు



**పోలవరం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి లక్షలాది మంది ప్రజలకు ఉపయోగపడే పోలవరం ప్రాజెక్టు పట్ల జగన్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని, ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ పోవడానికి దిగువ కాపర్ డ్యాం నుండి లోపలకి వరద నీరు రావడం వల్ల దెబ్బతిందన్నారు. 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలువ ఉండటానికి ఎగువ కాపర్ డ్యాం కట్టడం జరిగిందన్నారు. 2020లో వరద నీరు 22 లక్షల క్యూసెక్కుల చేరుకుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కొద్దిగా గ్యాప్‌లు ఉంచడం జరిగిందన్నారు. 2019 లో అధికారం పోయింది, గ్యాప్‌లు సరిచేసే సమయంలో కాంట్రాక్టర్లు మార్చారు ఇంజనీర్లులను మార్చారు.
18 నెలలు అయింది వర్షాలు మొదలయ్యాయి దాని వల్ల దిగువ కాపర్ డ్యాం ద్వారా నీరు వచ్చి డయాఫ్రమ్ వాల్ వద్ద దెబ్బతింది అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తన కల అని తెలిపారు. ఆ కల సాకారం కావాలి. ఈ ≫2





గద్దర్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న గరికపాటి, ఎన్‌వి రమణ

# గద్దర్‌కు విప్లవ జోహార్లు

పోలీసులు సర్ది చెప్పడంతో వారు శాంతించారు. అంత్యక్రియలు ఆసాంతం అధికార పార్టీ ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు క్రాంతి, రసమయి బాలకిషన్, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి ప్రతినిధులు మల్లు రవి, సంపత్ కుమార్, మధుయాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, మంద క్రిష్ణమాదిగలతో పాటుగా కవులు కళాకారులు నారాయణ మూర్తి, విమలక్క, మా భూమి నర్సింగ్‌రావు, గాదె ఇన్నయ్య,పాశం యాదగిరి, జనశక్తి రాజన్నలు ఉన్నారు. డిసిపి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అంత్యక్రియలు ఏర్పాట్లును దగ్గర ఉండి చూసుకున్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాఠశాలలో జరిగిన ఏర్పాట్లును పర్యవేక్షించడం జరిగింది.

**జనసంద్రమైన అల్వాల్, స్వల్ప తోపులాట**

అంతిమ యాత్ర అల్వాల్‌కు చేరుకుంటుందనే వార్తతో వేలాదిగా అభిమానులు ప్రజలు రోడ్లు పైకి వచ్చారు. జన ప్రవాహాన్ని చూసిన పోలీసులు బారికేడ్లుతో ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి వచ్చింది. అంచనాలకుమించి కవులు, కళాకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యమ నేతలు ప్రజలు అంత్యక్రియలు వేదికైన మహాబోధి పాఠశాల వైపు కదిలారు. మధ్యాహ్నం నుంచే వివిధ జిల్లాల నుంచి ప్రజలు అభిమాన నాయకుడి దర్శనం కోసం రావడం కనిపించింది. స్వల్ప కళాకారులు గద్దర్ చిత్రపటాలతో ఆట పాటలతో నివాళులర్పించారు. మహా బోధి పాఠశాలకు వెళ్ళే అన్ని మార్గాలను కిలోమీటరు ముందు నుండే వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది. పార్థివ దేహం భూదేవినగర్‌కు రాగానే స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ప్రజలను అభిమానులు నియంత్రించడానికి అదనపు బలగాలను రప్పించారు. డిసిపి స్థాయి పోలీసు అధికారి అంత్యక్రియలను పర్యవేక్షించారు.

**అంతిమ యాత్రలో అపశృతి: సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ మృతి**

గద్దర్‌కు అత్యంత సన్నిహితుడు సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ అంతిమ యాత్రలో ఊపిరి ఆడక మృతి చెందడంతో కళాకారులు ప్రజలు షాక్‌కు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన గద్దర్ పార్థీవదేహం వద్దే ఉన్నారు. ఎల్బీస్టేడియంనుంచి అల్వాల్‌వరకు సాగిన అంతిమ యాత్ర వాహనంలో ఆయన ఉన్నారు. గద్దర్ నివాసం భూదేవినగర్ వద్ద ఊపిరి తీసుకోవడం ఆయనకు కష్ట తరంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వద్ద ప్రాథమిక చికిత్సను అందించారు. వైద్య పరీక్షల కోసం కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించే లోపే ఆయన తుది శ్వాస విడిచారు.

**ప్రాణ స్నేహితుడి అంత్యక్రియలు రోజే ఆగిన సియాసత్ ఎడిటర్ ఊపిరి**

నాలుగు దశాబ్దాలుగా వారు ప్రాణ స్నేహితులు, ఒకరి కష్టాలలో ఒకరు చేదోడు వాదోడుగా ఉన్నారు. గద్దర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆయన సూచనలు సలహాలు తీసుకునే వారు. అటువంటి ఆప్త మిత్రుడు గద్దర్ పరమదించారనే వార్త తెలుసుకుని సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ ఆదివారం అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారిలో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. అంతిమ యాత్ర ఆఖరి దశ వరకు ఉన్న ఆయన ఆకస్మిక మరణం అందరిని కలచి వేసింది. ప్రాణ స్నేహితుడితో పాటే అనంత లోకాలకు వెళ్లడం యాదృచ్చికమా దైవ నిర్ణయమా అని అంత్యక్రియలలో పాల్గొన్న తోటి సహచరులు అనుకోవడం కనిపించింది.

# పోలవరం పూర్తికి చిత్తశుద్ధిలేని సర్కార్

ప్రభుత్వం ప్రాజెక్టును గోదావరిలో కలిపేసిందని విమర్శించారు.2021 సంవత్సరంలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన వారు ఇప్పుడు ఎప్పుడు ప్రాజెక్టు పూర్తవుతుందో చెప్పాలేని దుస్థితికి తీసుకొచ్చారన్నారు. పోలవరం పూర్తి చేయాలి రాష్ట్రంలో నదులు అనుసంధానం చేయాలి ఉమ్మడి గోదావరి జిల్లాలో ఒక్క ఎకరం కూడా నీరు లేకుండా ఉండకూడదని తన లక్ష్యం సాధిస్తాం అన్నారు.పోలవరం హాయంలో 4114 కోట్ల రూపాయలకు ఖర్చు చేశామన్నారు.కానీ వైఎస్ఆర్ ప్రభుత్వం కేవలం 1890 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గైడ్ బండ్ విషయంలో నాసిరకం పనులు చేశారని దాని వల్ల కుంగిపోయిందన్నారు.ప్రాజెక్టులో కార్మికులకు పనులు లేకుండా పోయిందని అందరూ వారి రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు.నిర్వాసితులను గోదావరిలో వదిలేసారన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులు పడకేసాయని అన్నారు. పీతల సుజాత బూరుగుపల్లి శేషారావు, చింతమనేని ప్రభాకర్,కెఎస్ జవహర్,దేవునేని ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, పీతాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, బొరగం శ్రీనివాస్ ఉన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:07/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 136285
2nd Prize Rs.7000/- 38493
3rd Prize Rs.3500/-
02157 07119 11373 31484 42733
65780 66482 70014 81113 89902
4th Prize Rs.200/-
2019 2761 3666 3931 6252 6354 8157
8492 9197 9354
5th Prize Rs.100/-
0701 3532 4670 4703 4917 7612 7720
8072 9822 9946
6th Prize Rs.50/-
0387 2045 4087 4936 6836 7713 9361
0464 2334 4178 5051 6912 7717 9501
0506 2409 4269 5188 7209 7756 9596
0508 2486 4309 5280 7218 7777 9696
0677 2600 4431 5458 7219 7880 9866
0819 2716 4484 5468 7250 7995 9881
0855 2738 4526 5500 7252 8213 9883
1092 2744 4565 5587 7392 8420 9890
1237 2883 4675 5762 7480 8547 9897
1331 2935 4848 5769 7498 8651 9980
1500 2972 4865 6250 7534 8789
1578 3283 4887 6548 7583 8938
1590 3502 4890 6600 7627 9050
1613 3821 4906 6752 7666 9277
1797 4023 4927 6775 7712 9348

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 698354
2nd Prize Rs.7000/- 41477
3rd Prize Rs.3500/-
02178 10666 17149 38928 50730
58813 64876 68443 70413 80740
4th Prize Rs.200/-
0428 1741 3643 3844 4088 4254 5870
8764 9703 9729
5th Prize Rs.100/-
0306 0899 1840 2315 3545 4368 4500
5043 5768 7685
6th Prize Rs.50/-
0057 1459 3100 4990 6283 7620 9100
0065 1490 3128 5034 6350 7622 9346
0098 1630 3218 5157 6355 7765 9460
0186 1680 3554 5213 6693 7855 9557
0375 1757 3658 5226 6750 7883 9604
0409 1787 3706 5254 6788 8075 9678
0559 1894 3742 5285 6936 8270 9718
0573 2096 3856 5412 7140 8324 9801
0851 2324 4121 5447 7266 8338 9969
0858 2366 4216 5543 7285 8426 9973
0908 2391 4239 5630 7331 8442
1003 2474 4253 5786 7372 8485
1202 2596 4304 5794 7390 8758
1244 2889 4312 5950 7456 8773
1288 2962 4579 6164 7610 9076

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:07/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 995842
2nd Prize Rs.7000/- 78500
3rd Prize Rs.3500/-
21299 21348 30554 38066 38855
47147 49183 60426 62435 71735
4th Prize Rs.200/-
1730 3245 6342 6497 7145 7329 7485
7536 9242 9430
5th Prize Rs.100/-
1162 2027 4115 4549 5119 5265 5941
5999 8022 8036
6th Prize Rs.50/-
0046 1412 2702 4467 5739 7659 9293
0210 1561 2880 4473 5787 7687 9617
0213 1606 2939 4556 5832 8224 9620
0221 1611 3077 4755 5867 8237 9641
0364 1635 3399 4815 6094 8521 9700
0373 1754 3462 4929 6278 8564 9790
0376 1796 3492 4930 6338 8597 9818
0553 1872 3548 4947 6913 8804 9823
0712 1908 3909 5002 6983 8811 9836
0734 1950 3958 5050 7247 8816 9864
0898 1980 4039 5382 7359 8907
1170 2324 4168 5383 7452 8993
1258 2573 4235 5537 7502 9151
1338 2594 4359 5604 7533 9207
1409 2628 4439 5646 7540 9267

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 762676
2nd Prize Rs.7000/- 73080
3rd Prize Rs.3500/-
19554 31818 36022 45189 45265
55905 59062 60992 68404 79606
4th Prize Rs.200/-
0457 0581 2229 2462 4069 4162 6740
6876 7827 9655
5th Prize Rs.100/-
0254 0714 1119 3211 5201 5619 5665
7196 7228 7572
6th Prize Rs.50/-
0070 1851 3351 4182 6131 7509 9195
0151 1869 3408 4194 6247 7624 9230
0433 2047 3410 4359 6444 7678 9252
0506 2144 3411 4386 6447 7699 9273
0741 2164 3546 4504 6453 7810 9486
0847 2218 3575 4630 6478 7813 9550
0998 2272 3599 4701 6590 7892 9619
0999 2567 3610 4745 6760 7935 9761
1097 2669 3611 5156 6786 8566 9763
1192 2770 3630 5203 7046 8751 9938
1305 2846 3657 5331 7160 8755
1331 3082 3773 5540 7266 8971
1388 3132 3864 5630 7370 8999
1684 3206 4004 5830 7390 9098
1840 3332 4066 6015 7448 9105

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:07/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 525631
2nd Prize Rs.7000/- 27941
3rd Prize Rs.3500/-
07376 22664 34730 59037 68801
72824 75846 76355 82194 97763
4th Prize Rs.200/-
1455 2731 2977 6703 8554 8947 9004
9407 9682 9931
5th Prize Rs.100/-
0628 0861 0936 2037 3504 4657 5985
8552 9151 9322
6th Prize Rs.50/-
0134 1118 3260 4830 6493 7372 8827
0173 1282 3290 5026 6677 7454 8913
0201 1345 3636 5233 6699 7534 9038
0289 1531 3722 5357 6760 8032 9133
0297 1684 3725 5420 6782 8051 9177
0298 1854 3731 5553 6813 8064 9181
0299 1870 3765 5561 6840 8251 9206
0354 2202 3774 5579 6986 8283 9531
0583 2619 3986 5591 6997 8369 9737
0631 2674 4085 5752 7036 8471 9847
0678 2697 4091 5759 7091 8482
0733 3032 4475 5926 7098 8578
0779 3065 4678 5951 7177 8590
0790 3076 4707 6049 7218 8741
1031 3236 4713 6093 7250 8825

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 351369
2nd Prize Rs.7000/- 58077
3rd Prize Rs.3500/-
09576 13252 22215 27303 39856
41918 70544 80433 84723 96349
4th Prize Rs.200/-
0151 0425 0777 5071 5208 5513 8559
8804 9020 9870
5th Prize Rs.100/-
0074 2571 3329 4286 4588 5877 6013
7008 8741 9667
6th Prize Rs.50/-
0204 2098 3311 4801 5925 7801 8977
0429 2139 3384 4962 5970 7990 9013
0731 2331 3472 5019 6088 8037 9437
1064 2427 3567 5116 6390 8047 9460
1249 2476 3721 5136 6456 8131 9505
1250 2508 3781 5142 6703 8360 9568
1270 2676 3815 5143 6906 8526 9630
1277 2679 4043 5250 7057 8686 9709
1338 2726 4133 5338 7324 8694 9914
1357 2753 4160 5378 7421 8739 9955
1811 2774 4166 5393 7509 8763
1837 2860 4272 5655 7545 8822
1956 3219 4449 5805 7636 8835
2000 3258 4626 5878 7647 8879
2036 3304 4648 5896 7741 8894

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:07/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 373525
2nd Prize Rs.7000/- 17313
3rd Prize Rs.3500/-
17531 22629 37237 53248 57562
59343 64389 64973 77580 79443
4th Prize Rs.200/-
1334 1892 3142 5068 6177 6435 6996
7825 8924 8985
5th Prize Rs.100/-
0101 1557 3590 4579 4587 8313 8520
8740 9072 9233
6th Prize Rs.50/-
0041 1520 2469 3120 4904 7643 8734
0105 1622 2485 3295 5508 7662 8891
0119 1825 2666 3395 5537 7848 8938
0285 1922 2707 3503 5574 7851 8976
0453 1949 2734 3585 6344 7892 9052
0658 1972 2775 3627 6371 7998 9210
0663 1991 2799 3818 6417 8062 9414
0733 2073 2847 3982 6484 8084 9552
0774 2160 2848 4036 6584 8105 9815
0817 2192 2850 4058 6689 8110 9972
0851 2215 2924 4228 6918 8124
0940 2235 2984 4229 7062 8401
1195 2325 2988 4657 7135 8434
1227 2347 3033 4659 7295 8492
1337 2396 3041 4844 7344 8654

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 173400
2nd Prize Rs.7000/- 55227
3rd Prize Rs.3500/-
18758 42966 53670 59735 60996
64981 84855 89361 95620 97229
4th Prize Rs.200/-
0147 0211 1365 4024 4596 6141 6460
6959 8226 9744
5th Prize Rs.100/-
0715 1031 1359 2255 3935 6241 6656
7301 7601 9277
6th Prize Rs.50/-
0023 1372 2871 4603 6353 7825 9124
0107 1433 3088 5017 6394 7917 9444
0162 1466 3329 5098 6617 7930 9453
0181 1474 3424 5105 6666 8080 9465
0199 1488 3456 5340 6734 8101 9786
0281 1619 3588 5372 6970 8247 9887
0406 1639 3590 5536 7024 8278 9900
0540 1879 3803 5672 7056 8510 9927
0565 2105 3901 5860 7214 8702 9968
0657 2388 3950 5873 7238 8790 9970
0712 2532 4073 5883 7388 8854
0992 2658 4077 5915 7487 8879
1082 2709 4370 6040 7504 8994
1185 2726 4572 6261 7673 9066
1207 2807 4599 6322 7783 9112

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:07/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 232200
2nd Prize Rs.7000/- 24909
3rd Prize Rs.3500/-
01035 03179 19861 45757 47567
48133 62431 74779 83325 92436
4th Prize Rs.200/-
0482 1458 1597 3241 3643 4196 4492
4506 4640 9065
5th Prize Rs.100/-
0691 2404 2522 3992 4040 6526 7572
8385 8794 9943
6th Prize Rs.50/-
0072 2077 3359 4854 6091 7886 9170
0390 2082 3375 4888 6201 8121 9273
0470 2263 3396 4961 6211 8126 9314
0959 2381 3502 5137 6215 8178 9336
1012 2478 3559 5245 6392 8222 9446
1054 2490 3815 5270 6488 8383 9492
1236 2535 3832 5271 6563 8419 9494
1297 2541 3923 5314 6687 8484 9756
1452 2693 4047 5353 6728 8486 9812
1533 3035 4070 5437 7049 8497 9849
1609 3057 4293 5509 7085 8506
1631 3087 4395 5845 7146 8520
1797 3208 4450 5861 7289 8966
1893 3265 4466 5935 7683 9055
1910 3347 4688 5981 7697 9121

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 153818
2nd Prize Rs.7000/- 42605
3rd Prize Rs.3500/-
17271 18368 21555 23672 37173
41876 50115 62298 84017 95608
4th Prize Rs.200/-
0976 1467 3064 3960 4224 5679 6723
7580 8359 8634
5th Prize Rs.100/-
0135 1589 2079 3003 3599 5549 7729
8323 8518 9967
6th Prize Rs.50/-
0028 1664 3161 4402 5838 7347 9238
0054 1670 3251 5046 5932 7404 9336
0370 1708 3347 5070 5941 7447 9423
0522 1749 3405 5079 5986 7514 9452
0622 1771 3634 5092 6168 7542 9593
0695 1807 3638 5123 6396 7920 9750
0725 1856 3677 5244 6488 8054 9763
0840 2016 3773 5289 6571 8132 9766
1022 2179 3825 5300 6595 8154 9918
1090 2308 3842 5361 6665 8183 9937
1105 2309 3889 5591 6703 8217
1167 2691 3926 5597 6735 8251
1315 2806 3945 5686 6918 8406
1500 2990 3950 5718 7053 8800
1560 3042 4184 5725 7319 9052

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:07/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 952205
2nd Prize Rs.7000/- 63407
3rd Prize Rs.3500/-
17445 28521 39113 41631 52720
63802 74448 85319 85935 96321
4th Prize Rs.200/-
0122 0256 1531 2277 2682 3000 4798
6286 8388 9815
5th Prize Rs.100/-
0379 1171 1978 2345 2372 2443 2680
4930 6739 8202
6th Prize Rs.50/-
0132 1228 2636 3752 5081 7242 8934
0217 1305 2638 4005 5087 7600 8945
0254 1339 2673 4042 5149 7634 8997
0447 1436 2725 4065 5381 7710 9019
0458 1756 2837 4077 5448 7883 9393
0581 1793 2853 4109 5563 7946 9442
0638 1829 2866 4152 5703 7986 9598
0713 1838 3202 4277 5769 8039 9772
0830 1947 3271 4301 6061 8057 9874
0834 2084 3480 4662 6250 8078 9933
0867 2086 3509 4687 6638 8167
1002 2157 3566 4746 6712 8187
1019 2175 3589 4792 6782 8308
1034 2271 3621 4825 6944 8549
1065 2624 3703 4851 6975 8791

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 527853
2nd Prize Rs.7000/- 73367
3rd Prize Rs.3500/-
16263 27306 38801 49514 51644
62606 73959 84353 95267 95741
4th Prize Rs.200/-
1003 2874 3757 4035 4287 6046 6318
6749 8404 9482
5th Prize Rs.100/-
1354 2060 2467 3185 4914 6213 6314
6380 8540 9205
6th Prize Rs.50/-
0086 1467 2763 4968 6667 8246 9373
0180 1574 2878 4979 6720 8253 9605
0189 1598 3048 5011 6775 8330 9632
0215 1650 3140 5012 6829 8372 9728
0386 1700 3172 5057 6982 8391 9729
0559 1766 3748 5124 7224 8481 9766
0721 1774 4018 5228 7263 8520 9791
0860 1800 4086 5656 7298 8671 9883
0908 1815 4102 5709 7478 8867 9914
0946 1914 4143 6013 7747 8877 9976
1180 1916 4234 6290 7883 8897
1211 2278 4253 6341 8032 9029
1220 2286 4673 6369 8114 9066
1251 2346 4743 6376 8144 9187
1367 2472 4903 6492 8169 9286

# నేత కార్మికులు

వేసేందుకు రైతులను ప్రోత్సహించాలని, చేనేత రంగంలో ఆర్గానిక్ వస్త్రాల తయారీ మరెంతో దూరంలో లేదని వివరించారు. జర్మనీ, పారిస్ జపాన్ తదితర దేశాల్లో భారతీయ చేనేతకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. వినియోగదారుల్లో కాలానుగుణంగా మారుతున్న అభిరుచులకు అనుగుణంగా మార్పులతో తయారు చేసిన నాణ్యమైన చేనేతక ఎప్పుడు గిరాకి ఉంటుందని సునీత అన్నారు. చేనేత వస్త్రాలకు జీఎస్టీ మినహాయింపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంప్రదింపులు చేస్తుందన్నారు. ఎంఎల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత సాంప్రదాయక అన్నారు .నేత వస్త్రాలు ధరించడంలో ఎంతో హుందాతనం ఉంటుందన్నారు. చేనేత జౌళిశాఖ కమిషనర్ ఎంఎం నాయక్ మాట్లాడుతూ చేనేతకు మద్దతును ఇచ్చే క్రమంలో ప్రతి జిల్లాలోని ముఖ్యమైన ఉత్పత్తిని గుర్తించి వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ చేనేత కార్మిక పక్షపాతి సీఎం జగన్ ప్రోత్సాహంతో ప్రపంచంలోనే విశిష్టమైన బ్రాండెడ్ ఐటమ్స్‌గా ఆప్కో వస్త్రాలకు గుర్తింపు వచ్చిందన్నారు. ఏపీ ఫైబర్ గ్రిడ్ ఛైర్మన్ గౌతంరెడ్డి మాట్లాడుతూ చేనేత రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ముందడుగు వేయాలన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ చేనేత వస్త్రాల వినియోగం పెరగాలని ప్రతి ఒక్కరు వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. ఆప్కో మాజీ ఛైర్మన్ చిల్లపల్లి మోహనరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం నుంచి చేనేత ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.

## ఇప్పట్లో వర్షాలు లేనట్టే

**హైదరాబాద్, ఆగస్టు7, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరో వారం రోజుల పాటు వర్షాలు ఉండబోవని స్పష్టం చేసింది. రుతుపవనాలు నెమ్మదించినా ఈ నెల 15వ తేదీ వరకూ రాష్ట్రంలో భారీవర్షాలు పడే అవకాశం లేనట్లు వెల్లడించింది. అయితే తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే వీలుందని, కానీ ఇది సాధారణం కంటే తక్కువగానే కురిసే అవకాశాలు ఉన్నట్లు అంచనావేసింది. కాగా మరోపక్క రాష్ట్రంలో చల్లటి వాతావరణం నెలకొంది. ఇటీవల ఉరుములతో కూడిన వర్షం కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖంపట్టాయి. చాలాచోట్ల సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



సోమవారం ఏలూరులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చల్లా బాబు సోదరి వీణ, కుమార్తె పూజ

# 'పెద్దల' ఆమోదం

డిండి. నవీన్ పట్నాయక్ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష టిడిపిలు కూడా గతవారంలోనే ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆమ్ ఆద్మీపార్టీ రాఘవ్‌చద్దా బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ బిజెపి తన సొంత నాయకులను కూడా నిస్సిగ్గుగా తీసుకోలేకపోయిందని, అటల్‌బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానిలు ఢిల్లీకి రాష్ట్రహోదా ఇవ్వాలని కోరారని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం వల్లనే ఢిల్లీలో అనేక సార్లు ఓటమి పాలయిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందినమాజీ మంత్రి చిదంబరం మాట్లాడుతూ బిజెపికి కనీసం రాజ్యాంగపరమైన నైతిక ఆధారిటీ కూడా ఈ బిల్లు ఆమోదించేందుకు లేదని అన్నారు. 25 ఏళ్లక్రితం మీరు ఎన్నికల్లో గెలిచారని, ఏనైతిక హక్కు మీకు ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లు ఢిల్లీకి మోడల్ వంటిదని చెపుతున్నారని, జమ్ముకాశ్మీర్ తరహా బిల్లును తెచ్చారని, అందువల్లనే ఇపుడు ఆబిల్లుకూడా కోర్టులో ఉందన్నారు. 370వ అధికరణం రద్దుచేయడం, జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను హరించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీసేవల బిల్లు సుప్రీంకోర్టు తీర్పును ఎంతమాత్రం ఉల్లంఘించలేదని, ఢిల్లీలోఎన్నికైన ప్రభుత్వమే బాస్‌గా వ్యవహరిస్తుందన్నారు. ఈ బిల్లు అదే అధికారాలను ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కల్పిస్తుందని, కాంగ్రెస్ హయాంలో ఉన్న అధికారాలే ఈబిల్లులో ఉన్నాయన్నారు. ఇపుడు కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీపార్టీని ప్రసన్నం చేసుకుంటున్నదన్నారు. ఇపుడు వారు ఆప్ తోపొత్తు కుర్చుంటున్నారని ఎద్దేవాచేసారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మాట్లాడుతూ ఏనిమిదేళ్లుగా తాము చేసిన మంచిపనులవల్లనే ఇపుడు నిలదొక్కుకోగలిగామన్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లపాటున్నా వారేమీ చేయలేకపోయారని, మణిపూర్‌లో కూడా ఉన్నారని, ఇపుడు మణిపూర్‌ను మండిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతంకేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలోనే ఈ సర్వీసెస్ బిల్లు చట్టరూపంలోకి వస్తుంది. దీనితో ఢిల్లీ ప్రభుత్వంలోని అధికారులను నియంత్రించే అధికారాలు కేంద్రానికి వస్తాయి. లోక్‌సభలో మూజువాణి ఓటుతో ముందురోజే ఆమోదం పొందింది.రాజ్యసభలో మెజార్టీ మార్కులేకపోయినా బిల్లును ఆమోదింపచేసుకోగలిగింది.

# అనుమతి 'నో'

రూ.43వేలు, గరిష్టం రూ.77 వేలుగా నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 220 ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులు నిర్ణయించగా 92 కళాశాలల్లో కనిష్ట ఫీజు రూ.43వేలుగా ఉంది. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లుగా కనీస ఫీజు రూ.35వేల ఉండేది. హైకోర్టు ఆదేశాలతో రూ.8 వేలు పెరిగింది. ఫీజుల పెంపు విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి.చిత్తూరు జిల్లాకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలకు గతేడాది రూ.60వేలుపైగా ఫీజుండగా, ఈ ఏడాది రూ.43వేలుకు కుదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 35శాతం ఉన్న కన్వీనర్ కోటా సీట్లుకు ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఎస్ఆర్ఎం, విట్, మోహన్‌బాబు విశ్వవిద్యాలయాల్లో రూ.70వేలు, సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రూ.50వేలు, భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషనహ్ యూనివర్శిటీల్లో రూ.40వేలుగా నిర్ణయించింది. రెండేళ్ల ఎంబిఏకు రూ.70వేలు, మూడేళ్ల బిఎ,బీకాం,బీఎస్సీ లకు కనిష్టంగా రూ.30వేలు, గరిష్టంగా రూ.70వేలుతో పాటు బీబీఏ ఫీజును రూ.25వేలుగా పేర్కొంది.

# త్వరలోనే పోలవరం ప్యాకేజి

అందజేశామని ఆయన అన్నారు.లీడార్ సర్వే అనేది సైంటిఫిక్‌గా చేసిన సర్వే అని, పోలవరం ప్రాజెక్టులో నీళ్ల నింపాలంటె మూడు దశల్లో నింపాలని,లేదంటె లీకేజిల కారణంగా డ్యాంకు నష్టం జరుగుతుందని, మొదటి దశలో 41.15మీటర్ల వరకు నీళ్ల నింపటానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని,మొదటి కాంటూరు లెవల్‌కు ప్రతి నిర్వాశితుడికి ఆర్ అండ్ ఆర్ అందిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6.8లక్షలకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం రూ॥3.2లక్షలు అదనంగా ఇస్తుందని,అది దఫ దఫలుగా ఇచ్చుకుంటూ పోతామని స్పష్టం చేశారు.ఎన్నికలకు వెళ్లేలోపు మంచి జరుగుతుందని,వచ్చే ఆరు ఏడు నెలల్లో అందరికి ప్యాకేజి అందేలా కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో ఎకరాకు రూ॥1.5లక్షలు చెల్లించిన ప్రతి ఎకరానికి తాను అదనంగా మరో 3.5లక్షలు చెల్లిస్తానని ఆయన అన్నారు.ప్రతి ఏడాది వరదలు రావటం ,తాను రావటం దాదాపు రూ॥80కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని,అదే ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఈ ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన అన్నారు.నా ఆశయం పోలవరం నిర్వాశితులందరికి ప్యాకేజి అందాలి.

అదే ప్రధాని బటన్ నొక్కి నేరుగా నిర్వశితుల బ్యాంకు ఖాతాల్లో వేసినా పర్వాలేదని,క్రెడిట్ తమకు అవసరం లేదని,ప్రజలకు న్యాయం జరిగితె చాలని ఆయన అన్నారు.పోలవరం ప్యాకేజి సైతం దశల వారిగా ఇచ్చి మొదటి,రెండవ,మూడవ దశలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు.తన పర్యటనలో కూనవరం రాగానే తనకు వచ్చిన సమాచారం ప్రకారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,కూనవరం యస్.ఐ.వెంకటేష్ ప్రజలకు సేవచేయటంలో ముందు వరసలో ఉన్నారని,వారందరిని వేదిక మీదనుండె అభినందిస్తున్నాని,వరదలో సేవలు అందించిన వారికి ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల జాబితాలో యస్.ఐ.వెంకటేష్ పేరు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు సిఎం చూచించారు.అనంతరం ముంపు బాధితులతో మాట్లాడిన సిఎం వారివారి సమస్యలను,వరదలో జరిగిన నష్టం అధికారుల పనితీరు, ప్రభుత్వం సహాయంపై ఆరాతీశారు. దాదాపు 15మంది వరద భాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడించారు. అనేక మంది ముఖ్యమంత్రికి వినతులు ఇవ్వటానికి సిద్దంగాఉండగా వినతి పత్రాలు తీసుకొని వేధిక వద్దకు రావాలని సూచించారు. అనేక మంది భాధితుల వద్ద వినతి పత్రాలు స్వీకరించిన సిఎం వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత, రంపచోడవరం యంయల్ఏ ధనలక్ష్మి,పాడేరు యంయల్ఏ భాగ్యలక్ష్మి,యంయల్‌సి అనంతబాబు,జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్,ఐటిడిఏ పివో సూరజ్‌గనోరె తదితరులు ఉన్నారు.

# 'అసైన్డ్'పై యాజమాన్య హక్కులు

రుకు సంబంధించిన పట్టాను పరిశీలించి, ఆ పట్టాదారు ప్రభుత్వం కేటాయించిన వ్యక్తా ,అతని వారసుడా,ఒరిజినల్ అసైనీనా, లీగల్ హైరా సంబంధిత భూమి వారి ఆధీనంలోనే ఉందా? రెవెన్యూ రికార్డుల ప్రకారం అది లంక భూమా?, నీటి వనరులకు సంబంధించిన భూమా? అనే విషయం పరిశీలించి,నిర్ధారించాలి.ఆ భూమికి అతనికి ప్రభుత్వం ఎప్పుడు అసైన్ చేసింది? తదితర వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలి.ఇందుకు అవసరమైన సమాచారం ఉండాలి. ఇందుకోసం అన్ని రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాలి.వీర్వోలు ఇచ్చిన అసైన్డ్ భూముల సర్వే సంఖ్యలను తహశీల్దార్లు లోతుగా పరిశీలించాలి,మండలంలోని అన్ని అసైన్డ్ భూముల వివరాలు ఆ జాబితాలో ఉన్నాయో లేదో చూడాలి.ఈ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరగాలి.ఎక్కడ ఏ అసైన్డ్ భూమిని వదిలి వేయకూడదు.ఒక వేళ ఏదైనా భూమిని వదిలివేసినట్లు గుర్తిస్తే, వెంటనే ఆ వివరాలను సీసీఎల్ఏ కార్యాలయంలోని కంప్యూటరైజేషన్ ఆఫ్ మండల రెవెన్యూ ఆఫీసెస్ (సీఎంఆర్ఓ) సెక్షన్‌కు ఈ-ఫైల్ విధానంలో పంపించాలి.,నిశితంగా తనిఖీ చేసిన తరువాత తహసీల్దార్ అసైన్డ్ భూముల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో పబ్లిక్‌నోటీసులో పెట్టాలి.సూచనలు,అభ్యంతరాల కోసం 7 రోజుల సమయం ఇవ్వాలి.ఏవైనా అభ్యంతరాలు వస్తే పరిశీలించి, నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించాలి. ఆ తరువాత మొత్తం రికార్డులో 5 శాతాన్ని ఆర్డీవోలతో తనిఖీ చేయించాలి.సబ్‌కలెక్టర్లు/ ఆర్డీవోలు తనిఖీ చేసిన 5శాతం రికార్డుల్లో 1 శాతం రికార్డులను జాయింట్ కలెక్టరు తనిఖీ చేస్తారు అన్ని సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించాలి. వీఆర్వో నుంచి ఆర్డీవో స్థాయి వరకు జరిగిన కసరత్తును పూర్తిగా పర్యవేక్షిస్తూ అన్ని దశల్లోను పారదర్శకంగా జరిగింది,లేనిది పరిశీలించాలి. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత 22(ఎ)జాబితా నుంచి ఎంపిక చేసిన సర్వే నంబర్లును తొలిగించాలని కోరుతూ జిల్లా రిజిస్ట్రార్‌కు ముసాయిదా లేఖ సిద్ధం చేయాల్సి ఉంటుంది. కలెక్టర్ దాన్ని జిల్లా రిజిస్ట్రార్‌కు పంపాలి. ప్రతి సంవత్సరం ఆగస్టు5వ తేదిన ఇదే విధంగా నిబంధనల ప్రకారం 22(ఎ) నుంచి తొలిగించాల్సిన అసైన్డ్ భూముల వివరాలను జిల్లా రిజిస్ట్రార్ పంపాలి. అసైన్డ్ భూములను 22(ఎ) జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలించాలి.ఇదంతా జరిగిన తరువాత అసైన్డ్ భూములను 22(ఏ) నుంచి తొలిగించాల్సిన సర్వే నంబర్లు జాబితాను పంపి,తరువాత దాన్ని జిల్లా గెజిట్‌లో ప్రచురించాలి. ప్రజా సంకల్పయాత్ర సందర్భంలోను,ఎన్నికల ప్రచారంలోను ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి తమ ప్రభుత్వం లంకభూముల సాగుదారులకు,అసైన్డ్ భూములను 20 ఏళ్లుగా సేద్యం చేస్తున్న వారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ప్రకటించామని సీఎం జగన్ తెలిపారు.అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్ విడుదల చేసామన్నారు.అందుకు నిర్దేశించిన నిబంధనలను ఎక్కడిక్కడ అమలు చేస్తూ భూమి హక్కు పత్రాలు అందిస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు.ఎక్కడా ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే వీఆర్వో,తహసీల్దార్,ఆర్డీవో/సబ్‌కలెక్టర్, జాయింట్ కలెక్టర్,జిల్లా కలెక్టర్ సా ్ధయిలో తనిఖీలు,పరిశీలన జరిపించి.శాశ్వత హక్కు పట్టాలు ఇస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**8-8-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
సప్తమి ఉ.09-21; అశ్వని ఉ.07-05
వర్జ్యం సా.04-31 ల 06-05
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. సమస్యలు తీరుతాయి.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. విద్యార్థులకు అధిక శ్రమ.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**వృశ్చికం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వృథా ఖర్చులు అధికంగా ఉంటాయి.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. శ్రమ అధికం.

**మీనం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# చేనేత కార్మికులకు సీఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:**నేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని వేళల్లోను అందుబాటులో ఉంటుందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు.ట్వీటరు వేదికగాను,సీఎంవో విడుదల చేసిన ప్రకటనల్లోను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేత కార్మికుల వృతినిపుణతను ప్రశంసించారు.అత్యంత నైపుణ్యంతో భారతీయ సంప్రదాయక నేత పనితనానికి విశ్వవ్యాప్త ఖ్యాతిని తెచ్చిన చేనేతన్నల ఆర్థిక పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయన్నారు,వారి జీవితాల్లో వెలుగులు నింపే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.చేనేతన్నల కష్టాలను తాను ప్రజా సంకల్పయాత్ర సందర్భంలో తాను స్వయంగా గమనించానన్నారు.వారి బాధలు విన్నానన్నారు. వారికి సందర్భంలో ఇచ్చిన వాగ్దానాన్ని మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా అర్హులైన వారందరికి రూ.24వేలు ఇస్తూ వారికి అండగా ఉంటున్నామన్నారు. నేతన్నలందరికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు అని సీఎం జగన్ వాఖ్యానించారు. చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించే 'నేతన్న నేస్తం' అందిస్తున్నామని సీఎం అందిస్తున్నామన్నారు. ఈ పథకంలో మగ్గం ఉన్న కార్మికులకు ఏటా రూ.24వేలు ఇస్తున్నామన్నారు.

# చెన్నైలో వేంకటేశ్వరస్వామి ఆలయం

## అభివృద్ధికి దాతలు భారీ విరాళం -రూ.5.11కోట్లు అందజేత

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడురాష్ట్రం చెన్నైనగరంలో టి.నగర్‌లోని వెంకటనారాయణరోడ్డులో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధికోసం స్థలం కొనుగోలుకు పలువురు దాతలు 5.11కోట్ల రూపాయలు డిడిలను అందజేశారు. చెన్నైస్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి నేతృత్వంలో తొమ్మిదిమంది దాతలు కలసి టిటిడికి 5.11కోట్ల రూపాయలు విరాళాలను సోమవారం అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిలను కలసి అందజేశారు. చెన్నైలో ప్రస్తుతం ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణకోసం స్థలం కొనుగోగులకు ఈ మొత్తాన్ని అందించారు. ఆలయానికి ఆనుకుని 35కోట్ల రూపాయలు విలువైన 5.5గ్రౌండ్ల స్థలాన్ని చెన్నై స్థానిక సలహామండలి గుర్తించింది. ఈ స్థలం కొనుగోలుకు ఇప్పటికే కొందరు దాతలు 8.15కోట్ల రూపాయలు విరాళంగా అందించారు. తాజాగా సోమవారం 5.11కోట్ల రూపాయలు విరాళాలను ర్యాపిడ్‌కేర్‌గ్రూప్ 1.50కోట్ల రూపాయలు, కోయంబత్తూరుకు చెందిన వెంకటసుబ్రమణ్యం, నాగరాజన్, సిఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఒక్కొక్కరు కోటి రూపాయలు, శ్రీచరణ్, శెంబగమూర్తి ఒక్కొక్కరు 20లక్షలు, నరేష్‌సుబ్రమణ్యం, బలహాకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక్కొక్కరు 10లక్షలు,నీలాద్రి ప్యాకింగ్స్ 1లక్ష రూపాయలు విరాళాలను అందించారు.





# సామాన్యభక్తులకు తొలి దర్శనం సంతృప్తి

## విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు అందరికీ ఆమోదం

## నాలుగేళ్ల ఛైర్మన్ పాలనపై సుబ్బారెడ్డి పరవశం

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోట 'బ్రహ్మాండనాయకుడు...కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి తొలిదర్శనం సామాన్యభక్తులకు కల్పించేలా తీసుకున్న నిర్ణయం తనకెంతో ఆత్మసంతృప్తినిచ్చిందని టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. విఐపి బ్రేక్ దర్శనాల్లో అమలుచేసిన ఎల్ 1,ఎల్2,ఎల్3 టిక్కెట్లు రద్దుచేయడం, ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం అందరినీ సంతృప్తి పరచగలిగామన్నారు. తిరుమల దర్శనానికి వచ్చే సామాన్యభక్తులకు వసతి, ఇతర సదుపాయాలు మెరుగపురచడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అయితే సామాన్యభక్తులకు ఆమోదయోగ్యమైన రెండు నిర్ణయాలు మాత్రం ఎప్పటికీ మరువలేమన్నారు. 2019-2023 వరకు నాలుగుసంవత్సరాల పాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన టిటిడి ఛైర్మన్‌గా పనిచేసే అదృష్టం ప్రసాదించిన వేంకటేశ్వరస్వామికి ,తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ,బోర్డు సభ్యులు, టిటిడి అధికారులు ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి చివరి సమావేశం సోమవారం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. టిటిడి నూతన ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, బుర్రామధుసూదన్‌యాదవ్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు, ప్రసాద్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తదితరులతో చివరి బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు.

తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి చివరిసమావేశంలో చర్చించి నిర్ణయించిన అంశాలు ఇలా ఉన్నాయి.తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు చేరుకునే కాలిబాటమార్గంలో మొదటిఘాట్‌రోడ్డులో మోకాలిమెట్లు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మిగిలి ఉన్న ప్రదేశంలో ఫుట్‌పాత్ షెల్టర్ల నిర్మాణానికి 4కోట్ల రూపాయలు అంచనాతో ఆమోదించారు.తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి 70వరకు విద్యుత్ బస్సులకోసం తిరుమలలోని ఔటర్‌రింగు రోడ్డులో 2.20కోట్ల రూపాయలతో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు, 24కోట్ల రూపాయలతో రెండు ఘాట్‌రోడ్లలో రక్షణగోడల నిర్మాణం, తెలుగురాష్ట్రాల్లో శ్రీవాణి నిధులతో 26 ఆలయాల అభివృద్ధికి ఆమోదంతెలిపారు. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసదుగా గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్‌ను మరో మూడేళ్ళ పాటు నియామకం కొనసాగిస్తూ ఆమోదించారు. దేశవ్యాప్తంగా టిటిడికి ఉన్న 69 భూముల పరిరక్షణకు కంచె ఏర్పాటుకు 1.25కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి నిర్ణయించారు. 11కోట్ల రూపాయల అంచనాతో తిరుపతిలోని ఎస్వీసంగీత నృత్యకళాశాల,ఎస్వీ నాదస్వర పాఠశాలలో చదువుతున్న బాలురకు హాస్టల్ భవనం నిర్మాణం, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కైంకర్యాలకు వినియోగించేందుకు ఎస్వీ గోసంరక్షణశాలలో 4.25కోట్ల రూపాయలతో సంప్రదాయ పద్ధతిలో నెయ్యితయారీప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయించారు. తిరుపతిలో యాత్రికులకోసం నిర్మాణమవుతున్న శ్రీనివాససేతు వారధికి చివరివిడతగా టిటిడి వాటా 118.83కోట్ల రూపాయలు పనులు పూర్తికాగానే చెల్లించడానికి బోర్డు ఆమోదించింది. తిరుపతిలో త్వరలో అందుబాటులోకి రానున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన స్పెషలిస్టు డాక్టర్లు, డ్యూటీ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బంది నియామకానికి అనుమతినిచ్చారు. అదేవిధంగా 75.86కోట్ల రూపాయలతో అత్యాధునిక వైద్యపరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. అంతకుముందు అన్నమయ్యభవన్‌లో గత నాలుగేళ్ళ సుబ్బారెడ్డి అధ్యక్షతన పాలకమండలి తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

# మంత్రి అప్పలరాజు వ్యాఖ్యలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హత ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీల ఓట్లను, సానుభూతిపరుల ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలంటూ మంత్రి సిదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఫామ్-7 ద్వారా పెద్దఎత్తున ఓటర్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 20.50 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఏ కారణంతో ఆయా ఓటర్ల జాబితా లో తొలగించారో వివరిస్తూ జాబితా ఇవ్వాలని అన్నారు.

# టిటిడి ఛైర్మన్‌గా సుబ్బారెడ్డి మార్గదర్శకులు

## ఆయన సేవలు అనుసరణీయం - టిటిడి నూతన ఛైర్మన్ భూమన



**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:**ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి అందరికీ మార్గదర్శకులని, నాలుగేళ్ళపాటు ఆయన అందించిన సేవలు అనుసరణీయమని టిటిడి నూతన ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కొనియాడారు. సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా తన పదవీకాలంలో సామాన్యభక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి, దేవస్థానం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. వివాదరహితుడు, సౌమ్యుడుగా అందరి మన్ననలు అందుకున్న వైవి సుబ్బారెడ్డి నుంచి తాము చాలా నేర్చుకున్నామని చెప్పారు. బోర్డు సభ్యులందరూ ఆయన సేవలను కొనియాడారు. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో చివరి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది, ఈ సమావేశం సందర్భంగా సుబ్బారెడ్డిని నూతన ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి దుశ్శాలువతో,శ్రీవారి చిత్రపటంతో సత్కరించారు.

# చేనేతలను నిర్వీర్యం చేస్తున్న జగన్ సర్కార్

## - సబ్సిడీలు, ప్రోత్సాహకాలు రద్దు చేసిన ప్రభుత్వం

## - టిడిపి కేంద్ర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవంలో నేతలు

**అమరావతి, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** పోగుల్ని జగకలిపి బట్ట నేసి మనిషి మానాన్ని కాపాడు మహోన్నత వర్గం చేనేత వర్గమని, అలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన చేనేతలు గత నాలుగేళ్లుగా అత్యంత దుర్భరమైన పరిస్థితులుఎదుర్కొంటున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపి నిమ్మల క్రిష్ణప్ప ఆవేదన వ్యక్తంచేశారు..చేనేతలు దాడులకు గురవుతున్నారని, హత్యలు, అత్యాచారాలతో అస్థిత్వాన్ని కోల్పోతున్నారని వాపోయారు.. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే , అన్ని రంగల్లో చేనేతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సోమవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. తెదేపా బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదరనఇశ వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షత వహించారు.. నిమ్మల మాట్లాడుతూ, పిరికివాడిగా వందేళ్లు బతికే కంటే... తెగించి పోరాడి పదేళ్లేబతికినా చాలన్నారు.. ప్రశ్నించే వారే ఉండకూడదు.. అనేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు.. ఇలాంటి వారిని మనం ఎదురించాలని పిలుపునిచ్చారు.. హక్కుల కోసం పోరాడాలని, 14శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎన్ని అవకాశాలు అందుకున్నామో గణాంకాలు తీస్తే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. కాలంతోపాటు పరిగెత్తాల్సిందే అన్నారు. అపుడు అన్నిరకాలుగా ముందుకు వెళ్తామన్నారు. జగన్ రెడ్డి నాయకత్వం తయారుచేయకపోగా, చేనేతల నుంచి వచ్చే నాయకుల్ని అణచివేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల ధర్మవారానికి చెందిన వ్యాపారులపై విజయవాడలో చేసిన దాడి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు..

**మంగళగిరిలో చేనేత భవనాన్ని కూల్చివేసిన ప్రభుత్వం: ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ, చేనేతలకు గొడవపడే మనస్తత్వం లేదన్నారు. గాంధీజీ చేనేతల్ని ప్రోత్సహించారని అన్నారు.. తర్వాత చంద్రబాబు చేనేతకు తోడుగా నిలిచారని తెలిపారు. కానీ జగన్‌రెడ్డి చేనేత రంగాన్ని భ్రష్టుపట్టించారని పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ, చేనేతలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. చేనేతలకు చేతినిండా పనిదొరకాలనే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు పథకానికి శ్రీకారంచుట్టారని అన్నారు. తర్వాత చంద్రబాబు చేనేతల జీవన ప్రమాణాలు పెంచేందుకు సబ్సిడీలు ఇచ్చి, పరికరాలు అందించి ప్రోత్సహించారన్నారు. ఉపాధి అవకాశాలను పెంచారని అన్నారు. మగ్గం గుంత నుంచి బయటకు వచ్చి మార్కెట్‌లో ఉన్న అవకాశాల మేరకు పనితీరును మార్చుకోవాలని అపుడే ఆర్థికంగా మెరుగవుతామని అన్నారు.



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో చేనేత దినోత్సవ సభలో మాట్లాడుతున్న నిమ్మల క్రిష్ణప్ప. వేదికపై ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తదితరులు

అందుకే జగన్‌రెడ్డి మనపై దాడులకు ఉసిగొల్పుతున్నారని అన్నారు.. మంగళగిరిలో చేనేత భవనం కూల్చారని, తెదేపా హయాంలో చేనేతల సబ్సిడీలు, ప్రోత్సామకాలు , పరికరాలు అందించే పథకాలంటే, నేడు అన్నీ రద్దుచేసి అణచివేస్తూ, అవమానాలకు గురిచేస్తున్నారని అన్నారు. చేనేత సమస్యలపై గళం విప్పి గర్జించినపుడే మనం ముందుకు వెళ్లగలమని పేర్కొన్నారు. బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ, చేనేతలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ ప్రోత్సాహకాలు అవసరం అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలకు వ్యవసాయం తర్వాత చేనేత రంగం అతిపెద్ద మార్గమని అననఆనరు. నేతన్న నేస్తం అని ప్రకటించిన అన్నీ రద్దుచేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెదేపా బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాంద్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాడు సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ, చేనేతలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి తమిశెట్టి జానకీదేవి, బిసి ఫెడరేషన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా చేనేత వృత్తిపై ఆధారపడిన 20మంది చేనేత కళాకారులను సత్కరించారు.

# ప్రతి భక్తునికి సుదర్శనం: సత్వర దర్శన భాగ్యం కలగాలి

## ఆడికృత్తిక ఉత్సవాల ఏర్పాట్లును సమీక్షించిన ఛైర్మన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయమైన విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు నేటి నుంచి (మంగళవారం) ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా సోమవారం ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివానులు, డివైయస్‌పి బీమారావు,సిఐలు విక్రమ్, అజయ్ తన సహచర ఉద్యోగులు,సిబ్బందితో కలసి ఏర్పాట్లును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి వస్తున్న భక్తులతో చర్చించారు. నారదపుష్కరిణిలో కొత్తగా వదలిన నీటిలో ఆలంను కలపాలని సూచించారు. మెట్లపై భక్తులు కర్పూరం వెలగించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజులుగా ఇంజనీరింగ్ పోలీసు అధికారులతో కలసి ఏర్పాట్లును సమీక్షించారు. వేలాది మంది తరలివచ్చే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకొనుటకు ఇఓ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి డివైయస్‌పి బీమారావు, అర్బన్ సిఐ ,ఎస్‌ఐలు కలసి భరణి, ఆడికృత్తికకు హాజరయ్యే భక్తులకు సుదర్శనం ఇతర సదుపాయాల కల్పనలో ఆలయాధికారులు తీసుకున్న ఏర్పాట్లకు సంబంధించి సమీక్షించారు.ఆలయం కొండపై ఉండటంతో ఓ వైపు నుంచి దర్శనానికి అనుమతించటం మరో వైపు బయటకు పంపుటకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సేపు నిరీక్షిస్తారు కాబట్టి వారికి మంచినీటి సదుపాయం కల్పించాలని నిర్ణయించుకున్నారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు ఎదైనా అవసరమైతే వెంటనే సెక్యూరిటి స్పందించే విధంగా ఆదేశించారు. ఇక ఆడికృత్తిక సందర్భంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఎక్కడ స్థలం కేటాయించాలనే అంశాన్ని కూడా అధికారులు చర్చించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వితరణలకు అవకాశం కల్పించాలని చర్చించారు.దర్శనం వేళలుకూడా పారదర్శకత పాటించాలని ఆలయ అర్చకునికి సూచించారు. సాధ్యమైనంత వరకు అంతరాలయ దర్శనాలకు స్వస్తి చెప్పాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసి కుమారస్వామి ఆలయంలో ప్రధాన ఉత్సవాలు భరణితో ప్రారంభమౌతుంది.ఈ నేపథ్యంలో ఆలయాధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా దర్శనాలకు కోనేరులో స్నానాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు.

కోనేరులో నీరు లేకున్నా పంపింగ్ చేశారు. ఇది తెప్పోత్సవాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. దాంతో భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాల్ని ఏర్పాటు చేశారు. ట్యాంకర్లు పెట్టి డ్రమ్ములతో నీటిని నిల్వ చేశారు. భరణి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం నుంచే భక్తులు తరలి వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఆడికృత్తిక సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.సోమవారం పరిశీలనజరిపిన వారిలో డిఇఇ శ్రీనివాసులురెడ్డి,స్థపతి కుమార్, ఎఇఓ లోకేష్‌రెడ్డి,ఎఇఇ వేణుగోపాల్, వర్క్ ఇన్స్ పెక్టర్ బాలాజి తదితరులు పాల్గొని కోనేరు వద్ద పరిశీలించారు.



కొండపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఛైర్మెన్, ఇఓ,డివైయస్‌పి

# టిటిడి బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితుల నియామకం కేసు 11కు వాయిదా వేసిన హైకోర్టు

విజయవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషనల్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులను నియమిస్తూ ఏపీ దేవాదాయ చట్టానికి సవరణ తీసుకుని వచ్చింది.ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఇందుకు సంబంధించి గతంలో ఏపీ హైకోర్టు ప్రత్యేక ఆహ్వానితుల నియామకంపై స్టే విధించింది.ఈ కేసు తదుపరి క్రమంలో నేడు హైకోర్టు విచారించింది.బోర్డులో భారీగా ప్రత్యేక ఆహ్వానితులను నియమించడం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వై.బాలాజీ వాదనలు వినిపించారు.గతంలో ఈ అంశంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన క్రమంలో పాలక మండలి నియామకాలకు సంబంధించి చట్టబద్ధత కల్పించేందుకే దేవాదాయచట్టాన్ని సవరించారన్నారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈ .నెల 11వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సందర్భంలో నేడు జరిగిన టీటీడీ పాలక మండలి సమావేశానికి వెళ్ళడానికి తమకు అనుమతిని ఇవ్వాలని పలువురు ప్రత్యేక ఆహ్వానితులు వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

# లెక్కనేనంత మంది పిఆర్‌ఓలు: వ్యవస్థ అధ్వాన్నం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని దర్శనార్థం భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులు ఇక్కడకు వచ్చిన తరువాత నిలువు దోపిడికి గురౌతున్నారు.

దాంతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని భక్తులు తమ రోదనను మౌనంగా వాయు లింగేశ్వరునికి నివేదించి వెళుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత మూడేళ్లుగా లెక్కలేనంత మంది ఎపిఆర్‌ఓలుగా మారింది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో విఐపిల తాకిడి పెరగగా సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.

## చైర్మన్ వద్దకు పంచాయితీ!

**దళారుల అడ్డాగా మారిన ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాలుగు దారులున్నాయి. ఒక దారిలో అధికారులు కట్టడి చేయాలనుకుంటే దళారులు మూడు దారులను వెతుక్కుంటున్నారు. తమ పబ్బం గడుపుకుంటున్నారు. దళారుల వ్యవస్థతో భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు.ఈ పంచాయతీ సోమవారం ఛైర్మెన్ చాంబర్‌కు చేరింది.ఇక్కడ ఓ ప్రజాప్రతినిధి ఓ వాడకు చెందినయువకునికి ఇక్కడ ఎపిఆర్‌ఓ కార్యాలయంలో అవకాశం కల్పించినట్లు చెబుతున్నారు. ఆతను ఓ పార్టీ ఎనిమిది మందిని ప్యాకేజ్ మాట్లాడుకున్నారు.ఒక్కొక్కరి వద్ద రూ.500లచొప్పున వసూలు చేసుకున్నారు. ఎనిమిది మంది వద్ద రూ.4వేలు వసూలు చేసుకున్నారు.ఈ అంశం ఆలయంలో పర్యవేక్షిస్తున్న డెప్యూటి ఇఓ వెంకటసుబ్బయ్య పట్టుకున్నారు. పార్టీకి డబ్బులుతిరిగి ఇప్పించారు. దళారి రూపంలో ఉన్న ఎపిఆర్‌ఓ ను రావద్దని ఆదేశించారు. దాంతో పంచాయితి ఛైర్మెన్ ఛాంబర్‌కు చేరింది. ఆదళారికి సంబంధించిన ఓ నాయకుడు ఛైర్మెన్ వద్ద ఆతను అప్పుల పాలయ్యాడంటూ మొదటి తప్పుగా క్షమించమని కోరారు.ఒక దశలో ఆగ్రహించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అప్పుల పాలైతే హుం డీలు ఎత్తుకు వెళ్ళండని కోసంగా వ్యాఖ్యానించారు.కాగా మరో విజయవాడకు చెందిన ఓ జర్నల్‌కు సంబంధించిన యజమాని బంధువులు ఆరుగురు రాగా వారిని సెక్యూరిటి మభ్యపెట్టి ఒక్కొక్కరి వద్ద రూ.500ల చొప్పున వసూలు చేసుకున్నారు.

**కార్‌పార్కింగ్ వద్దనే ప్యాకేజిలు:**

భక్తులు ఆలయంలోనికి ప్రవేశించకముందే కార్‌పార్కింగ్‌ల వద్ద ప్రవేశ గోపురాల వద్ద దళారులు తిష్టవేస్తున్నారు. అక్కడే దళారులు ప్యాకేజిలు మాట్లాడుకుంటున్నారు.అక్కడి నుంచే అక్రమ వసూళ్ళు ప్రారంభమౌతున్నాయి.ఇక్కడ ఒకరని కాదు. ఓ వైపు రాజకీయ నాయకుల సిఫార్సులతో చేరిన వారు. మరో వైపు వారి ముసుగులో కొందరు సెక్యూరిటి సిబ్బంది, మరో వైపు హోంగార్డులు కూడా రహస్యంగా పార్టీలతో ప్యాకేజిలుమాట్లాడుకుని దర్శనాలంటూ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలోని నిరుద్యోగులకు దేవస్థానం ఉపాధి కేంద్రంగా మారింది.ఎవరైనా నాయకుని వద్దకు ఉపాధి కోసం ఆలయంలో ఎపిఆర్‌ఓగా ఉండమంటూ పంపుతున్నట్లు విమర్శలు చోటు చేసుకున్నాయి.



# తెలంగాణా అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే

## -తిరుమలలో మంత్రి హరీష్‌రావు

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు అమలుచేశారని, నీటిప్రాజెక్టులు నిర్మాణంతో సస్యశ్యామలంగా నదులు,చెరువులు అభివృద్ధి జరిగిందని తెలంగాణామంత్రి హరీష్‌రావు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరూ ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం వేకువజామున మంత్రి హరీష్‌రావు, తెలంగాణా పర్యాటకశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజుతో కలసి తిరుమల ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వేకువజామున ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బంగారు హంసపై షణ్ముఖుని దివ్యదర్శనం



**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం వల్లిదేవ సేన సమేతుడైన సుబ్రమణ్యం స్వామి షణ్ముఖుడుగా భక్తులకు తన దివ్యతేజస్సుతో దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ఆకట్టుకునే విధంగా ముస్తాబు చేశారు.ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె వి సాగర్‌బాబు వారి సహచర సభ్యులు హారతులందుకున్నారు. అక్కడ నుంచి ఆలయంలో ప్రదర్శనలు జరిపి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ బంగారు హంసవాహనంపై ప్రతిష్టించి పురవీధుల్లో ఊరేగింపు జరిపారు. స్వామివారి గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగింది. పలువురు భక్తులు దర్శించుకున్నారు.నాలుగుమాడా వీధుల్లోని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు.బంగారు హంస వాహనంపై స్వామి అమ్మవార్ల శోభకు అలంకారం ఎంతో తోడైంది.ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ దఫేదార్లు పర్యవేక్షించారు.ఉత్సవానికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను ఎస్‌ఐ రియాజ్ వారి సిబ్బంది పర్యవేక్షించారు.



కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఇడబ్ల్యుఐడిసిసి ఛైర్మన్ నాగార్జున యాదవ్

# కుప్పంలో వీడ్కోలు పార్టీకి చంద్రబాబు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఇడబ్ల్యుఐడిసిసి ఛైర్మన్ నాగార్జున యాదవ్

**కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఓడిపోవడం ఖాయమని వీడ్కోలు పార్టీకి చంద్రబాబు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర విద్య, సంక్షేమమౌలిక వసతుల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ నాగార్జున యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. కుప్పం,శాంతిపురం మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గత చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా ఉండేవి కావన్నారు. ప్రభుత్వ బడుల పరిస్థితి గతంలో దీనాతిదీనంగా ఉండేవన్నారు. ప్రతి విషయాన్ని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తానే కనిపెట్టానని అనుకుంటారని విమర్శలు చేశారు.

వార్త


ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈ సూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# ఆగిన 'ఉద్యమ గళం'

కదిలేదీ.. కదిలించేదీ, పెనునిద్దుర వదిలించేదిగా నాలుగు దశాబ్దాలపాటు తెలుగునాట నినదించిన 'ఉద్యమ గళం' నిలిచిపోయింది. గద్దర్ ఒకమాట కాదు.. కేవలం పాట కాదు.. విప్లవోద్యమబాట. ఆయన గజ్జెకట్టి గళమెత్తితే, గొంగడి కప్పుకొని పదం కదిపితే..అది జనాన్ని రెండు మూడు తరాలపాటు ఉర్రూతలూగించింది, కర్తవ్యోన్ముఖులను చేసింది. పెత్తందారీ వ్యవస్థలోని బూజును దులిపి, తాను చేతపట్టిన ఎర్రకర్రతో సమాజానికి పట్టిన చీడపీడలను వదిలించి ఒక కొత్త వ్యవస్థ నిర్మాణానికి ముందుకు కదిలినవాడాయన. మన చుట్టూ కనిపించే ఎన్నోరకాల సమస్యలను పాటల్లోకి ఎక్కించి, ప్రజల వేదనలను పల్లవులుగా మార్చి, జనం మధ్య నిలబడి ఆ జనం చేత జేజేలందుకున్న ప్రజాగాయకుడు. 1949లో అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకు మెదక్ జిల్లా తూప్రాన్‌లో శేషయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన గుమ్మడి విఠల్‌రావు బ్యాంక్‌లో క్లర్కుగా ఉద్యోగ జీవితం ప్రారంభించినా అక్కడితో ఆగిపోలేదు. ఈ సమాజానికి,ఎన్నో బాధలుపడుతున్న తన చుట్టూ ఉన్న ప్రజా సమూహానికి ఎంతో కొంత సేవ చేయాలని భావించి ఉద్యోగాన్ని వదిలి ఉద్యమబాట పట్టారు. 1982లోఅంటే ఏడేళ్లపాటు బ్యాంక్ ఉద్యోగం సాగించిన అనంతరం రాజీనామా చేసి అప్పటికే ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్న జననాట్యమండలిలో చేరి ఆ కళాకారులతో గొంతు కలిపారు. అది మొదలు ఎన్నో దశలు,ఎంతో ప్రస్థానం, ఇక వెనుదిరిగి చూడలేదు. జనచైతన్యమే తన జీవిత లక్ష్యంగా సాగారు. చెమట చుక్కలనే అమృత బిందువులుగా భావించి దుక్కిదున్నే రైతన్నలకు తోడుగా నిలబడ్డారు. వారికి జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. 1973 నుంచే పాటలు రాయడం ప్రారంభించినా, అనతి కాలంలోనే ఆయన విప్లవ గీతాలకు ఎనలేని ప్రచారం లభించడంతో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు దాకా, జగిత్యాల, వరంగల్, కరీంనగర్ మీదుగా ఆయన 'పదయాత్ర' నిరాఘాటంగా సాగిపోయింది. విప్లవోద్యమంలో వెన్నుచూపకపోవడమంటే కత్తిమీద సాము చేయడమే. అయినా వెరవకుండా, సామాజికంగా దోపిడీకి గురవుతున్న వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారు. 'పోదమురో జనసేనతో కలిసి, పోదమురో ఎర్రసేనతో కలిసి' అంటూ గద్దర్ రాసి, పాడిన పాట 1970 దశకంలో యువతను ప్రజా ఉద్యమాలవైపు పరుగులు పెట్టించింది. అసంతృప్తితో విసిగివేసారిన యువతలో కొత్తరక్తం ఎక్కించి వారిని ఆశాజీవులుగా మార్చిన డాక్టర్‌గా అప్పట్లో ఎంతో పేరు సాధించిన గద్దర్ తరువాత తన'పదయాత్ర' వేగం పెంచారు. ఆయన విప్లవగీతాల పట్ల ఆకర్షితులైన కొందరు ఉన్నతాదర్శాలుగల నిర్మాతలు, దర్శకులు తమ సినిమాలలో కూడా ప్రవేశపెట్టి వాటికి మరింత ప్రచారం కల్పించారు. 1979 నాటి మా భూమి సినిమాలో గద్దర్ పాట 'బండెనక బండి కట్టి' మొత్తం ప్రజలందరిని కదిలించింది. అందరు ఆయన వెనుకే నడిచేట్లు చేసింది. ఆ పాటలోని 'బండెనుక బండికట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లపోతవు కొడుకో నైజాము సర్కరోడ..' చరణాలు అందరినోళ్లలో నర్తించాయి. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి చాలా కాలం ఆయన ఒగ్గు,బుర్ర కథ ప్రదర్శనలు కూడా ఇచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్‌లో జరిగిన 'గదర్ పోరు'ను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా 'గద్దర్'గా వ్యవహారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమల్లో ఆయన పేరు మార్మోగిపోయింది. ఉత్తరాంధ్రలో అప్పటికే విప్లవగీతాలతో ప్రజాచైతన్యానికి కృషి చేస్తున్న వంగపండు ప్రసాదరావుతో కలిసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన గద్దర్ తరువాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్‌లో కూడా గణనీయమైన ప్రాచుర్యం పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనే చురుకుగా పాల్గొన్న గద్దర్ తర్వాతి కాలంలో ఎన్నో ఉద్యమగీతాలతో ఆడి,పాడి మలిదశ ఉద్యమంలో కూడా ఎనలేని కృషి చేశారు. పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టు పార్టీతో కలిసి అడుగులు వేసిన గద్దర్ 1997 ఏప్రిల్ 6న కాల్పులకు కూడా గురయ్యారు. ఆ తూటాలలో ఒకటి ఆయనను కడదాకా వెన్నాడింది. అయినా ఎప్పుడూ, దేనికీ జంకని ధీరత్వంతో తన లక్ష్యంవైపు ఆయన సాగిపోయారు. మావోయిస్టు సిద్ధాంతాలను కూడా పక్కనబెట్టి కొన్ని సందర్భాలలో ఆయన తనదైన మార్గంలో నడిచారు. ఎన్నికల్లో ఓటు వేయడం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మద్దతివ్వడం వంటి సొంత కార్యాచరణతో మావోయిస్టు మార్గానికి భిన్నంగానే ఆయన సాగినా, ప్రజలకు మాత్రం ఆయన మరింత చేరువవుతూ వచ్చారు. 'ప్రజాయుద్ధ నౌక'గా నిలిచారు. తన పాటలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలారు. ప్రజల సమస్యలపై కలంపట్టినా, ఉద్యమం కోసం గళం కదిపినా ప్రతిపదంలోను తన ముద్ర కనిపించేలా గద్దర్ చాలా శ్రద్ధ తీసుకునేవారు. ఈ బాంచన్ బతుకులు వద్దురా, నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా, అమ్మా తెలంగాణమా, ఆకలికేకల గానమా, సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా వంటి ఎన్నెన్నో వందల గీతాలు గద్దర్‌ను తలచుకొంటే చాలు ప్రతి గుండెలోను ఎంతకాలమైనా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. అటు నక్సల్బరీ ఉద్యమం నుంచి ఇటు తెలంగాణ పోరుయాత్ర దాకా గద్దర్ జీవితం ఒక సుదీర్ఘ ప్రస్థానం. ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో ఆటుపోట్లు అయినా ఆగిపోని 'పదయాత్ర' గద్దర్ విప్లవ జీవితానికి అద్దంపడుతుంది. రాజకీయాలవైపు కూడా ఆయన ఆసక్తి చూపినా, ఎన్నికలలో పోటీ చేయాలని కూడా ఒక దశలో భావించినా, ఆధ్యాత్మిక మార్గం కూడా ఆకర్షించినా, గద్దర్ అంటే ఎప్పటికీ ఒక విప్లవ గీతమే, సామాజిక విప్లవమే.

సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.



రమణ మహర్షి

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు



### అతి స్పీడు, స్పీచు అనర్థం

రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఊరట లభించింది. మళ్లీ ఆయనపార్లమెంట్‌లోకి అడుగుపెట్టే అవకాశం దొరికింది. భవిష్యత్‌లో పోటీ చేయడానికి కూడా అవరోధం లేదు. ఇవన్నీ కొత్తగా వింటే, ఆయన ఏదో చాలాపెద్ద నేరం చేసి ఉండొచ్చని అనుకుంటారు.కాదు ఈకేసు విషయంలో అంతా'అతి' జరిగింది. దాన్ని అత్యున్నత న్యాయస్థానం నేడు తాత్కాలికంగా సరిద్దింది.రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగడానికి అనర్హుడిగా నిర్ణయించిన కేసులో ఎన్నో అతి సంఘటనలున్నాయి. మొదటిది ఆయన అతి ప్రసంగం, మోడీ ఇంటి పేరున్న వాళ్లతోనే తప్పులు జరుగుతున్నట్లు ప్రధాని దృష్టిలో పెట్టుకుని చురకవేశాడు. అయితే అది బెడిసికొట్టిన హాస్యం. అలా అనడంలో ఆ ఇంటి పేరున్న వాళ్ల రియాక్ట్ అయ్యారు. కోర్టుకి వెళ్లారు. ఇక కేసు చూసిన సూరత్ కోర్టు రాహుల్‌కి ఏకంగా అత్యధిక శిక్ష విధించింది. ఆ కామెంట్స్ తప్పే అయినా రెండేళ్ల పాటు జైలుశిక్ష విధించింది.తద్వారా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నలోక్‌సభకు అనర్హుడు అవుతాడని ,నియోజకవర్గంలోని ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆలోచించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భారీ వర్షాలకు అతలాకుతలమైన రాష్ట్రాలు

**ఇటీవల** కురిసిన భారీ వర్షాలు రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. వర్షాలకారణంగా జనజీవనం బాగా ఇబ్బందులకు గురికావడం జరిగింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో చాలాపంటలు నష్టాల పాలుకావడం జరిగింది. చాలా ఇళ్లలోకి వరద నీరు రావడంతో బురదమయంగా మారాయి. భారీ వర్షాలకు రహదారులు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు జరిగిననష్టాన్ని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో ఆదుకోవాలి. ప్రజలను అన్నివిధాలుగా ప్రభుత్వం యంత్రాంగం ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రచార ఆర్భాటాలు

**ఎన్నికల్లో** గెలిచినా, గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శి స్తున్నారు. జాతీయ నేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్న ట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూ బిఆర్ ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెంది న ఇక్కడ ప్రచారం చేసుకుంటున్నారు. ఇది తప్పు కాదుకదా!

-పి.రాములు, హైదరాబాద్

### నిరాశపరిచిన జనవిశ్వాస్ బిల్లు

ఎంతోకాలంగా ఔషధపరిశ్రమవారుప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈబిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. మన మందులు విదేశాలలో వికటించి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయి. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లుమొత్తంమీద నిరుత్సాహపరచింది. ఔషధ తయారీ సంస్థలకు ఈ బిల్లు కల్పవృక్షంకాగా రోగుల కోణం నుండి చూస్తేఇది నిస్సందేహంగా నిరుత్సాహపరచింది. గత చట్టంలో ఉన్న అనేక నేరాలకు జైలు శిక్ష ఈసారి జరిమానాలతో సరిపెట్టేస్తారు. కల్తీ మందుల వలన రోగులు చనిపోతే గరిష్ట జరిమానాను నాలుగు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచారు.అనుమతులు లేని ఫార్మసీసంస్థలపై కఠినశిక్షల ఊసే లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎమర్జెన్సీ ముగిసిపోయిన అధ్యాయం

ఇందిరాగాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రజలు మరిచిపోయినా ప్రధాని మోడీ ఇంకా మరిచిపోయినట్టు లేరు. ఎమర్జెన్సీ రోజులని ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ప్రతి యేడాది ప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో కూడా తప్పనిసరిగా ఎమర్జెన్సీ ప్రస్తావన తెస్తుంటారు. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ రోజులని ఇందిరా గాంధీ పథకాలను విమర్శిస్తుంటారు. కుటుంబ పాలన, కాంగ్రెస్ అవినీతిఅంటూ ప్రసంగాలు చేస్తుంటారు.అయితే ఇలాంటి ప్రసంగాలతో ప్రజలను ఇక మభ్యపెట్టలేరు. వినివిని వారు విసిగిపోయారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యల నుంచి తమ దృష్టి మరల్చడానికేనని కూడా వారు గ్రహించారు.

-మిథునం, హైదరాబాద్

### అప్పల వివాదాలు తీరేదెలా?

**ప్రతి గ్రామంలో** అప్పుల వివాదాలు పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఆపద సమయంలో తీసుకొని బాండ్‌పేపర్ రాసుకొనిడబ్బులు అడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్‌ల్లోనే వివాదాలను ఎస్ఐ సమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృధా అవుతుంది.

-ఆర్.రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉనికిని కోల్పోతున్న వామపక్షాలు!

*ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయించడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు.*

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఈ రోజుల్లో వామపక్షాలు కూడా (సిపిఐ, సిపిఐయం, యం.ఎల్) గ్రూపులు కూడా ఐక్యత కోసం కృషి చేయకుండా దశాబ్దాలుగా విడిగానే ఉంటున్నారు. ప్రజా సమస్యలు ఒక్కటిగానే ఉన్నప్పుడు (లక్ష్యం) పరిష్కరించవలసిన మార్గం (ప్రజా ఉద్యమాలు) ఒక్కటిగానే ఉన్నప్పుడు వారు విడివిడిగా ఉండి పోరాటం చేయడం ఎందుకు? చేసి సాధించింది ఏమిటి? వామపక్ష భావజాలం ఉన్న వీరు శ్రేయోభిలాషులు ఎన్నిసార్లు వారు కలిసిపోవాలి, చిన్న చిన్న 'ఇగో' సమస్యలు పరిష్కరించుకోవాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇంకా ఎంతకాలం విడివిడిగా పోరాటాలు చేస్తారు? ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయించడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు. వారు వామపక్షాల ఓట్లతో, సహకారంతో గెలిచి అధికారంలోకి వచ్చి వారి పార్టీ సొంత విధానాలనే అనుసరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వామపక్షాల సహకారం పొందిన టిఆర్‌యస్ గెలిచాక ఈ తొమ్మిదేళ్లలో వామపక్షాల చిరకాల డిమాండ్‌లను ఏమైనా నెరవేర్చిందా? టిఆర్‌యస్ పేదలకు మూడు ఎకరాల భూమి పంచుతామన్న వాగ్దానం నెరవేర్చిందా? పేదలకు ఇడ్లు (కట్టినవే తక్కువ, కట్టినవి కూడా నాసిరకంగానే కట్టారు) పంపకాలలో వామపక్షాలను సంప్రదించిందా? రైతులకు సంకెళ్లు వేయడంలో కానీ, నక్సలైట్ల ఏరివేతలో కానీ, ప్రజా ఉద్యమాలు లేకుండా కేసులు పెట్టడంలో కానీ, పోలీసులను ఉపయోగించుకుని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను నిర్బంధించడం, కనీసం సభలు పెట్టుకొనే స్థలాన్ని కూడా ఇవ్వకపోవడం, సభలు, సమావేశాలకు పర్మిషన్లు, ఇవ్వకుండా పోలీసులచే ఉద్యమాలను అణచివేయడంలో ఈ ప్రభుత్వం ఎన్నడూ వెనకకు తగ్గలేదు. నిజమైన తెలంగాణ ఉద్యమ నేతలను, ఉద్యమకారులను కెసిఆర్ కావాల్సినంత దూరం పెట్టాడు. పౌరహక్కులను కాలరాసారు. వారిపై అనేక అక్రమ కేసులు పెట్టి, నిర్బంధించాడు. అయినా బిజెపి బూచిని చూపించి ఈ వామపక్షాలు కెసిఆర్ పంచనే ఎందుకు చేరుతాయి? నిజానికి కెసిఆర్ అనేక విషయాల్లో బిజెపి ప్రజా వ్యతిరేక పథకాలకు, విధానాలకు వంతపాడినవారే. అనేక సందర్భాల్లో బిజెపిని పార్లమెంట్‌లో, రాష్ట్ర శాసనసభలో సమర్థించిన



వారే. ఇటీవల ఏదో కొంత బిజెపితో (కవిత విషయంలో వ్యక్తిగత వ్యవహారంలో) కొంత చెడింది. బిజెపి ఉద్దేశ్యపూర్వకంగా తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటుంది. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చలేదు. నిధులు సరిగా ఇవ్వడం లేదు. గవర్నర్ ద్వారా రాష్ట్ర బిల్లులు పెండింగులో పడ్డాయి. అయినా బిజెపి, బిఆర్‌యస్ తగాదా కొనసాగుతుందా? అది భవిష్యత్తులో కూడా మరింత విషమిస్తుందా! చెప్పలేం. కెసిఆర్ వ్యూహాలు, ఎత్తుగడలు, మాటలు, చేతలు ఎప్పుడూ ఎలా మారుతాయో ఊహించలేం. అయినా వామపక్షాలు కెసిఆర్‌తో రాబోయే ఎన్నికల్లో పొత్తులకై ప్రయత్నించడం సరైనదేనా? వామపక్షాలు మరోసారి సమీక్షించుకోవాలి. ఇక ఈ మధ్యకాలంలో సిపిఐ, సిపిఐయం పార్టీలో కొత్తగా యువకుల నుండి చేరికలు లేవు. కేడర్ బలపడటంలేదు. విద్యార్థి ఉద్యమాలు బలహీనపడ్డాయి. ఈ వామపక్ష పార్టీలలో ఉన్నత పదవులలో అగ్రవర్ణాల /కుల నాయకత్వమే దశాబ్దాలుగా కొనసాగుతుంది.బిసి, యస్సీ,ఎస్టీలకు ప్రాధాన్యత లేదు. మహిళా రిజర్వేషన్లు పార్టీ పదవుల్లో ఇవ్వరు. వామపక్షనేత సీతక్క తెలుగు దేశంలో, ఇప్పుడు కాంగ్రెస్‌నేతగా కొనసాగుతుంది. మొత్తం మీద వామపక్షాలు, వామపక్షాల భావజాలం ఆచరణలో అనేక విధాలుగా వెనుకపడుతుంది. వామపక్ష నేతల తీరులో మార్పులు రావటం లేదు. కెసిఆర్ బిజెపి 'బి' టీంగా కొందరు చెబుతున్నారు. తెలంగాణలో వామపక్షాలు మాత్రం కెసిఆర్‌తో అంటకాగుతున్నాయి. కెసిఆర్‌ను బలపరుస్తాం అంటున్నాయి. బిఆర్‌యస్ నుండి ఇప్పటివరకు వామపక్షాలతో పొత్తులు ఉంటాయని ప్రకటించలేదు. నిజానికి నరేంద్రమోడీకి, కెసిఆర్‌కు పెద్ద తేడా ఏమీ సామాన్యులకు కనపడటం లేదు. ఇద్దరూ మతంలో గాఢంగా నమ్మకం ఉన్నవారే. స్వామిజీ భక్తులే. ఇద్దరూ మాటలు నేర్చినవారే. తమ ఉపన్యాసాలతో ప్రజలను బురిడీ కొట్టించడంలో సిద్ధహస్తులే. మాటలు ఘనం, చేతలు శూన్యం. ఇద్దరూ నియంతృత్వ పోకడలు ఉన్నవారే ఈ నేపథ్యంలో చూసినప్పుడు వామపక్షాలు కెసిఆర్‌ను ప్రత్యేకంగా బలపరచడానికి సహేతుక కారణం ఏమి కనపడటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాల పాత్ర నామమాత్రం. తెలంగాణలో ఉన్న బలంతో పోలిస్తే బిజెపికి అక్కడ ఏమాత్రం ఉనికి కూడా లేదు. అయినా అక్కడ బిజెపి విధానాలను ఎదిరించే నాయకుడే లేడు. నిజానికి దేశంలో బిజెపికి తిరుగులేని మద్దతు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నంతగా మరో రాష్ట్రంలోలేదు. బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు అనేక వాగ్దానాలు చేసింది. విభజన హామీలు ఏమీ నెరవేర్చలేదు. రైల్వేజోన్ హామీ ఆచరణలో కనిపించడం లేదు. రాజధాని ఉనికిలేదు. పోలవరానికి సరిపడా నిధులు ఇవ్వలేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కారుచౌకగా అమ్మకానికి సిద్ధంగా ఉంది. పోర్టులు అదానీ హస్తగతం అయింది. రుణభారంతో రాష్ట్రం అల్లాడుతుంది. కేంద్రం సహకరించదు. అయినా రాష్ట్రంలో బలమైన మూడు పార్టీల ముగ్గురు నేతలు జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రంలో బిజెపిని అన్ని విషయాల్లో బలపరిచేవాళ్లే. మణిపూర్ దురాగతాలపై బిజెపిని ఈ ముగ్గురునేతలు కనీసం విమర్శించరు. అయినా ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాలు పుంజుకోలేదు. ఉద్యమాలు ఊపందుకోలేదు.మొత్తానికి దేశంలో మన తెలుగురాష్ట్రాల్లో వామపక్షాలు చాలా బలహీనంగా దిగదుడుపుగానే ఉన్నాయి అనేది మాత్రం కొట్టవచ్చినట్లు కనిపించే వాస్తవం. ఇకనైనా వామపక్షాలు ఐక్యతకై ప్రయత్నించాలి.ప్రజాసంక్షేమమే ఎజెండా కృషి చేయాలి. లోపాలు సవరించుకుంటే కనీసం గత వైభవాన్ని సాధించగలుగుతారు. మరోసారి చారిత్రక తప్పిదాలు చేయవని ఆశిద్దాం. ●

# పాలకుల్లారా! పాలన చేయండి!



రావులపాటి సీతారాంరావు

మనదేశంలోని ప్రభుత్వాలు పాలించటం మానేసాయా? ప్రభుత్వంలోని వారు, అధికారపక్షంలోని రాజకీయ నాయకులూ, విపక్షాలూ, అందరూ ప్రజలేగా! ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రజలను శాశ్వతంగా విభజించడానికి లేక సమష్టి అభివృద్ధిని సాధించడానికా? అధికార యంత్రాంగం, అధికారపక్షం కొమ్ముకాయడానికా? శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల బాగోగులు చూడటానికా? ఏమీ అర్థం కాని పరిస్థితి. విషయాలు అవగాహన చేసుకున్నవారు మాట్లాడరు! కేవలం పార్టీల కోసం పనిచేయడం కోసమే అన్నట్లు అన్ని పార్టీల కార్యకర్తలు వీరంగం ప్రతి చిన్న విషయానికి వేయడానికా? నిన్నగాక మొన్న ఒక హైకోర్టు కీలకమైన వ్యాఖ్యచేసింది. ప్రభుత్వాలు ప్రజల కోసం ఎందుకు దృష్టి పెట్టడం లేదని! భూసేకరణ కేసులో ప్రభుత్వ చర్యను తప్పుపడుతూ అన్న మాటలు! మణిపూర్ విషయంలో గానీ, రాహుల్ గాంధీ కేసులోగానీ సుప్రీంకోర్టు చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుండటం హర్షణీయమేకానీ ప్రభుత్వాలు ఎందుకు చట్టాలను చుట్టాలుగా మార్చుకొనే ప్రయత్నాలు చేస్తూ ప్రజల బాగోగులను ఎందుకు విస్మరిస్తున్నాయి.ఎన్నో ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నలు! మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణగకమునుపే హర్యానాలో మతకల్లోలాలు, గొడవలు ఢిల్లీకి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో జరిగిన గొడవల్లో నలుగురు పౌరులు, ఇద్దరు హోంగార్డులు మృతి చెందడటంతో పాటు డెబ్బైమంది గాయాలపాలయ్యారు. గురుగావ్, సోహనా, నుహూ ప్రాంతాల్లో కోట్ల కొలది ఆస్తులు ధ్వంసమయ్యాయి. వందల కొద్ది జనం పనిచేస్తున్న ప్రాంతాల నుంచి పరుగులు తీశారు. దీనికి కారణం జులై 31నాడు కొందరు నుహూ ప్రాంతంలోని ముస్లింలు,హిందువులు తీసిన ఊరేగింపు మీద రాళ్ల వేయడం. ఈ ఊరేగింపు కార్యక్రమాలు ముస్లింలు ఎక్కువగా ఉన్నరెండు దేవాయాల మధ్య ఎన్నాళ్ల నుంచో జరుగుతున్నవే. అప్పుడేమీ గొడవల్లేవు. ఈ మధ్యనే రాజకీయ కార్యక్రమంగా ఈ ఊరేగింపును రూపుదిద్దటం వల్ల ఈ సంఘటనలకు మూల కారణంగా చెప్పకతప్పదు. విశ్వహిందూ పరిషత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఊరేగింపు కోసం జనసమీకరణ కావాలని చేయడంతో ఇది సంభవించిందని కొందరి ఆరోపణ. ఈ సంవత్సరం ఈ ఊరేగింపులో కొందరు నినాదాలు ఇవ్వడం, ఆయుధాలు కర్రలు ధరించడం ఉద్రేకాలకు దారితీసిందని మరొక ఆరోపణ. గొడవలు జరుగుతాయేమోనని కొందరు ఊరేగింపు మధ్యలో నుంచే మరో గుడికి చేరుకోకమునుపే వచ్చి పోలీసు బలగాలు పక్క జిల్లాల నుంచి వచ్చేదాకా రక్షణ ఉంటుందని ఆగటం విశేషం. మరెందుకనో ప్రభుత్వం ముందుగానే సరైన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఒక భజరంగ్ దళ్ మెంబర్, గోసంరక్షణ కోసం తనంతటతానే పాటుపడ్డున్నట్లు విడియోలను వైరల్ చేయడమే కాకుండా ఈ ఊరేగింపులో తనూ, సహచరులు పాల్గొంటున్నామన్న వార్త అంతటా ప్రాకటంతో భయాందోళనలు ఎక్కువయ్యాయని సంఘటనల తర్వాత తెలిశాయి. ఒక కిడ్నాప్ కేసులోనూ, ఇద్దరు ముస్లిం సోదరుల హత్యలోనూ ముద్దాయి అయిన రాజస్థాన్‌లోని భరత్ పూర్‌వాసి ఈ ఊరేగింపునకు వస్తున్నాడన్నవార్త ముస్లిం మతస్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నదన్న విషయం అధికార యంత్రాంగానికి కొందరు తెలిపినా పట్టించుకున్న దాఖలాలు లేవు. మరొక విడియో మేం వస్తున్నాం జాగ్రత్తఅన్న ధోరణిలో వైరల్‌కావడంతో పతాకస్థాయికి ఆందోళన చేరింది. మరొక భజరంగ్‌దళ్ కార్యకర్త అన్నమాటలు హింసాకార్యక్రమం ఇవ్వన్నీ హింసకుకారణం! గురుగావ్ లాంటి ప్రదేశాలకు హింసా కార్యక్రమం పాకినమాట, పరిపాలనా యంత్రాంగంలోని డొల్లతనం వేలెత్తి చూపుతున్నది. ఢిల్లీ దగ్గర్లోని ప్రదేశాల్లో అదుపుతప్పిన హింసాకాండతో ఈ సమస్యల వెనుక ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఏమైనా కుట్రకోణం దాగివుందా అన్నఆలోచన కూడా కొందరు దూరదృష్టి ఉన్నవారు చేస్తున్నారు.చినికిచినికి గాలివాన గామారే సమస్యలనుపట్టించుకోని ప్రభుత్వాలు కేవలం ఎన్నికల నిర్వహణ కోసం,ఓట్లుదండుకోవడం కోసంమళ్లీ ఎన్నికల కోసం అయిదేళ్ల నిరీక్షణకోసమేనా? అన్న సందేహాలతో సామాన్యుడు జుట్టు పీక్కుంటున్నాడు. పైవర్గం ప్రజలకు ఈ సమస్యలు పట్టవు. మధ్యతరగతి వారికి లౌక్యమేశరణ్యం! పేదతరగతి వారికి ఉన్న ఒకేసమస్య కడుపు నింపుకోవడం. ఇలాంటి పరిస్థి తుల్లో ప్రభుత్వాలు ఎవరినైనా ఎందుకు పట్టించుకోవాలి అని సరిపెట్టుకోవడం మంచిది. ●

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మనుగడ సాధ్యమేనా?

ఘనపురం అంజయ్య

ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం పరాయిపాలన నుండి భరతమాత దాస్యశృంఖలాలను తుంచడానికి జాతీయోద్యమంలో పాల్గొని త్యాగాలు చేసి దేశవిముక్తి గావించడంలోనూ శక్తివంచన లేకుండా కృషి చేసినది భారతీయ జాతీయకాంగ్రెస్. వలస పాలకుల పాలన తర్వాత భారతదేశం అనేక విభిన్న రాజ్యాలుగా వడిపోయి భిన్నభాషలు, భిన్న వేషధారణ, భిన్న వాతావరణం, భిన్న ఆచార వ్యవహారాలతో ఉన్నది. అందువల్ల భిన్నత్వంలో ఏకత్వం అనుసూత్రంపై ఏకతాటిపైకి తెచ్చి ప్రజల సంక్షేమం కోసం కనీస వసతులైన కూడు, గూడు గుడ్డ అందించడానికి సోషలిజం తేవాలని భారత మొదటి ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ కలలు కని ఆ దిశగా పలు పథకాలు ప్రవేశపెట్టారు. భారతదేశం వంటి వ్యవసాయక సమాజంలో వ్యవసాయ అభివృద్ధి జరగనిది ఏ అభివృద్ధి జరగదని మొదటి పంచవర్షప్రణాళికలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యతని ఇచ్చారు. 1960 దశకంలో తీవ్ర కరవు కాటకాలు సంభవించినప్పుడు నాటి ప్రధాని భారతదేశంలో హరిత విప్లవానికి పునాదులు వేసి ప్రధాన పంటల ఉత్పత్తిలో పరుగులు తీయించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమలైన బుర్కెలా దుర్గాపూర్ భిలాయి ఉక్కు కర్మాగారాలను జర్మనీ, బ్రిటన్ రష్యా దేశాల సహాయంతో ఏర్పాటు చేశారు. 1948, 1956 పారిశ్రామిక విధానాలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి నిచ్చెనలు వేశారు. రెండవ పారిశ్రామిక తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగం అన్ని అంటారు. 1960లో ప్రజాపంపిణీ వ్యవస్థ, 1969లో 14 బ్యాంకుల జాతీయం 1971లో గ్రామీణ ఉపాధి పథకం, 1974లో గరీబి హఠావో, 1975లో 20 సూత్రాల పథకం అంత్యోదయ పథకం, 1983లో భూమిలేని వారికి గ్రామీణ ఉపాధి హామీ పథకం, 1985లో ఇందిరా ఆవాస్ యోజన, 1989లో జవహర్ రోజ్‌గార్ యోజన, 2004లో జాతీయ పనికి ఆహార కార్యక్రమం, 2005లో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన, 2006లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, రాజీవ్ గృహకల్ప, రాజీవ్‌స్వగృహాలను తీసుకువచ్చి సామాన్యుల సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక పార్టీ. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పేదరిక నిర్మూలన చర్యలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మక చర్యలు చేపట్టింది. విజ్ఞాన సాంకేతిక అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. చివరి రక్తపు బొట్టు చిందించే వరకు సేవలో నిమగ్నమై పేదల అభివృద్ధికి తమ ప్రాణాలను సైతం అర్పించిన త్యాగశీలురు. దేశంలో ఆర్థిక మాంద్యం వచ్చి కొట్టుమిట్టాడుతున్న విపత్కర కాలంలో బంగారు నిల్వలు కరిగిపోతుంటే అపరచాణిక్యుడు పివి నరసింహారావు సంస్కరణలు అమలు చేసి అభివృద్ధికి బంగారు బాటలు వేశారు. తర్వాత యూపిఏ1, యూపిఏ2 కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వాలు సైతందేశంలోని యువతకు ఉద్యోగాల కల్పన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రారంభించి ప్రజలకు పని కల్పించడం జరిగింది. దేశ రాజకీయ వ్యవస్థలో




కాస్తోకూస్తో ప్రజాస్వామ్య సూత్రాలు అమలు చేసి సామాజిక ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి కృషి సలిపిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుత పాలక పార్టీ పరిపాలనా కాలంలో పేద ప్రజల అభివృద్ధికి ఈసమంతా అయినా చర్యలు చేపట్టలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, కరోనా కాలంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడంతో రైతుల ఓరాహోరీగా పోరాడి 750 మంది రైతుల మరణంతో పోరాటం తీవ్రరూపం దాల్చడంతో తట్టుకోలేని పరిస్థితుల్లో గత్యంతరం లేక వెనక్కి తీసుకోవడం జరిగింది. నల్లధనాన్ని వెలికి తీస్తామని, పేద ప్రజల ఖాతాలో లక్షలాది రూపాయలు వేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి రాత్రికిరాత్రే ఎటువంటి అవగాహన కల్పించకుండా పెద్దనోట్లు రద్దు, కరోనా సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోలేదు. లాక్‌డౌన్ విధించడంతో ప్రజలు అనేకరకాలుగా ముఖ్యంగా సామాన్యులు ఉపాధి కోల్పోయి తిండి లేక, పని లేక ఆకలితో అలమటిస్తూ తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ముఖ్యంగా వలస కార్మికులు తమ సొంత గ్రామాలకు వెళ్లడానికి వందలాది కిలోమీటర్లు నడుస్తూ జాతీయరహదారులపై రక్తం చిందించారు. ఆకలి కేకలతో ఆర్తనాదాలు, అమానవీయమరణాలు వైరస్ సోకిన వారికి చికిత్సలు అందించడంలో పూర్తిగా విఫలమై ప్రజారోగ్యాన్ని పాతర వేసి కార్పొరేట్ హాస్పిటల్‌లను, ఫార్మసీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు ఉండటం చవిచూసిందే. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తుండడం అణగారిన వర్గాల వారికి విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఉపాధి కల్పించకపోవడం, ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో నిరుద్యోగం వెల్లివిరుస్తుంది. యువత పెడదారి పట్టి మాదకద్రవ్యాల మద్యపానీయాల మత్తులో జోగుతున్నారు. దేశఅభివృద్ధికి యువత కీలకమని యువతే మా సంపాదనని విదేశాలలో చాటి చెబుతున్న పాలకులు యువత సంక్షేమం గురించి వారి అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం దేశ ప్రగతికి ప్రమాదకరం. పాలకవర్గ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సైతం మహిళలపై వికృత దాడులకు పాల్పడటం అమానవీయం. అటువంటి వారిని కేసుల నుండి విడిపించడం జైలుశిక్ష తగ్గించి స్వాగతించడం విచారకరం. మతాల మధ్యజాతుల మధ్య ఆచార వ్యవహారాలలోనూ ఆహారపు అలవాట్ల విషయంలోనూ అల్లర్లను రేకెత్తించి ప్రజలలో ద్వేషభావాన్ని రచించి మెజార్టీ వర్గాన్ని ప్రోత్సహించి మైనార్టీలపై దాడులు చేస్తున్న విషయం మణిపూర్ హర్యానాలలో ఆరని మంటలకు సంకేతం. ఎన్నికలవేళ ఏదో ఒక భావోద్వేగాన్ని ప్రచారం చేసి దేశభక్తి పేరుతో లబ్ధిపొందడం 2019 ఎన్నికల ద్వారా తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోకూడా ఏదో ఒక విధంగా అధికారం అందుకునేలా ప్రయత్నాలు కొనసాగించడం మొదలైంది. సంపన్నుల కోసం పనిచేస్తూ సామాన్యులపై భారం మోపుతూ సామాన్యుల జీవనానికి అభివృద్ధికి ఒక్కటంటే ఒక్క పని చేయకుండా కార్పొరేట్ కాసాత్, కార్పొరేట్‌కా వికాస్ అంటూ ముందుకు వెళుతున్న విషయం తెలిసిందే.కనుక విజ్ఞులైన ప్రజలు గత ప్రభుత్వం పాలక ప్రభుత్వాల పనితీరును ఆలకించి వచ్చే ఎన్నికలలో ప్రజాస్వామ్య ఆయుధాన్ని సక్రమంగా ఉపయోగించుకొని సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే జాతీయ పార్టీకి అవకాశం కల్పిస్తేనే ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతుంది. లేకపోతే సామాన్యుల జీవితాలు ఆదివాసి తెగల బతుకులు పూర్తిగా అధ్వాన్నంగా తయారై దేశంలో అశాంతి అలజడులకు మతకల్లోలాలకు నిలయంగా మారనున్నది. ●

# ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి

### ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు

**వీరులపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో



అల్లూరు గ్రామంలో వసతులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు

భాగంగా వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో ఆయన పర్యటనలో భాగంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సామాన్య ప్రజల అవసరాలను గుర్తించి పరిపాలన సాగించే నాయకుడు, ప్రజలకు ఎటువంటి అవసరాలున్న తక్షణ పరిష్కార దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా సంక్షేమ వైసిపి ప్రభుత్వాన్ని బలపరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాన్యుల ప్రభుత్వాన్ని ఏ విధంగానైనా అడ్డుకోవాలని కుట్రపూరిత ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రజాసంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కోటేరు ముత్తారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, ఎంపిపి కోటే లక్ష్మి, మాజీ జడ్పీటిసి సభ్యురాలు సహనాజ్ బేగం, వైస్ ఎంపిపి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాల వ్యాధుల నుండి రక్షణకు గర్భిణీలకు చిన్నారులకు టీకాలు ఆవశ్యకం

**వీరులపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు టీకాలు వేయాలని ఎంపిపి కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు టీకాలు వేయించే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ టీకాలు తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు క్షయ, పోలియో ధనుర్వాతం తట్టుతో పాటు పలురకాల వైరస్ వ్యాధులు దరిచేరవని సూచించారు. ఆక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి బాలింతలు, చిన్నారులను గుర్తించి వారికి టీకాలు అందించడం ద్వారా కలిగే ప్రయోజనాలను,



టీకాల ఆవశ్యకతను తెలియపరచి ప్రతి ఒక్కరికి టీకాలు వేయాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ దీపిక, డాక్టర్ గౌతమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్లపై అవగాహనే లక్ష్యం

**విజయవాడ, ఆగష్టు 7, ప్రభాతవార్త** విద్యార్థులకు కంప్యూటర్లపై అవగాహన ఉండాలనే లక్ష్యంతోనే కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నామని ఎలక్ట్రోస్టీల్ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్ తెలిపారు. ఎలక్ట్రోస్టీల్ సిఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి రూరల్ తొండమనాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న 257మంది విద్యార్థులకు జూన్ 2022 నుండి ఏప్రిల్ 2023 వరకు కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాములు నిర్వహించింది. విద్యార్థుల ప్రాక్టీసుకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో కంప్యూటర్ మౌలిక వసతులను ఏర్పాటు చేశామని, అసాధారణ ప్రతిభ కనబర్చిన 14మంది విద్యార్థులకు బహుమతులతో పాటు కోర్స్ మెటీరియల్‌ను కూడా అందచేశామన్నారు. ఈ సంవత్సరం రాచగున్నేరి గ్రామం జడ్పీ హైస్కూల్లో 6 నుండి 9 తరగతి చదువుతున్న 110 విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ రాజీవ్‌ప్రకాష్, సీనియర్ జిఎమ్ - ఐఆర్ దొరైరాజ్‌లు మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలోకి విజయవంతంగా ప్రయాణించేందుకు ప్రాథమిక కంప్యూటర్ నిర్వాహణ, ఎమ్మెస్ వర్డ్, ఎమ్మెస్ ఎక్సెల్, ఎమ్మెస్ ఆఫీస్ సాఫ్ట్‌వేర్, ఇంటర్నెట్, మెయిల్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఉపయోగించడం తదితరాలతో సహా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు శిక్షణ అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు.

# పురవీధుల్లో మణిపూర్ ఘటనపై భారీ శాంతి ర్యాలీ

**నందిగామ, ఆగష్టు 7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను వెంటనే నిలిపివేయాలని, మారణకాండకు పురిగొల్పుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోని దోషులను శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తూ మణిపూర్‌లోనే గాక దేశవ్యాప్తంగా క్రైస్తవులు, ముస్లీంలు




ఎస్సీ, ఎస్టీ మైనార్టీల మీద జరుగుతున్న మారణకాండలు, దౌర్జన్యాలు, స్త్రీలపై అత్యాచారాలకు నిరసనగా క్రైస్తవ ముస్లీం మైనార్టీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నందిగామ పట్టణ పురవీధుల్లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆ క్రమంలో పలు వ్యక్తులు మాట్లాడుతూ ఈ హింసాకాండను వెంటనే ఆపాలని, క్రైస్తవ, ముస్లీం మైనార్టీ, దళిత బిసి సంఘాలు వివిధ చర్చిలకు చెందిన సంఘస్తులు, ఇమామ్‌లు, ముతవల్లీలు, అంబేద్కర్ భావాలు కలిగినవారు ప్రజాస్వామ్య అభ్యుదయవాదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్నలూరు పంపింగ్ స్కీమ్ ప్రారంభం

**కంచికచర్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త :** కంచికచర్ల మండలంలోని మున్నలూరు గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ సీ క్మ్ విద్యుత్ మోటార్లను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు సోమవారం ఆన్‌చేసి పంటపొలాలకు సాగునీటిని విడుదల చేశారు. ఆక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీమ్ ద్వారా మున్నలూరు, మొగులూరు, కునికినపాడు గ్రామాల పరిధిలోగల సుమారు 700 ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులు సక్రమంగా నీటి వాటాను వినియోగించుకొని పంటలను కాపాడుకోవా



లని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలుచేస్తున్న ప్రభుత్వం రైతుకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు రైతులకు మేలైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

# యార్డుకు 28వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 28,053 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 26,196 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 11,030 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.11,000నుంచి 23,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 20,000 వరకు, 273 నంబర్ రకం రూ.17,000 నుంచి రూ.18,500 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి రూ.21,500 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.12,000 నుంచి రూ.25,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

# సంతృప్తికర పరిష్కారాలను అందించండి

### : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలను అందించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న వీరిరువురు 21 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో పట్టణ ప్రణాళికా విభాగం-10, ఇంజనీరింగ్-3, రెవిన్యూ-4, ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి)- 1, ఉద్యానవన శిభాగం-1, పబ్లిక్ హెల్త్-2లకు సంబంధించిన సమస్యల గురించి ఫిర్యాదులను అందుకున్నారు. వీటిని నిర్ధష్ట గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సర్కిల్-2లో పట్టణ ప్రణాళికా విభాగం-1, రెవిన్యూ-1, పబ్లిక్ హెల్త్-1, సర్కిల్-3లో హెల్త్-1, ఇంజనీరింగ్-7, పట్టణ ప్రణాళికా విభాగం-1లను అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్, ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ యుసిడి శకుంతల, అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ)డి.వెంకటలక్ష్మి, ఏడిహెచ్ శ్రీనివాసు, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీక్షనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, మేనేజర్ బి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# స్పందన..కు 73 ఫిర్యాదుల

**విజయవాడ క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త** పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రూరల్ డిసిపి వేజెండ్ల అజిత భాధితుల నుండి 73 ఫిర్యాదులను



స్వీకరించారు. వీటిలో నగదు లావాదేవీలకు సంబంధించి-16, భార్యభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-14, సివిల్ వివాదాలకు సంబంధించి-12, వివిధ మోసాలకు సంబంధించి-10, ఇంటి అద్దె విషయానికి సంబంధించి-1 ఫిర్యాదు, ఇతర చిన్న చిన్న వివాదాలుచ, సమస్యలకు సంబంధించి-20లను అందుకున్నారు. వాటిని త్వరగా పరిష్కరించాలని జూం వీడియో ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ఆమె ఆదేశాలు జారనీ చేశారు.

# ప్లాంట్ ఆవరణలో పనులు త్వరగా పూర్తి చేయాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త** ఎక్సెల్ ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చెందుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌ను సోమవారం ఆయన క్షేత్ర స్థాయి లో పరిశీలించి ప్లాంటు నందు జరుగు తున్న పనుల వివరాలడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంట్రెన్స్ గేట్ వద్ద ఉన్న పార్కింగ్ ఫ్లోరింగ్ రాళ్ళను ఎంట్రన్స్ గేటు దగ్గర ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఎక్సెల్ ప్లాంట్‌కు రోజుకు ఎంత చెత్త వస్తుంది అని కంప్యూటర్ రూంలో సిస్టంలో తనిఖీ చేసి, చెత్త వేయింగ్ పని తీరును పర్యవేక్షించారు. అదే విధంగా నూతనంగా వేసిన రోడ్డును వాటర్ ట్యాంక్ ద్వారా నీళ్ళు పోసి అక్కడ నీరు నిలుస్తుందా లేదా అని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఆవరణలో ఉన్న ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ప్లేసింగ్ యూనిల్, ఆఫీసు బిల్డింగ్, మాట్రిన్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సి అండ్ డి వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఆవరణలో ఆహ్లాదకరంగా ఇండస్ట్రియల్ వాతావరణం కలిగి ఉండే విధంగా పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన చర్యలన్ని చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి, ఎఇ ఏఎస్ఎన్ ప్రసాద్, ఏడిహెచ్ శ్రీనివాస్, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్లాంట్ ఆవరణను పరిశీలిస్తున్న దృశ్యం

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ప్రజాయుద్ధ నౌక గద్దర్

**కంచికచర్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ప్రజా కవి, ప్రజా యుద్దనౌక గద్దర్ మృతికి బహుజన రచయితల వేదిక తంగిరాల సోనీ, డాక్టర్ ఘంటా విజయకుమార్ ఆధ్వర్యంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తనపాట తన మాట ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడని, భూమి ఉన్నంతకాలం గద్దర్ గొంతు వినపడుతుందని, 32 సంవత్సరాలు తన శరీరంలో బుల్లెట్‌ను పెట్టుకుని, అనేక పాటలు, ప్రపంచ బాషల్లో అనువాదం చేయడం జరిగిందని సాంస్కృతిక ఉద్యమాలకు గద్దర్ పితామహుడని అన్నారు. అనంతరం వైసిపి నాయకుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గద్దర్ గళం రగులుతూనే ఉంటుంది. కారంచేడు, చుందూరు పోరాటంలో గద్దర్ పాట ఉద్యమమైనదన్నారు. దళిత నాయకులు శేషం స్వామి, కర్ల రవికుమార్‌లు మాట్లాడుతూ ప్రజల కోసం తన కలాన్ని గళాన్ని కలిపిన ఏకైక వ్యక్తి గద్దర్ అన్నారు. కార్యక్రమంలో కంచికచర్ల మండల జడ్పీటిసి వేల్పుల ప్రశాంతి, బెజ్జం భూషణం, గణపతి, కుమార్, నవీన్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### - జిల్లా కలెక్టర్ రాజాబాబు

**మచిలీపట్నం, ఆగష్టు 7, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. ఆయన సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వయోజన వృద్ధులు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు అంధులకు నియామక పత్రాలు అందచేశారు. ఆ ఐదుగురిలో పెంటపాటి ఈశ్వర్‌కుమార్‌ను విజయవాడలోని పశుసంవర్థక శాఖ నందు ఆఫీస్ సబార్డినేట్‌గా, బండారు ధనలక్ష్మిని విజయవాడలోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు ఆఫీస్ సబార్డినేట్‌గా, గొల్లమందల విజయమ్మను నూజివీడు మున్సిపల్ కార్యాలయం నందు ఆఫీస్ సబార్డినేట్‌గా, పినిశెట్టి కృష్ణవేణిని నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్వీపర్‌గా, మాతంగా కిషోర్‌ను విజయవాడ మున్సిపల్ కార్యాలయం నందు ఫిట్టర్ బెడ్ ఆపరేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈ నెల 10వ తేదీ నుండి జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపట్టాలని, నులి పురుగుల నుండి పిల్లలను రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంయుక్త కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డి.ఆర్.ఓ ఎమ్.వెంకటేశ్వర్లు, దివ్యాంగుల శాఖ ఏ.డి కామరాజు, ఆర్.డి.ఓ కిషోర్, కె.ఆర్.ఆర్.సి శివనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల మేకల యూనిట్లు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో చైతన్య మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎ కొండూరు ఎ కొండూరు తండా కంభంపాడు, అట్లప్రగడ, వల్లపట్ల గ్రామాల్లోని స్వయం సహాయక సభ్యులకు మేకపిల్లలు, గొర్రెపిల్లల 8 యూనిట్లను ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా ముఖ్య అతిధులుగా పాల్గొని సోమవారం లబ్దిదారు లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), జడ్పీటిసి మెంబర్ గనియా మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఈ మేకలు, గొర్రెల యూనిట్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని జీవనోపాధిని పెంపొందించుకొని ఆర్థికంగా అబివృద్ధి చెందాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపిడివో కెఎస్ రవికాంత్, వెటర్నరీ డాక్టర్ భరత్, వైఎస్సార్ క్రాంతిపథం (వెలుగు) ఎపిఎం రామాల సత్యం, ఎన్‌టిఆర్ జిల్లా స్థాయి ఆఫీస్ నుండి డిపిఎం శోభారాణి, రాజేష్‌ఖన్నా, ఎ కొండూరు మండలంలో మండల సిసి'లు, బుక్ కీపర్లు, ఎకౌంటెంట్, ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండాస్ సెల్‌టవర్ నిర్మాణం ఆపాలి

### గిరిజన లంబాడాలు కలెక్టర్‌కు వినతి

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మాణం వద్దని గత నెలలో సంబంధిత అధికారులు అడ్డగించినా తిరిగి సోమవారం ఎండాస్ సెల్‌టవర్ అధికారులు జెసిపి ద్వారా టవర్ ఏర్పాటుకు భూమి చదును, గుంతలు తవ్వడం ప్రారంభించడాన్ని జనావాసాల మధ్య ఉన్న గిరిజనులు (లంబాడాలు) తీవ్రంగా



ఆక్షేపించారు. మే నెలలో ఈ టవర్ నిర్మాణం చేపట్టవద్దని మండల తహశీల్దార్‌కు ఎంపిడివోకు గ్రామ పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందచేశామని గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఈ కంపెనీ అధికారులు ఈ సెల్‌టవర్ నిర్మాణాన్ని సోమవారం తిరిగి చేపట్టడం పట్ల గిరిజనులు (లంబాడాలు) అధికారులు తమ జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారని, ఈ సెల్‌టవర్ వల్ల సమీపంలోని ఇళ్లకు రేడియేషన్, పశుపక్ష్యాధులకు రోగాలు వస్తాయని మూడు రవి తదితర గిరిజనులు (లంబాడాలు) ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి రాబోయే అనర్థాన్ని ఆపి, తమ ఆరోగ్యాలను కాపాడాలని గిరిజనులు (లంబాడాలు) ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రం అందచేశారు.

# శ్రీ శర్మదకు ఘన సత్కారం



**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** సేవలు అందించిన వారికి పురస్కారాలు వాటంతటవే వస్తాయనడానికి నిదర్శనం బ్రాహ్మణ మహాసభ సభ్యులు, జ్యోతిష కళానిధి శ్రీశర్మద అని దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు. ఇటీవల ఏలూరు వెంకటేశ్వర కళ్యాణమండపంలో అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో గురు పురస్కారాలలో భాగంగా శ్రీ శర్మదకు జ్యోతిష రత్న, కవితా భారతీ బిరుదలతో ఘనంగా సత్కరించారు. శ్రీశర్మదకు పురస్కారాలు రావడంతో పొన్నూరు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్వి ప్రసాద్, గణపరవపు రామశాస్త్రి, కెఆర్కెఎస్టీసాయి, దేశిరాజు శ్రీనివాసరావు, దేశిరాజ్ బాలగంగాధర్ తిలక్, అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు ఇంద్రగంటి ప్రసాద్శర్మ తదితరులు అభినందనలు తెలిపారు.

# వేగవంతంగా ఇంటింటి సర్వే

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా పారదర్శకత కోసం ఎన్నికల కమిషన్ నెల రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తుంది. అందులో భాగంగా బిఎల్వోలకు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. బిల్వోల సందేహాలను నివృత్తి చేశారు. ఓటర్ల జాబితా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమీషన్ తీసుకొనే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఎట్టకేలకు బిఎల్వోలలో నూతనోత్సాహాన్ని నింపిన హరిహరనాథ్ బిఎల్వోలో క్షేత్రస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకొన్నారు. బిఎల్వోలకు సహాయకులుగా వివిధ పార్టీల నాయకులను కూడా అసిస్టెంట్ బిఎల్వోలుగా నియమించుకోవాలని చెప్పడం, రాజకీయ నాయకులకు కూడా వివిధ సమీక్షలు, సమావేశాలు నిర్వహించి వారిలో కూడా చైతన్యం తెచ్చారు. ఎట్టకేలకు ఈ నెల 21 వతేదీ నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేసే విధంగా ప్రణాళికా బద్ధంగా బిఎల్వోలు ముందుకు సాగుతున్నారు. హరిహరనాథ్ మధ్య మధ్యలో ఎఈఆర్వోలు అయిన పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, గోపాలకృష్ణ, రత్నం, మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్లకు ఫోన్ చేస్తూ ఇంటింటి సర్వే ఏ విధంగా సాగుతుందన్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొంటే వారిని కూడా చైతన్య పరచడంలో హరిహరనాథ్ కృతకృత్యులయ్యారు. బిఎల్వో వింజమూరి తిరుమల హారిక తనకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటింటి సర్వేను వేగవంతం చేసింది. ప్రతి ఇంటికి వెళ్ళి వారి వివరాలను నమోదు చేయడం, తొలగింపులు, చేర్పులు, మార్పులను కూడా చేపడుతూ ముందుకు సాగుతుంది. ఇదే విధంగా నియోజకవర్గంలో ఇంటింటి సర్వే వేగవంతంగా జరుగుతుందని ఆయా మండలాల అధికారులు చెప్తున్నారు.



# స్వర్ణపురి మహిళా క్లబ్కు అవార్డుల పంట



**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** లయన్స్క్లబ్ స్వర్ణపురి మహిళా క్లబ్కు అవార్డుల పంట పండింది. గుంటూరులోని బివిఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ కె.మన్మధరావు చేతుల మీదుగా అవార్డులను స్వర్ణపురి మహిళలు అందుకొన్నారు. 2021-22సంవత్సరానికి బెస్ట్ లయన్స్క్లబ్ ప్రెసిడెంట్గా పరాశరం రంగవల్లి, బెస్ట్ సెక్రటరీగా ఉమాదేవి, బెస్ట్ ట్రెజరర్గా పద్మావతి, వీటితో బెస్ట్ ఆర్సీగా జి.కృష్ణకుమారి, బెస్ట్ జోన్ ఛైర్మన్గా బి.శబలాదేవిలతో పాటు ఇతర అవార్డులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనపరచినందుకు అందజేశారు.మహిళా క్లబ్ ఐకమత్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో తనకు సాటిరారు మరెవ్వరు అనే రీతిగా నిర్వహించారు. మహిళాక్లబ్ సేవలను మెచ్చిన ఇంటర్నేషనల్ క్లబ్ అధికారులు హైకోర్టు చీఫ్ జస్టిస్ కె.మన్మధరావు చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు పరాశరం రంగవల్లి మాట్లాడుతూ స్వర్ణపురి క్లబ్కు పెద్ద ఎత్తున అవార్డులు వచ్చాయంటే క్లబ్ సభ్యులంతా ఐకమత్యంతో పనిచేయడం వల్లేనన్నారు. ఐకమత్యంతో పనిచేస్తే అవార్డులు వాటంతటవే వస్తాయనడానికి తమ క్లబ్ నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పిడిజి కె.విజయ్చంద్, పి.గోపిచంద్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాసన పోటీల్లో సత్తా చాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:**

చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు యోగాసన పోటీల్లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు.యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు, ప్రకాశం జిల్లాలు నిర్వహించిన జిల్లాస్థాయి యోగాసన చాంపియన్షిప్లో రిథమిక్ పేయిర్, ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్టిక్ యోగ సోలో వంటి విభాగాల్లో పాల్గొని 13మొదటి స్థానాలు, 5ద్వితీయ స్థానాలు, 1 తృతీయ స్థానాన్ని సాధించి సర్టిఫికెట్లను పొందారు. మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులందరూ రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్షిప్ పోటీలకు కూడా అర్హత సాధించారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో ఎ.ఉదయ్కుమార్, సాయి రవీష్, చైతన్య, టి.తేజస్విని, వై.గాయత్రి బాల, జి.శివరామకృష్ణ, కె.రాజ్కుమార్, ఈ.చరణ్ గణేష్రెడ్డి, టీఎన్వీ సాయి పవన్, కె.సాయి కృష్ణ ఉన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# నేడు జిల్లా బాలికల చెస్ పోటీలు

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:**

జిల్లా అండర్-11 ఓపెన్ గర్ల్స్ ఛాంపియన్ షిప్-2023పోటీలు పొన్నూరు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు చెస్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు గంగరాజు మురళీకృష్ణ, బాజిబాషా ఒక ప్రకటనలో తెలిపారు. చెస్ పోటీలలో పాల్గొనేవారు ఉదయం 9గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. షరాఫ్బజారులోని హెచ్డీఎఫ్సి బ్యాంకు ఎదురుగా ఉన్న హాలులో జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనేవారు ఎవరి చెస్బోర్డు వారే తెచ్చుకోవాలన్నారు. వివరాలకు సెల్ నెం:9000918401 సంప్రదించాలని కోరారు.

# క్యాన్సర్ కట్టడికి అవగాహనే ఔషధం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

క్యాన్సర్ వ్యాధిపట్ల కనీస అవగాహన రావడానికి తీసుకోవలసిన నివారణ చర్యలు,తొలిదశలో గుర్తంచే పద్దతుల్లాంటి మౌళికఅంశాలపై అవగాహన చాలా అవసరమని సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శంకరమహాదేవ్ మాట్లాడుతూ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభకు ప్రొఫెసర్ రత్నారావు అధ్యక్షత వహించారు.శరీరంలో ఏదైనా ఒక అవయవభాగంలో కణజాలం అపరిమితంగా,నియంత్రణ లేకుండా పెరగడంతో పాటు ఇతర కణజాలలకు వ్యాపించడం వల్ల ఏర్పడే అనారోగ్యస్థితిని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారన్నారు.కార్యక్రమానికి హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు.డాక్టర్ మహాదేవ్ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సాయిరాం,చంద్రశేఖర్,నరసింహారెడ్డి తదితరులు ప్రసంగించారు.

# ప్రజలపాటకు శాశ్వత చిరునామా గద్దర్

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

ప్రజలపాటకు శాశ్వత చిరునామా గద్దరేనని గద్దర్ అంటే ఒక చరిత్ర,గద్దరంటే ఒక ప్రభంజనం,గద్దరంటే నిలువెత్తు ఉద్యమపాట,గద్దరంటే పాటల భూకంపం,గద్దరంటే ఏడు దశాబ్ధాల ఉద్యమ చైతన్యమని అలాంటి పాటల మహావృక్షం నేలకొరగటంతో పాట ఇప్పుడు దిక్కులేనిదైందని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.గద్దర మృతిపట్ల అవగాహన సంస్థ సంతాపం తెలియజేస్తుంది.

**---నేడు గద్దర్ సంతాపసభ**

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 8 మంగళవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో ప్రజాగాయకుడు గద్దర్ సంతాపసభ నిర్వహించబడుతుందని,అభిమానులందరూ పాల్గొని నివాళులర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## స్పందన.....కు 60 పిర్యాదులు



**బాపట్లరూరల్, ఆగస్టు7, ప్రభాతవార్త :**

స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులను చట్ట పరిదిలో త్వరిత గతిన విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులనుఆ దేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ సమస్య ఉన్నా స్పందన కార్యక్రమంలో అర్జీలు అందించి పరిష్కరించుకో వచ్చునన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన పరిష్కరించి బాదితులకు న్యాయం చేయాలన్నారు. స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు ఆర్థిక పరమైన నేరాలు,ఆస్తి తగాదాలు,ఇతర కారణాలతో మొత్తం 60 పిర్యాదులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఎస్ఐ హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు అన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**బాపట్ల ఆగస్టు7,ప్రభాతవార్త :** బాపట్ల పురపాలక సంఘం లోని 20 సచివాలయాల పరిదిలో ఖాళీగా ఉన్న 6 వాలంటరీ పోస్టులకు అసక్తి గల అభ్యర్థులు అన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చుననని మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు మున్సిపాలిటి పరిదిలో ఖాళీ గా ఉన్న వాలంటరీ పోస్టులకు ఆయా సచివాలయ పరిదిలో ఈ నెల 3వ తేదిన నోటీసు బోర్డులో పొందుపర్చటం జరిగిందన్నారు. దరఖాస్లు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి లేదా సమానమైన పరిక్షలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు.1-8-23 నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. ఈ నెల 4వ తేది నుంచి 9వ తేది వరకు అన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.10వ తేది నుంచి 12వ తేది వరకు అన్లైన్లో నమోదైన దరఖాస్తులను పరిశీలించటం జరుగుతుందన్నారు. 13వ తేది నుంచి 17వ తేది వరకు మౌఖిక పరిక్షలు నిర్వహించి 19వ తేదిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపికైన వాలంటీర్లను ఈ నెల 21వ తేది నుంచి విదుల్లోకి చేరవలసి ఉంటుందన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్కు ఎమ్మార్పిఎస్ ఘన నివాళి




**మంగళగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రజల విముక్తికోసం ఎన్నో పోరాటాలుచేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం దళిత జాతికి తీరని లోటని ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ అన్నారు.సోమవారం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఉపాధ్యాయ భవన్లో జరిగిన సంతాపసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.గద్దర్ మరణం దేశంలోని పీడిత ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.తన ఆటపాటల ద్వారా ప్రజల కష్టాలను పాటల ద్వారా చైతన్య పరిచి సామాజిక మార్పుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.గద్దర్ మరణానికి సంతాపంగా మంగళగిరి నియోజకవర్గంలోని ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం సంతాప సమావేశాన్ని నిర్వహించామన్నారు.

**-విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి**

షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు.స్థానిక వి శ్రాంత ఉద్యోగుల భవన్లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశంలో భాగంగా ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఎంఎస్పి గుంటూరు జిల్లా ఇన్చార్జ్ మందా వెంకటేశ్వరరావు మాదిగ,ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ కూచిపూడి సత్యం మాదిగ,ఎమ్మార్పిఎస్ మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ చందోలు విక్టర్పాల్ మాదిగ,ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు కలకోటి నాగేశ్వరరావు మాదిగా,ఇందుపల్లి రామారావు మాదిగ, అద్దెపల్లి నాగేశ్వరరావు మాదిగ,భాస్కర్ మాదిగ,రాజేష్ కట్టేపోగు కళ్యాణ్ గుండు మెండ నాగేంద్రం,శ్యామల ఎం.రాజేష్ తదితరులు,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆర్థిక సాయంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ

**మంగళగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు శ్రమను తగ్గించి,ఆదాయం పెంచేందుకే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేనేతకు చేయూత పేరిట పేద చేనేత మహిళలకు అధునాతన నూలువడికే రాట్నాలను ఉచితంగా అందజేస్తున్నారని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప అన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ సహకారంతో నాలుగో విడతలో చేనేత మహిళలకు మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప,ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ స్థానిక నాయకులతో కలసి సోమవారం రాట్నాలను పంపిణీచేశారు.పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని టిడ్కో 3,6,8,9,10,18,19,20,21,22,24, 27వార్డులకు చెందిన 100మంది చేనేత మహిళలకు రాట్నాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి కిష్టప్ప మాట్లాడుతూ...నారా లోకేష్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సంక్షేమ,అధునాతనమైన కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.50ఏళ్ళు నిండిన చేనేతలకు పింఛన్ ఇచ్చిన ఘనత టిడిపిదే అన్నారు.ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ...నేతన్న నేస్తం 100మంది అర్హుల్లో కేవలం 5మందికే ఇస్తున్నారని అన్నారు.టిడిపి హయాంలో ప్రతి కుటుంబానికి రూ.60వేల వరకు లబ్ది కలిగిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి రూ.300కోట్ల అవినీతి సొమ్ము కూడగట్టినట్లు ఆరోపించారు.వైసీపీ నాయకులు మంగళగిరి నియోజకవర్గాన్ని గంజాయి,మాదకద్రవ్యాలకు అడ్డాగా మార్చేశారని విమర్శించారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,దామర్లరాజు, తోట పార్ధసారధి,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాండ్రు శ్రీనివాసరావు,ఊట్ల శ్రీమన్నారాయణ,అబ్దుల్ మజీద్,వంగర పెదలక్ష్మయ్య,ఆరుద్ర భూలక్ష్మీ,మునగపాటి ప్రసన్న వేంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**రేపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జాతీయ చేనేత దినోత్సవం స్థానిక ఇసుకపల్లి చేనేత సహాకార సంఘం నందు ఆ సంఘం అధ్యక్షులు కౌతరపు నాంచారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత నాయకుల చిత్రపటాలకు ఆ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు జాతీయ చేనేతదినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేపల్లె చేనేత సహాకార సంఘం అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో విదేశి వస్తువు బహిష్కరణ ఉద్యమాన్ని చేపట్టి కలకత్తా నగరంలో 1905లో విదేశి వస్తువులను తగలబెట్టడం జరిగిందన్నారు. స్వదేశి వస్తువులను వాడాలని ఆ రోజు పోరాటం చేయటం జరిగిందని అప్పటి నుండి మహాత్మాగాంధీ చేనేత బట్టలు ధరించాలని పిలుపునివ్వటం జరిగిందని 2015లో చెన్నై నగరంలో ప్రధానిమోడి జాతీయ చేనేత దినోత్సంగా ఆగస్టు 7వ తేదీని ప్రకటించటం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం చేనేత దినోత్సవం ప్రభుత్వాలు జరుపుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సీనియర్ చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



# స్పందనకు మూడు అర్జీలు



**రేపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త :**

స్పందన కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో జగన్నాధం పార్ధసారథి తెలియచేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేపల్లె మునిసిపాలిటికి సంబంధించి రెండుచ అర్జీలు, హౌసింగ్కు సంబంధించి 1 అర్జీ నమోదైన్నట్లు తెలిపారు. వాటిని ఆయా కార్యాలయాలకు పంపి వెంటనే పరిష్కారమయ్యేలా చూస్తామని ఆయన తెలియచేశారు.

# 19న గ్రామ పంచాయితీ వార్డుమెంబర్ల ఎన్నిక



**రేపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీన వార్డుమెంబర్ల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.శివపార్వతి తెలియచేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలో మూడు పంచాయితీలలో వార్డు మెంబర్లు చనిపోవటంతో ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని 14వ తేదీ పోటీచేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించటం జరుగుతుందన్నారు. 19వ తేదీ 7 గంటల నుండి 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని ఆమె తెలియచేశారు. మండలంలోని రాజుకాలువ పంచాయితీలో 5వ వార్డు, బేతపూడిలో 7వ వార్డు, చాట్రగడ్డలో 3, 8 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్డి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలి

**- అర్బన్ సిఐ మహమ్మద్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్**



**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అర్బన్ సిఐ మహమ్మద్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు కూడా సహకరిస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వ్యాపారస్తుల షాపులకు వచ్చే వినియోగదారులకు షాపుల యజమానులు గైడ్ చేస్తే కొంత వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఒక ఎఎస్సైని, ఐదుగురు కానిస్టేబుళ్ళను కేటాయించినట్లు చెప్పారు. వాహనదారులు రోడ్లపై ఎలాగపడితే అలాగ వాహనాలను పార్కింగ్ చేస్తే జరిమానాలు విధిస్తామన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ విధానంలో ఈ చలానాలు సాగుతున్నాయన్నారు. ట్రిపుల్ రైడర్ను పట్టణంలో తాము గమనించామని ట్రిపుల్ రైడర్ చేస్తే కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే వారి తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్ల విస్తరణ జరిగితే ట్రాఫిక్ సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందన్నారు. పట్టణ పౌరులు బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి, పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు.

# భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలతో ప్రచారం

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాత వార్త :** జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలను దారుణంగా మోసం చేస్తున్నారని పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీల పెంపు ఇలా ప్రతి విషయంలోను సగటు ప్రజలు దోపిడికి గురవుతున్నారని, పేద మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండే టమోట సైతం సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయని మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం అంగలకుదురు గ్రామంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మ్యానిపెస్టో ద్వారా వనగూరే ప్రయోజనాలను వివరిస్తూ జగనన్న పాలనలో ప్రజలకు న్యాయం జరగదని భవిష్యత్కు గ్యారెంటీనిచ్చే చంద్రన్న పాలన మాత్రమేనని ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ మినీ మ్యానిఫెస్టో ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మీ, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, సుబ్బయ్య, గణేష్యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, కనగాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి విజయ, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాలు ధరిద్దాం నేత కార్మికులకు ప్రోత్సాహనిద్దాం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ దయనందిత జీవితంలో ధరించే వస్త్రాల్లో చేనేత వస్త్రాలను కూడా ఉపయోగించడం అలవర్చుకోవడం ద్వారా చేనేత కార్మికులకు ప్రోత్సాహన్ని ఇచ్చిన వారమవుతామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ది.తెనాలి చేనేత సహకార సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రగడ కోటయ్య నగర్, సుల్తానాబాద్ ప్రాంతాల్లోని చేనేత కార్మికులు, అనుబంధ రంగ కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు చేనేత కార్మికులను ఎమ్మెల్యే శివకుమార్ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సత్కరించారు. చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ వినియోగిస్తూ చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘ ఛైర్మన్ విజయరాణి, పాలకవర్గ సభ్యులు సంఘ మేనేజర్ తోకల సత్యనారాయణ, ఎంపిటిసి కాజాభద్రావతి, జగ్గడిగుంటపాలెం సర్పంచ్ బాలాజీ, పార్టీ నాయకులు కొడాలి క్రాంతి, దోగిపర్తి రాజేష్, జొన్నాదుల గాంధీ, మన్నవ ప్రభాకర్, తాడిబోయిన రమేష్, కాకి దేవసహాయం, గోలి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్పందన కార్యక్రమానికి 6ఫిర్యాదులు

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాత వార్త :** స్ధానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఆరు అర్జీలు వచ్చినట్లు సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ తెలిపారు. వచ్చిన అర్జీల్లో రెవెన్యూ విభాగానికి 2, పోలీసు విభాగానికి 1, పురపాలక సంఘానికి 1, ఇరిగేషన్ విభాగానికి 1, ఆర్ అండ్ బి విభోనికి 1 అర్జీలు రాగా సత్వర పరిష్కార దిశగా ఆయా విభాగాలకు సమస్యలను తెలియజేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాల్లో మట్టి నమూనాల సేకరణ

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాత వార్త :** కేంద్ర ప్రభుత్వం దేశంలో మొత్తం 10 రాష్ట్రాల్లో చేపడుతున్న మట్టి నమూనాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని జగ్గడిగుంటపాలెం కేంద్రీయ విద్యాలయం, తెనాలి వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జగ్గడిగుంటపాలెం, చినరావూరు గ్రామాల్లోని పొలాల్లో మట్టి సేకరణ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించినట్లు ఎడిఎ ఎన్.ఉషారాణి పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయం నుండి కొంత మంది విద్యార్థులు వ్యవసాయశాఖ నుండి కొంత మంది సిబ్బంది గుంటూరు లాంఫారం స్కూల్ సిబ్బంది వ్యవసాయ క్షేత్రాల్లో మట్టి నమూనాలను సేకరించి మట్టిని కేంద్రీయ విద్యాలయంలో పరిశీలించి వచ్చిన ఫలితాన్ని రైతలుకు అందజేయడం జరుగుతుందని ఈ పరీక్ష ఫలితాల ద్వారా ఆధారంగా తగిన మోతాదులో రైతులు ఎరువుల వాడకాన్ని చేపట్టాలని ఉషారాణి తెలిపారు. రైతుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఓ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుందన్నారు.



# యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

: కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 9వతేదీన రాజుపాలెం మండలంలో జరగనున్న నేపథ్యంలో అందరూ ఐక్యంగా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం పట్టణంలో టిడిపి ముఖ్య నేతలు అన్ని కమిటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశానికి వచ్చే కార్యకర్తలకు అన్ని వసతులు సక్రమంగా ఉండేలా కమిటీల సభ్యులు చూడాలన్నారు. అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలను, అభిమానులను వేలాదిగా తరలించాలన్నారు. నారా లోకేష్‌కు కొండమోడులో పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇవ్వాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా పాదయాత్రను విజయవంతం చేద్దామని కన్నా పిలుపునిచ్చారు.

# 75 తాళ్ళూరు హైస్కూల్లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**పెదకూరపాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరులోని జెడ్పీహైస్కూల్లో సోమవారం మధ్యాహ్నం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. చేనేత రంగం మన దేశ సంపన్నమైన, వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా ఉందని వక్తలు పేర్కొన్నారు. తర్వాత వ్యాసరచన, డిబేట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, పిసి ఛైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు మూసాపురంలో ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ



**పెదకూరపాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూసాపురం గ్రామంలో 8వ వార్డు ఉప ఎన్నికలు నిమిత్తం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. స్క్రూటీని పరిశీలన 11వతేదీ ఉదయం 8 గంటలకు జరుగుతుందన్నారు. 12వతేదీ తిరస్కరణ, అభ్యర్థుల ఉపసంహరణ 14వతేదీన జరుగునని, 19న పోలింగ్ ప్రక్రియ జరుగునని ఆయన అన్నారు.

# సమాజ సేవలో రోటరీ సభ్యులు భాగస్వాములు కావాలి

: పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ శివన్నారాయణ

**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ సత్తెనపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజ్ నందు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ పోస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.శివన్నారాయణ ముందుగా నూతన అధ్యక్షులుగా మాతంగి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా సరికొండ రమాదేవి, కోశాధికారిగా వనమా నాగేశ్వరరావుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడానికి రోటరీ చక్కని వేదిక అని, సమాజంలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడం, ప్రజల ఆరోగ్య సమస్యల కోసం మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయడం, రోటరీ ఇంటర్నేషనల సూచించినట్లుగా నెలవారీ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించడం జరిగింది. రోటరీ అసిస్టెంట్ గరవ్నర్ బాపతు శ్రీనివాసరెడ్డి నూతన సభ్యులుగా చేరిన యేరువ అంజిరెడ్డి, ఇందూరి వెంకటేశ్వరరెడ్డిల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీక్లబ్ జోనల్ ఛైర్మన్ బెల్లంకొండ నాగసాయిప్రసాద్ మాట్లాడుతూ సమాజసేవలో రోటరీసభ్యులు భాగస్వాములై అందరికీ సహకారం అందించాలని కోరారు. ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు సహకారంతో ఐదు మంది పేదవారికి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చందోలు వెంకట మల్లికార్జునరావు, పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారాయణ, దోగిపర్తి వెంకట సత్యనారాయణ, పాయసం మహేష్‌బాబు, సాయి రమేష్, తుమ్మల వెంకటేష్, షేక్.మాబు, సుభాని, గౌస్, మాతంగి రాహుల్‌గౌతమ్, శ్రీధర్‌బాబు, ఉపాధ్యాయ మిత్రులు జాషువా, ప్రసాదరాజు, రమేష్, శివారెడ్డి, శ్రీనివాసరావు, బావనారుషి, బెల్లంకొండ రమేష్, తురకా రాజు, దిలీప్, డ్యాని, నరసింహప్రసాద్, గ్రహీతలు పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవాల ముగింపు




**పెదకూరపాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 5వ సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మున్ని మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి బాలింతలకు వివరించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో ప్రాముఖ్యమని, వ్యాధి నిరోధక శక్తికి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం అన్నారు. డబ్బా పాలను బిడ్డకు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గద్దర్‌కు ఘన నివాళి

**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ప్రజా గాయకుడు కీర్తిశేషులు కామ్రేడ్ గద్దర్ అకాల మరణానికి చింతిస్తూ సత్తెనపల్లి పట్టణంలో సోమవారం నియోజకవర్గ మహానాడు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాల మహానాడు కూచిపూడి జాన్‌బాబు, నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం తదితరులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

**పెదకూరపాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గత కొంతకాలంగా మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పెదకూరపాడు ఉమ్మడి క్రైస్తవ సంఘాల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో వందలాది చర్చిలను, వేలాది ఇళ్ళను ధ్వంసం చేశారని, 127 మందిని చంపారని, మూడు నెలలకు పైగా ఆ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై ఆరు వేలకు పైగా కేసులు నమోదయ్యాయన్నారు. ఇంత భయంకర పరిస్థితులు ఆ రాష్ట్రంలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు కేవలం ఏడుగురిని మాత్రమే అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రసాదరావు, ఎస్.రాజేంద్రకుమార్, జి.నరేష్‌కుమార్, ప్రకాష్, ఆర్.మత్తయ్య, జాన్‌వెస్లీ, పెదమక్కెన, లగడపాడు గ్రామ క్రైస్తవులు పాల్గొన్నారు. ముందుగా పెదకూరపాడు అంబేద్కర్ నగర్ నుంచి తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.



# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**రొంపిచర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆగస్టు 9న విజయవాడలో క్విట్ ఇండియా డే సందర్భంగా శ్రామిక మహాగర్జన సభ జరుగుతుందని సిపిఐ నాయకులు కాసా రాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఏఐటియుసి పల్నాడు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ఆనంద్‌సాయి, మహేష్, శ్రీధర్, గోవిందరెడ్డి, మహానందరెడ్డి, రాఘవరెడ్డి, గౌస్, నర్సిరెడ్డి, సూరి తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక, వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. ఇందుకు వ్యతిరేకంగా ఆగస్టు 9న విజయవాడలో మహాగర్జన సభ జరుగుతుందన్నారు. ఈ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ ర్యాలీ వినుకొండ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, మల్లమ్మసెంటర్, ఆర్డీవో కార్యాలయం, 60 అడుగులరోడ్డు తదితర ప్రాంతాలలో సాగింది.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఇంద్ర ధనస్సు కార్యక్రమం ప్రారంభం



**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల అగ్రహారం గ్రామం నందు ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు. వ్యాక్సినేషన్ అందనటువంటి గర్భిణీ స్త్రీలు, ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించి తక్షణమే వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఈ నెల 7వతేదీ నుండి 12వతేదీ వరకు ఇంద్రధనస్సు పేరుతో ప్రభుత్వం ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అర్హత కలిగినవారికి టీకాలను అందించాలని సూచించారు. నూరుశాతం వ్యాక్సినేషన్ లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జి.శోభారాణి, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ మమత, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం సేవలు అభినందనీయం

: ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగే అనేక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని సీతారామస్వామి వారి దేవస్థానంలో పెనుగొండ వెంకటేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం 55 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రూ.3 వేల చొప్పున స్కాలర్‌షిప్‌ను అందజేయడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో తను భాగస్వామి కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. గతంలోనూ అనేక కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం నిర్వహించి ఎంతో మంది పేదలకు అండగా నిలవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సంఘంతో పాటు పెనుగొండ వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు ఈ సేవా కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలను అవసరమైన సమయంలో అందిస్తూ రావడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండే కాక అంతకముందు వైద్య వృత్తిలో ఉన్న సమయంలోనూ ఆర్యవైశ్యులు నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సహకారం, ప్రోత్సాహం అందిస్తున్నానని తెలియజేశారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్రను వివరించారు. కార్యక్రమంలో ప్రముఖులు నాగసరపు సుబ్బరాయగుప్తా, పెనుగొండ వెంకటేశ్వరరావు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, ఊరా భాస్కరరావు, నిడమనూరి సురేంద్ర, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పల్నాడులో యువగళానికి అన్నివర్గాల నుండి మంచి స్పందన

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో యువగళం పాదయాత్ర బ్రహ్మాండంగా సాగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడిలో సోమవారం జరిగిన పాదయాత్రలో ఆయనతో పాటు నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాజీమంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని గ్రామ గ్రామంలో యువనేత నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. పాదయాత్రను విజయవంతం చేస్తున్న అన్నివర్గాల ప్రజలకు ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుతో పాటు ప్రజల భవిష్యత్తును నారా లోకేష్ స్పష్టంగా అందించేందుకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభమైన నాటి నుండి నారా లోకేష్‌కు జన నీరాజనాలు అందుతున్నాయన్నారు. అధికారపార్టీ పోలీస్ వ్యవస్థను అడ్డు పెట్టుకొని అడుగడుగునా పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్నప్పటికీ ప్రజలు వాటిని తిప్పికొట్టి యువగళం జయప్రదం చేస్తున్నారని జి.వి.ఆంజనేయులు ఈ సందర్భంగా తెలియజేశారు.



# కేంద్రంలో ఓబిసి ప్రత్యేక మంత్రిత్వశాఖ సాధనకై ధర్నా

**నకరికల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కేంద్రంలో ఓబిసి ప్రత్యేక మంత్రిత్వశాఖ సాధనకై ఈ నెల 9న గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరుగుతుందని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గుంటూరు కలెక్టరేట్‌తో పాటు పల్నాడు కలెక్టరేట్ వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బిసి కుల సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. 52 శాతం జనాభా కలిగిన ఓబిసిల సంక్షేమం పట్ల కేంద్రం వివక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. దేశంలో జంతువులకు సైతం ప్రత్యేకమైన మంత్రిత్వశాఖ ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ ఓబిసి అయినప్పటికీ బిసిల వికాసానికి, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జాతీయ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని ఓబిసిలకు వర్తింపజేయాలన్నారు. ఈ నెల 9న గుంటూరులో జరిగే ఓబిసిల ధర్నాకు పెద్ద ఎత్తున బిసి కులాలు హాజరు కావాలని ఈ సందర్భంగా వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవళ్ళ వెంకటేశ్వరరావు, బొందిలి శ్రీనివాససింగ్, బత్తుల వెంకటేష్, మనోజ్‌కుమార్, ఎస్.కె.బాజీ, సంతోష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీల సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరులో బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు నరసరావుపేట ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ, షేక్.అడ్రూఫ్, ఆర్కే యాదవ్, సాంబశివరావు, కొండా, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలకు కేవలం జనసేన పార్టీతోనే మేలు జరుగుతుందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ బలహీన వర్గాల వారికి అండగా నిలిచారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జనసేన అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ కోరారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మణిపూర్ మృతులకు నివాళి

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో మణిపూర్ మృతులకు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాలకు చెందిన బాప్టిస్ట్ సంఘాల నాయకులు, సంఘ కాపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అల్లర్లు తీవ్రమైనవని తెలిపారు. అడవుల నుండి ఆదివాసియులను పారద్రోలి అక్కడి సహజ సంపదలను కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు బిజెపి కుట్ర చేసిందన్నారు. క్రైస్తవ మతాన్ని మణిపూర్‌లో పూర్తిగా నిరోధించాలనే ఉద్దేశంతో అల్లర్లకు పాల్పడటం జరిగిందన్నారు. క్రైస్తవ సోదరులు సంఘటితమై బిజెపిని పారద్రోలాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్ సుధాకర్‌తో పాటు అబ్రహం, ఆశీర్వాదం, అనీల్, ఆదం, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా స్వార్ధ రాజకీయాలకు యువత బలికావద్దు

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**వినుకొండ,ఆగస్టు7,ప్రభాతవార్త:** చంద్రబాబు,లోకేష్ స్వార్ధ రాజకీయాలకు యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సోమవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పేరిట అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసేలా కేసులు పెట్టించుకున్నవారికే పదవులు ఇస్తామని చెప్పటం సిగ్గుచేటన్నారు. మంత్రిగా రూ. 2400 కోట్లు నిధులు వినుకొండకు ఇచ్చామని పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. లోకేష్ వినుకొండలో చేసిన అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నించారు. తనపై చేసిన భూ కబ్జా ఆరోపణలు రుజువు చేయాలన్నారు. సంగం డెయిరీ అక్రమాలు లోకేష్‌కు తెలీదా అన్నారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ, ఆయన కుటుంబసభ్యులు, బినామీలు వినుకొండలో చేసిన వందల ఎకరాల భూ దోపిడిపై విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. ఎన్ఎస్‌పి కాలువ ఆక్రమించి అక్రమంగా గెస్ట్‌హౌస్ నిర్మించారని ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్ పట్ల ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండాలన్నారు సమావేశంలో పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

# సుందరయ్య కాలనీ వాసులకు పట్టాలు పంపిణీ చేయాలి



**వినుకొండ,ఆగస్టు7,ప్రభాతవార్త:** వెల్లటూరు రోడ్డులోని సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పట్టాలు పంపిణీ చేయాలని సీపీఎం నాయకులు గోపాలరావు, బొంకూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల తహాశీల్ధార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. 20 ఏళ్ళుగా 250 కుటుంబాలు నివాసం ఉంటున్నా ప్రభుత్వం సదుపాయాలు కల్పించలేదన్నారు. వీధి లైట్లు లేక రాత్రుళ్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సుందరయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు స్వర్ణకారుల వినతి



**వినుకొండ,ఆగస్టు7,ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో నియోజకవర్గ స్వర్ణకారుల ప్రధాన కార్యదర్శి గోల్డ్ కరిముల్లా నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పిల్లలకు ఉన్నత విద్య, కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేసి ఆదుకోవాలని విన్నవించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక సమస్యలను తప్పక పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వెల్లటూరులో ఉచిత వైద్య శిబిరం



**బొల్లాపల్లి,ఆగస్టు7,ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యలో మండలంలోని వెల్లటూరు గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు అన్నా మణికంఠ సురేష్, మృదుల నేతృత్వంలో వ్యాది నిర్ధారణ పరీక్షలు బిపి, షుగర్, తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న వీరయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, గజవల్లి నాగపవన్, మండవ వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



**వినుకొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త:** పట్టణంలోని కుమ్మరిబజారు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపివో అనురాధ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ, తల్లిపాల వారోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కౌన్సిలర్ షకీలా దస్తగిరి హాజరయ్యారు. గత ప్రభుత్వాల కంటే అధికంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం పంపిణీ చేస్తున్నారని చెప్పారు. పుట్టబోయే బిడ్డలకు పౌష్టికాహారం ఎంతో బలం అని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో యూటిఎఫ్ సభ్యత్వ నమోదు



**దాచేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలలో యూటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం యుటిఎఫ్ నేతలు నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి వట్టెపు.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం యూటిఎఫ్ అని కావున అందరూ యూటిఎఫ్ సంఘాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యాక్రమంలో యూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్‌కుమార్ కోశాధికారి వి.వెంకట్రావ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.మస్తాన్‌వలి, గుండా శ్రీనివాసరావు, పప్పుల రాజారావు, నాగూల్‌మీరా, కొండలరావు, వెంకటేశ్వరరావులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలకు కారణమైన మద్యం, మత్తు పదార్ధాలను అరికట్టాలి



**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చిన్నారుల నుండి వృద్ధుల వరకు జరుగుతున్న అత్యాచారాలకు కారణమైన మద్యం, మత్తు పదార్థాలను, అసభ్యకర సీరియల్స్‌ను, అశ్లీల చిత్రాలను అరికట్టాలని మహిళా సంసఘం రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్థానిక తాలూకా సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గద్దే ఉమశ్రీ అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. మణిపూర్‌లో జరిగిన ఘటన ఇందుకు పరాకాష్ట అని తెలిపారు. అత్యాచారాలకు పాల్పడే వారికి సరైన శిక్షలు పడటం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసకుమారి, రజిని, జ్యోతి, అయేషా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారి సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఓటరు నమోదుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫారం-6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు ఐడీలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరించుకోవాలని, మరణించిన, డబల్ ఎంట్రీలు ఉన్నా ఫారం-7 ద్వారా ఓటరు జాబితా నుండి తొలగించాలని తెలియజేశారు. ఓటరు నమోదులో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఓటరు జాబితా తయారీలో బిఎల్‌ఓలు రిజిష్టర్ నిర్వహించుకోవాలని, పారదర్శకంగా జాబితాను తయారు చేయాలని, ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# 'భోళాశంకర్' నుంచి 'తీనుమారు'



మెగాస్టార్ తాజా చిత్రం భోళాశంకర్. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆగస్టు 11న ఈచిత్రం థియేటర్ల లో విడుదల కానుంది.. ప్రమోషన్స్ దూకుడుగా సాగుతున్నాయి.. తాజాగా సోమవారం ఈచిత్రం నుంచి తీను మారు సాంగ్‌ను విడుదల చేశారు.. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఈపాటను గ్రాండ్ కార్నివాల్ ఎనర్జిటిక్ నెంబర్‌గా స్కోర్‌చేశారు. రాహుల్ సిప్లిగంజ్ వాయిస్ మెస్మరైజ్ చేసింది.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. ఈపాటలో మెగా స్టార్ ఎనర్జిటిక్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ కనుల పండువగా ఉన్నాయి. ఫ్రూట్‌తో చేసిన సిగ్నేచర్ స్టెప్ అవుట్‌స్టాండింగ్‌గా ఉంది.. ఈ పాటలో కీర్తిసురేష్ కూడ మెగాఎనర్జీని మ్యాచ్ చేశారు. చిత్ర తారాగణం అంతా కన్పించిన ఈపాట బిగ్ స్క్రీన్‌పై చూడటానికి మెగాట్రీట్‌లా ఉండబోతోంది. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ఈనెల 9న 'ఖుషి' ట్రైలర్



విజయ్ దేవరకొండ, సమంత హీరో హీరో యిన్లుగా నటిస్తున్న చిత్రం ఖుషి. పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ మూవీ ని దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఖుషి సినిమా షూటింగ్ పూర్తయింది.. సెప్టెంబర్ 1న ఈచిత్రం రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.. ఈ నేపథ్యంలో సినిమా ట్రైలర్‌ను ఈనెల 9న విడుదల చేస్తున్నారు. ఇప్పటి దాకా ఖుషి నుంచి రిలీజ్ చేసిన లిరికల్ పాటలకు సూపర్బ్ స్పందన వచ్చింది. ట్రైలర్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. సెప్టెంబర్ 1న ఈసినిమాను తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈసినిమాను విడుదలచేస్తున్నారు.

# 'వృషభ' టీంలో భాగస్వామిగా హాలీవుడ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, రోషన్ మేక, శనయ కపూర్, జహ్రా ఖాన్‌లతో పాన్ ఇండియా వైడ్‌గా చేస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'వృషభ'. ఈ ప్రాజెక్టులోకి హాలీవుడ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నిక్‌తుర్లో భాగస్వామి అయ్యారు. మూన్‌లైట్ (2016), థ్రీ బిల్‌బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరి (2017) వంటి ఎన్నో హాలీవుడ్ చిత్రాలు నిక్ తుర్లో నిర్మించారు. సహ నిర్మాతగా వ్యవహరించారు. వృషభ టీంలోకి నిక్ తుర్లో రావటంతో ఈ సినిమా హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కబోతోంది. ఈచిత్రానికి సంబంధించి వీడియోను రిలీజ్ చేశారు.. ఇందులో సినిమాలోని సెట్స్, ఎంత భారీగా తెరకెక్కించబోతున్నారనే విషయాన్ని చూపించారు. హాలీవుడ్ స్టైల్‌ను ఫాలో అవుతూ తీస్తున్న మొదటి సినిమాగా ఈచిత్రం రికార్డులకు ఎక్కింది. ఈసందర్భంగా నిక్ తుర్లో



మాట్లాడారు.. వృషభ అనేది నా మొదటి ఇండియన్ మూవీ అని అన్నారు. ఈసినిమాలో నేను భాగస్వామిని కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హాలీవుడ్ కాకుండా ఇతర దేశాల్లో నేను పనిచేస్తున్న మొదటి సినిమా అన్నారు. అలానే నేను ఫస్ట్‌టైం ఓ బహుభాషా సినిమాకు పనిచేస్తున్నానని అన్నారు. నేను ప్రతి సినిమాను మొదటి సినిమాలానే ఫీల్ అవుతానని చెప్పారు.. ప్రతి సినిమా నుంచి ఏదో ఒకటి కొత్తవిషయాన్ని నేర్చుకుంటూ ఉంటానని అన్నారు. వృషభ సైతం అలాంటి ఓ అందమైన ప్రయాణం అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత విశాల్ గుర్నాని మాట్లాడుతూ, తండ్రీ కొడుకుల మధ్య వచ్చే హై ఆక్టేన్ ఎమోషన్ డ్రామాగా రాబోతోందన్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స , ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. నంది కిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లోనూ రిలీజ్ చేయబోతున్నారు.

# ఈనెలలోనే రాబోతున్న 'మృగం'

షోర్ ఎస్ ఫ్రేమ్స్ పతాకంపై ఆది పినిశెట్టి, పద్మప్రియ జంటగా సామి దర్శకత్వంలో కార్తీక్ జై నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రం మృగం. తమిళంలో మిరుగం పేరుతో రిలీజై హిట్టయిన ఈసినిమా ఇపుడు తెలుగులోకి మృగం పేరుతో రీరిలీజ్‌కు సిద్ధమైంది.. ఇది ఒక యాక్షన్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ .. ఈచిత్రానికి సామి దర్శ కత్వం వహించారు.. సంగీత దర్శకుడు నటేష్ మురళి స్వరాలు అందించారు. ఒక గ్రామంలో అచ్చోసిన ఆంబోతులా తిరుగుతూ ఎవరికీ లొంగ కుండా కన్పించిన ప్రతి అమ్మాయినీ అనుభవిస్తూ తిరిగే మొరటు యువకుని పాత్రలో హీరో ఆది నటించారు. అదే సమయంలో ఎవరికీ భయపడ కుండా మగ రాయుడిలా పెరిగిన పద్మప్రియ ఆ మొరటు యువకునిడి ఎదిరించటంలోకానీ, అతనితో పోటీపడటంలోగానీ, తనను తానే సాటి అనే విధంగా సినిమా అద్భుతంగా ఉంటుంది.. ఈచిత్రం ఈనెల 18న విడు దలకు సిద్ధమైంది.. ఈచిత్రం కాపీరైట్ హక్కుదారులు బి.గోపాల్.. నిర్మాత కార్తిక్ జై.



# 'వాల్తేరు వీరయ్య'కు మించి హిట్ అవుతుంది: చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'.. స్టైలిష్‌మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంలో తమన్నా భాటియా, కీర్తి సురేష్ , సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈచిత్రతాన్ని భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానున్న నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది..మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఎమ్ రత్నం, దర్శకుడు గోపీచంద్ మలినేని, బాబీ, వంశీ పైడిపల్లి, సంపత్ నంది, బుచ్చిబాబు సాన తదితరులు పాల్గొన్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అమ్మ ప్రేమ ఏనాటికి పాతది కాదని, అలాగే అభిమానులు చూపించినప్రేమ కేరింతలుఎపుడూ విన్నా ఫ్రెష్‌గా ఉంటాయన్నారు.. ఎపుడు చెవిన పడ్డా హృదయాన్ని కదలిస్తుందన్నారు. భగవంతులు నాకు ఇలాంటి జన్మ నిచ్చినందుకు సర్వదా కృతజ్ఞుడినై ఉంటానని అన్నారు. అభిమానులు గర్వపడేలా ఉండాలని, అభిమానుల కోసం నా వ్యక్తిత్వాన్ని, నడవడికను మార్చుకుంటూ వచ్చానని అన్నారు. ఇంతమందికి స్ఫూర్తిదాయకంగా ఉన్న నేను ఆచితూచి అడుగులు వేయాలని ఎప్పటికపుడు నేర్చుకుంటూ మా అన్నయ్య అని మీరంతా గర్వంగా చెప్పుకునేలా ఈస్థాయికి వచ్చానని అన్నారు. ఖైదీనెంబ 150తో నాకు నచ్చితేనే చేస్తాను. నాకు నచ్చితేనే చూస్తాను..అనే డైలాగ్ ఉందని, భోళాశంకర్ నాకు నచ్చింది కాబట్టి చేశానని అన్నారు. నాకు నచ్చింది కాబట్టే చూశానని అన్నారు. అంతగా నచ్చిన సినిమా మీ అందరిచేత మార్కులు వేయించుకుంటుందనే ధైర్యంతోనే ఆగస్టు 11న సినిమా మీ ముందుకు రాబోతోందని అన్నారు. మంచి కంటెంట్ ఉన్నపుడు రీమేక్ చేయటంలో తప్పు లేదన్నారు.. వేదాళం మంచిసినిమా అన్నారు. అలాంటి కంటెంట్ ప్రేక్షకులను చూపించాలనే ఉద్దేశ్యంతోనే భోళాశంకర్ చేసినట్టు తెలిపారు. షూటింగ్ చాలా ఉత్సాహంగా జరిగింద న్నారు. ఈసినిమా ఆల్‌రెడీ మా మనసుల్లో సూపర్‌హిట్ అయి పోయిందనే ఫీలింగ్ వచ్చేసిందన్నారు. మెహర్ రమేష్ దర్శకుడిగా మాత్రం తన స్వయంకృషితోనే ఎదగాలని కష్టపడ్డాడని అన్నారు. మొన్న బ్రో వేడుకలు పవన్‌కల్యాణ్ చెప్పినట్టు ఇండస్ట్రీ అనేది ఒకరిసొత్తు కాదని అన్నారు. ఇది అందరికీ అని అన్నారు. ప్రతిభను ప్రోత్సహించటానికి మా వంతు ప్రయత్నం చేస్తామ న్నారు. ప్రతిభను ప్రోత్సహించటం నా బాధ్యత అని అన్నారు. కొత్తరక్తం వస్తేనే కొత్త రక్తం వస్తుందన్నారు. ఇండస్ట్రీ అక్షయ పాత్ర వంటిదన్నారు. ఎంతమంది వచ్చినా సరే అన్నం పెడుతుందని చెప్పారు. ఈ ఇండస్ట్రీ నన్ను ఆదరించి ప్రోత్స హించిందనే కంటే నన్ను ప్రోత్సహించి భుజానకెత్తుకుంది ప్రేక్షకులు ఇది సత్యం అన్నారు. సినిమా విషయానికొస్తే ఇందులో తమన్నా మాస్ కామెడీ పాత్రచేసిందన్నారు. తన పాత్ర చాలా బాగుంటుందన్నారు. కీర్తి సురేష్ మహానటి అన్నారు. మా ఇంట్లో బిడ్డలా అన్పిసుతనందన్నారు. మహతి స్వరసాగర్ అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. నిర్మాత అనిల్ సుంకర గారి తండ్రి రామ్‌బ్రహ్మం సుంకర, ఆయన పేరు వేస్తే ఆయన ఆశీస్సులు ఉన్నట్టే అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఈచిత్రం తప్పకుండా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం వాల్తేరు వీరయ్య కు మించిన హిట్ అవుతుందని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అల్లు అరవింద్, దర్శకుడు మెహర్ రమేష్, నిర్మాత అనిల్ సుంకర, కీర్తి సురేష్,సుశాంత్, దర్శకుడు బాబీ, గోపీచంద్ మలినేని, వంశీ పైడిపల్లి, బుచ్చిబాబు సాన, దర్శకుడు సంపత్ నంది, నిర్మాత విశ్వప్రసాద్, ఎమ్ రత్నం, శ్రీముఖి, హైపర్ ఆది,రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ ప్రసంగించారు.




# భట్టివిక్రమార్కచే 'సంహారం' టీజర్

శ్రీరాముల నాగరత్నం సమర్పణలో శ్రీరత్న మేఘన క్రియేషన్స్ ఆదిత్య శశాంక్, కవితమహాతో హీరో ,హీరోయిన్లుగా , సాకేత్ సాయిరాం, స్నేహ శర్మ, రాథోడ్, రామ్ కుర్ణవల్లి, రామకృష్ణ, కోటయ్య నటీనటులుగా నటిస్తున్నారు.. సంహారం చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం టీజర్‌ను సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ, సమాజం లో మహిళల పాత్ర వారి స్థితిగతులు గురించి దర్శకుడు ధర్మ ఈచిత్రంలో చక్కగా చిత్రీకరణ చేశారన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధిం చాలని కోరుకుంటున్నానని అన్నారు.





# 'జవాన్'లో మరోసారి లుంగీ డ్యాన్స్

బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్‌కు లుంగీతో ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది.. గతంలో ఆయన హీరోగా నటించిన చెన్నై ఎక్స్‌ప్రెస్ చిత్రంలో లుంగీ డాన్స్ సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు.. అపుడే కాదు రీసెంట్‌గా జవాన్ సినిమాలో దుమ్ము రేపేలా .సాంగ్‌లోనూ లుంగీతో షారూఖ్‌కి ఉన్న అనుబంధం మరోసారి తేటతెల్లమైంది.. ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా పాటకు తగ్గట్టే నిజంగా టాప్‌లో ఉండి దుమ్ము దులుపుతోంది.. యాదృచ్ఛికంగానే జరిగినా లుంగీ కట్టుకుని డాన్స్ చేయటం అనేది షారూఖ్‌కి లక్ అనే చెప్పాలి. ఆయన పవర్‌తో పాటు లుంగీ లుక్ కూడ తోడైందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కేవలం ఆయన మాత్రమే కాదు. వెనుక ఉండే వెయ్యి మందికి పైగా బ్యాగ్రౌండ్ డ్యాన్సర్లు సైతం లుంగీ



కట్టుకుని డ్యాన్స్ చేయటం వల్ల పాటకు ఓ ప్రత్యేకమైన స్టైల్ క్రియేట్ అయ్యింది..మరో అనుకోకుండా కలిసి వచ్చిన మరో విషయం ఏంటంటే.. ఇందులోప్రియమణి కూడ ఉండటం .. చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో ఆమె షారూఖ్‌తో కలిసి లుంగీ డాన్స్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు మరోసారి ఆమె కింగ్‌ఖాన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది.. పాజిటివ్ ఎనర్జీతో ఈ పాట షారూఖ్‌కి మ్యూజిక్‌పై ఉన్న కనెక్షన్‌ను ఎలివేట్ చేస్తోంది. ఈపాటకు 24 గంటల్లోనే 46 మిలియన్ వ్యూస్ రావటం టాక్ ఆఫ్‌ది ఇండ్రస్టీగా మారింది.. జవాన్ చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానంర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈసినిమాకు సహనిర్మాత. సెప్టెంబర్ 7న జవాన్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళభాషల్లో రిలీజ్ కానుంది.

# 'కథా కేళి'తో సతీష్‌వేగేశ్న కొత్త ప్రయత్నం

చింతా గోపాలకృష్ణారెడ్డి సమర్పణలో శతమానం భవతి ఆర్ట్స్ బ్యానర్‌పై సతీష్ వేగేశ్న దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం కథా కేళి..తాజాగా ఈచిత్రం టీజర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. మూవీ లోగోను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. టీజర్‌ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడారు.. వినాయక్, హరీష్‌శంకర్ సతీష్ వేగేశ్న చాలా మంది మా గుడిలో ఉన్నపుడు శతమానం భవతి కథ గురించి మాట్లాడుతూ, టైటిల్ గురించి అడిగినపుడు వినాయక్, హరీష్ చాలా బావుందన్నారని, ఆ శతమానం భవతి సినిమా మా బ్యానర్‌లో జాతీయ అవార్డు గెలుచుకుందన్నారు. ఇపుడదే పేరుతో



సతీష్ బ్యానర్ పెట్టటం చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా పాజిటివ్‌గా అన్పించిందన్నారు. సతీష్ సహా అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. కొత్త, పాత నటీనటులు, సాంకేతిక నిపుణులతో సతీష్ చేసిన ప్రయత్నం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కథా కేళి టీజర్‌ను చూస్తుంటే సతీష్ కొత్త ప్రయత్నం చేసినట్టు అన్పించిందన్నారు. సినిమా విజయం సాధించి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ, ఈ బ్యానర్‌కు నా సపోర్ట్, కోఆర్డినేషన్ ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు చింతా గోపాల కృష్ణారెడ్డి, చిత్ర దర్శకుడు సతీష్ వేగేశ్న, సంగీత దర్శకుడు ఎస్‌కె బాలచంద్రన్, సినిమాటోగ్రాఫర్ దాము నర్రావుల, పూజితా పొన్నాడ, అజయ్, నందిని, నటుడు యశ్విన్, దినేష్ తేజ్, బాలాదిత్య తదితరులు మాట్లాడారు.

# 'ధీమహి' ఫస్ట్‌లుక్

కెప్టెన్ కుజ్ ఫిలిమ్స్ పాతకంపై 7.11 పిఎం చిత్రం ఫేం సాహస్ పగడాల హీరోగా నటించిన సినిమా ధీమహి.. విరాజ్ కపూర్, సాహస్ పగడాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాహస్ పగడాల , నవీన్ కంటె దర్శకులు.. ఇందులో నిఖిత చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది.. షారోన్ రవి సంగీతం అందిస్తున్నారు. షూటింగ్, నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్‌కాపీతో విడుదలకు సిద్ధమైంది. చిత్రం మొదటి పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం యూనిట్ మాట్లాడింది.. ఈచిత్రం చాలా కొత్తగా ఉంటుందని తెలిపారు. సాహస్ పగడాల ఈచిత్రంలో నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తు న్నారు. ఇది ఒక థ్రిల్లర్ చిత్రం. త్వరలోనే పాటలను ట్రైలర్, చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ వివరించారు.



# నలభై యేళ్లుగా కాంగ్రెస్‌కు అర్థంకాని పంచాయతీరాజ్ వ్యవస్థ: ప్రధాని మోడీ



**ఫరీదాబాద్, ఆగస్టు 7:** గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంత ముఖ్యమో కాంగ్రెస్ పార్టీ తెలుసుకో లేకపోయిందని ప్రధాని మోడీ విమర్శించారు. రెండు రోజుల పాటు జరగనున్న బిజెపి విడియో కాన్ఫరెన్‌సను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంతో ముఖ్యమని మోడీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు దశాబ్దాల్లో కాంగ్రెస్‌కు ఈ విషయం అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎలాంటి ప్రయ త్నాలు జరగలేదని ఆరోపించారు. జిల్లా పంచాయతీ వ్యవస్థను కూడా కాంగ్రెస్ పట్టించుకోకుండా గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం భారత్ లక్ష్యాలను,‘ అమృత్ కాల్’ తీర్మానాలను నెలవేర్చడానికి దేశం ఐక్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ అమృత్‌కాల్‌లోని 25 యేళ్ల ప్రయాణంలో గత దశబ్దాల అనుభవాలను గుర్తుచేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి పథంలో టియర్-2, టియర్-3 నగరాలతో పాటు గ్రామాలు కూడా ఉన్నాయన్నారు. ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో హరియానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు ఒపి ధన్‌ఖడ్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో కొన్ని చోట్ల ఇప్పటికీ ఉద్రిక్తతే: జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** చైనాతో గత మూడేళ్లుగా నిరంతరం చర్చలు జరిపి వాస్తవాధీన రేఖ వెంబడి చాలా చోట్ల పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకు రావడంతో పురోగతి సాధించామని భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. కానీ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, వీటి పరిష్కారానికి కూడా ముమ్మకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. తూర్పు లద్దాఖ్ లో 2020లో ‘గల్వాన్ ఘర్షణ’ కారణంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చైనాతో సరిహద్దు వివాదం విష యంలో ప్రభుత్వం వైఖరిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రమంత్రి జైశంకర్ ఖండించారు. ‘ ఈ వివాదంలో సంక్లిష్ట తలు ఉన్నాయని, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనేందుకు ఇరుపక్షాలు పనిచేస్తున్నాయని మీడియాతో చెప్పారు.‘ చైనాతో సరిహద్దు వివాదం విషయంలో భారత్ ఏమీ చేయలేదని, చర్చలు విజయవంతం కావన్న విమర్శలు వినిపించాయి. కానీ మూడేళ్లలో కొన్ని చోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ కూడా పురోగతి సాధిస్తున్నాం’ అని జైశంకర్ తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ, బలగాలను త్వరితగతిన మోహరించేందుకు, చైనా కదలికలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి ఇప్పుడు అవకాశాలు మెరుగుపడ్డాయని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడంతో అక్కడ సాయుధ బలగాలతోపాటు ప్రజారవాణ కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మరోవైపు బంగ్లాదేశ్,నేపాల్, భూటాన్‌లతో అనుసంధానతను పెంచుతున్నట్లు తెలిపారు. భూటాన్-అస్సోంల మధ్య రైలు సేవల కోసం చర్చలు జరుపుతున్నట్లు జైశంకర్ చెప్పారు.

# 50యేళ్లలో చంద్రుడిపైకి తొలి ల్యాండర్.. ఖాళీ కానున్న రష్యా గ్రామం!

**మాస్కో, జులై 7:** దాదాపు 50 యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మళ్లీ ల్యాండర్‌ను పంపించేందుకు రష్యా సిద్ధమైంది. ఆగస్టు 11న ఆ దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్ ఈ ప్రయోగం చేపట్టనుంది. అయితే ఇందుకోసం రష్యా ఓ గ్రామాన్ని ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలోని వోస్తోక్నీ కాస్మోడ్రోమ్ ప్రాంతంలో ఈప్రయోగం జరగనుంది. సొయుజ్-2 ఫ్రిగట్ బూస్టర్‌ను మోసుకుని లూనా-25 నింగిలోకి దూసుకెళ్లనుంది.

అయితే ఈప్రయోగంలో రాకెట్ బూస్టర్లు, ల్యాండర్ నుంచి విడిపోయిన తర్వాత అవి భూమిపైకి పడనున్నాయి. ఇవి ఉమల్గా, ఉస్మాఖ్, లేపికన్, తస్తాఖ్, సగ్నార్ నదులు, బుకేయా నదిలోని ఫెర్రీ క్రాసింగ్ ప్రాంతాల్లో పడే అవకాశా లున్నట్లు అంచనా వేశారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రయోగ వేదికకు ఆగ్నేయం వైపునున్న షక్తిన్‌స్కి గ్రామంలో ప్రజలను ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆగస్టు 11వ తేదీ తెల్లవారుజామునే ఆ ప్రాంత ప్రజలను ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. 1976 తర్వాత



రష్యా చేపడుతున్న తొలి లూనార్ ప్రయోగం ఇది. తొలిసారి జాబిల్లిపై దక్షిణ ధ్రువంలో దీన్ని ల్యాండ్ చేసేలా రూపొం దించారు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ టెక్నాలజీస్ అభివృద్ధి, జాబిల్లి ఉపరితలంపై పరిశోధనలు, అక్కడి వనరుల జాడను గుర్తించేందుకు ఈ ప్రయోగం చేపడుతున్నట్లు రోస్‌కాస్మోస్ వెల్లడించింది. లూనా-25 కేవలం ల్యాండర్ మిషన్ మాత్రమే. కేవలం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్తోంది. ఇందులో చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసర మయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు ఇతర శాస్త్రీయ పరికరాలను దీంతోపాటు పంపించనున్నారు. ఇది సురక్షితంగా చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయితే యేడాది పాటు అక్కడ విధులు నిర్వర్తించనుంది.

# నూహ్ అల్లర్ల కేసు.. రోహింగ్యాల అరెస్టు..కర్ఫ్యూ సడలింపు



**గురుగావ్, ఆగస్టు 7:** హర్యానాలోని నూహ్‌లో కొద్ది రోజుల క్రితం చోటు చేసుకున్న అల్లర్లకు సంబంధించి పోలీసులు పలువురు రోహింగ్యా వలసదారులను అరెస్టు చేశారు. జులై 31న నూహ్‌లో ఓ మతపరమైన ఊరేగింపుపై రాళ్లదాడి ఘటనలో రోహింగ్యాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు.‘ మేం సేకరించిన ఆధారాల ద్వారా రాళ్లదాడి ఘటనలో పాల్గొన్నవారిని గుర్తించాం. వాటి ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నాం’ అని నూహ్ జిల్లా పోలీసు అధికారి నరేంద్ర బిజార్నియా తెలిపారు. మరోవైపు నూహ్‌లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. హర్యానా పట్టణాభివృద్ధి శాఖ భూములను కొందరు శరణా ర్థులు ఆక్రమించి కట్టడాలు నిర్మించినట్లు అధికారులు తెలిపారు. వీరంతా ఇటీవల రాళ్లదాడుల్లో పాల్గొన్నట్లు ఆధారాలు లభించడంతో ఇక్కడి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో రోహింగ్యా శరణార్థులకు చెందిన 50కిపైగా నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉండడంతో సోమవారం కూడా నాలుగు గంటల పాటు కర్ఫ్యూ సడలించినట్లు నూహ్ డిప్యూటీ కమిషనర్ ధీరేంద్ర ఖడ్‌గతా తెలిపారు. బ్యాంకులు, ఏటిఎం కేంద్రాలను కొంత సమయంపాటు తెరిచే ఉంచుతామని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బ్యాంకులు, ఎటిఎం సెంటర్లు మధ్యాహ్నం మూడు గంటల వరకు తెరిచి ఉంటాయని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ అల్లర్లకు సంబంధించి 56 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, 147 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లోని ఎమర్జెన్సీ వార్డులో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. 12 గంటల సమయంలో ఎయిమ్స్ నాలుగో అంతస్తుల నుంచి మంటలు చెలరేగాయి. ఈ అంతస్తులోని ఎండోస్కోపిక్ ఎమర్జెన్సీ వార్డులో మొదటగా మంటలు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాయి. ఘటన జరిగిన గంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రధాన భవనంలోని రెండో అంతస్తులో ఈ ఘటన జరిగినట్లు పేర్కొంది. ఇది ఎండోస్కోపీ గదిలో జరిగింది. రోగులందరినీ ఖాళీ చేయించారని నివేదికలు చెబుతున్నాయి. ఎయిమ్స్ ఎమర్జెన్సీ వార్డు నుంచి ఉదయం 115.54 గంటలకు అగ్నిమాపక కాల్ వచ్చిందని, మంటలను ఆర్పేందుకు మొత్తం 8 ఫైర్ టెండర్లు నిమగ్నమై ఉన్నాయని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. ఆరు ఫైరింజర్లతో మంటలు అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం మంటలు అదుపులో ఉన్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని డిఎఫ్ఎస్ తెలిపింది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రోగులు పరుగులు తీశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఎయిమ్స్ అధికారులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వచ్చాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

# ఇమ్రాన్‌ను వేరే జైలుకు మార్చండి, హైకోర్టులో పిటిఐ పిటిషన్



**ఇస్లామాబాద్, ఆగస్టు7:** తోషఖానా కేసులో జైలు పాలైన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను వేరే కారాగారానికి తరలించాలని పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ డిమాండ్ చేసింది. ఆయన్ను పంజాబ్ ప్రావిన్స్‌లోని అట్టోక్ జైలు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలుకు తరలించాలని కోరుతూ ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన గత నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యున్నత సదుపాయాలు కలిగిన ఆడియాలా కారాగారానికి మార్చాలని విజ్ఞప్తి చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, వ్యక్తిగత వైద్యుడు డా.ఫైజల్ సుల్తాన్ తరచూ ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కోరింది. పార్టీ అధ్యక్షుడిగా న్యాయవాదులు, కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరిపే హక్కు ఆయనకు ఉంటుందని పేర్కొంది. ఇమ్రాన్‌ఖాన్ సంపన్న కుటుంబంలో పుట్టినవారని, విదేశాల్లో ఉన్నత చదువులు చదివారని, అంతే కాకుండా పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు వహించి దేశానికి పేరు తీసుకొచ్చారని పిటిఐ తన పిటిషన్‌లో గుర్తు చేసింది. ఆయన సామాజిక, రాజకీయ స్థాయిని దృష్టిలో పెట్టుకుని జైల్లో సదుపాయాలు కల్పించాలని కోరింది. తోషఖానా కేసులో ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించింది. పాక్ ప్రముఖులు ఎవరైనా ఉన్నత పదవుల్లో ఉండి విదేశాల నుంచి బహుమతులు అందుకుంటే పదవి నుంచి వైదొలగిన తర్వాత వాటిని తోషఖానాలో జమచేయాల్సి ఉంటుంది. లేదంటే నిబంధనల ప్రకారం నిర్దేశించి ధర చెల్లించి వాటిని సొంతం చేసుకోవచ్చు. కానీ ఇమ్రాన్‌ఖాన్ మాత్రం చాలా తక్కువ ధర చెల్లించి వాటిని తన వద్దే ఉంచుకున్నారని, మరికొన్నింటిని తోషఖానాకు తెలియకుండా విదేశాల్లోనే అమ్మేశారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా దాదాపు 11.9 కోట్ల పాకిస్తాన్ రూపాయల విలువైన బహుమతులను చాలా తక్కువ మొత్తంలో చెల్లించి తీసుకున్నారన్నది ఆరోపణ. దీని పైనే కోర్టు తీర్పు వెలువరించింది.

# కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లి.. ఢీకొన్న హెలికాప్టర్లు



**కాలిఫోర్నియా, జులై 7:** కాలిఫోర్నియాలో హెలికాప్టర్ ప్రమాదం చోటు చేసుకుంది. అడవిలో కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లిన రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు తెలిసింది. కాలిఫోర్నియాలోని కాబాజోన్ ప్రాంతంలో ఆదివారం కార్చిచ్చు వ్యాపిం చింది. దాన్ని ఆర్పేందుకు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం రెండు హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మంటలను అదుపు చేసే క్రమంలో దట్టమైన పొగ కారణంగా హెలికాప్టర్లు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం ప్రతినిధి రిచర్డ్ కోర్డోవా తెలిపారు.‘ మంటలను ఆర్పే క్రమంలో రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎయిర్ ఎమర్జెన్సీ సహాయక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ ఘటనలో ఎంతమంది మృతి చెందారనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు. ప్రమాద సమయంలో హెలికాప్టర్లలో ఉన్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్నాం’ అని రిచర్డ్ వెల్లడించారు.

# అదో ‘బోగస్’ పిటిషన్: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్రభుత్వ పథకాలలో వేల కోట్ల అవినీతి జరిగిందని తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గొంతు మాదిరిగా ఉన్న ఓ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన విషయం విదితమే. ఇప్పటికే దీనిపై విపక్ష పార్టీలు మండిపడుతుండగా, ఇదే ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. అయితే ఈ ఆడియో క్లిప్పుల వ్యవహారంపై న్యాయ విచారణ జరపాలని దాఖలైన పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయ స్థానం తోసిపుచ్చింది. ఆ పిటిషన్‌ను‘ బోగస్’గా పేర్కొన్న సుప్రీం ధర్మాసనం, న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చలేమని స్పష్టంచేసింది. తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది.‘ ఇది కచ్చితంగా బోగస్ పిటిషన్. ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఉద్దేశిస్తూ తమిళనాడు ఆర్థికశాఖ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తున్నారు. ఇందుకు ఆధారాలేవీ లేవు. ఇది కేవలం వినికిడి సాక్షం మాత్రమే’ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆడియో క్లిప్‌ల కారణంగానే మంత్రి త్యాగరాజన్ శాఖను మార్చారని పిటిషనర్ ప్రనేష్ రాజమాణిక్కం సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ అది ఆయన గొంతు కాకుంటే ఎందుకు ఆయన మంత్రిత్వశాఖను మార్చారు? అనే ప్రశ్నను లేవనెత్తారు. తాను తమిళనాడు ఓటరునని, ఆ నిర్ణయాలకు గత కారణాలను తెలుసుకోవడంతోపాటు న్యాయ విచారణను కోరే స్వేచ్ఛ ఉందన్నారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం, మంత్రిత్వశాఖల మార్పు అంశాల జోలికి న్యాయస్థానం వెళ్లదని స్పష్టం చేసింది.‘ మీ దగ్గర ఏం ఆధారాలున్నాయి? కేవలం కొన్ని ఆడియో క్లిప్పుల ఆధారంగా న్యాయవిచారణ జరగాలని అడుగుతున్నారు? దీన్ని రాజకీయ వేదికగా ఉపయోగించుకోలేం. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం’ అని సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అనంతరం ఆ ఆడియో క్లిప్పులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించేలా ఆదేశించాలని కోరినప్పటికీ అందుకు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది.

# తుపాను ముప్పుతో మూడేళ్లలో 300 మంది మృతి

## అగ్రస్థానంలో బెంగాల్, తర్వాతి స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత్‌లో గడచిన మూడేళ్లుగా వచ్చిన తుపానుల వల్ల సుమారుగా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తూర్పువైపు నున్న పశ్చిమబెంగాల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంటే ఆ తర్వాతస్థానాలు గుజరాత్; మహారాష్ట్రలు నమోదయ్యాయి. వివిధ అధ్యయనాలను చూస్తే భారత్ తరచూ వస్తున్న ప్రకృతి వైపరీత్యాలకు నిలయంగా మారుతోంది. 2020 జనవరి నుంచి 2023 జూన్ వరకూ మొత్తం 13 తుపానులు భారత కోస్తాతీరాన్ని చుట్టుముట్టాయి. వీటిలో తొమ్మిది తుపానులు బంగాళాఖాతంలోని తూర్పుప్రాంతంనుంచే వచ్చాయి. మిగిలినవి అరేబియా సముద్రంలోని పశ్చిమబేసిన్ నుంచి వచ్చాయి. 1819నుంచి2019 వరకూ చరిత్రాత్మక వైపరీత్యాల అధ్యయనాలనుంచి చూస్తే ఉత్తర హిందూ మహాసముద్రంలో కూడా తుపానులు ఎక్కువ సంభవించాయి. ప్రత్యేకించి భారత్‌లోని దక్షిణాదిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తూర్పువైపున ఉన్న పశ్చిమబెంగాల్, ఉత్తరకోస్తాలోని ఒడిశారాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి కూడా ఎక్కువ తుపానులకు లోనవుతున్నాయి. ఇతర కోస్తా రాష్ట్రాలకంటే ఈ రాష్ట్రాలకే ప్రకృతి వైపరీత్యాల ముప్పు ఎక్కువ యిందని అధ్యయనాల్లో తేలింది. 2020లో సూపర్‌తుపాను అంఫన్ తూర్పుకోస్తాను కుదిపేసింది. మరో మూడు అతితీవ్ర తుపానులు కూడా సంభవించాయి. ఎన్‌డిఎంప్లాన్‌ప్రకారం 7516 కిలోమీటర్ల నిడివి ఉన్న కోస్తా భారత్‌లో తరచూ ఈ ఉపద్రవాలు సంభవిస్తున్నాయి. వాతావరణశాఖ ఇందుకు సంబంధించి అధ్యయనాలు నిర్వహించింది. మొత్తం 96 జిల్లాలకు తుపాను ముప్పు ఎక్కువ ఉంటుందని తేల్చింది. 72 జిల్లాలో కోస్తా తీరం వెంబడి జిల్లాలుంటే మరో 24 జిల్లాలు కోస్తాకిందకు రాకపోయినా తరచూ ముప్పునకు గురవుతున్నాయి. కోస్తాకు వందకిలో మీటర్ల నిడివి ఉన్న ప్రాంతాలన్నింటినీ తుపాను పీడిత ప్రాంతాలుగా అభివర్ణించారు. 2020 నుంచి 2022 వరకూ 299 మంది మరణించారు. 2020లో 119మంది, 2021లో 174, 2022లో ఆరుగురు మరణించినట్లు తేలింది. మరణాల్లో బెంగాల్‌లో కుమ్మకవమందిచనిపోయారు. గుజరాత్‌లో 79, మహారాష్ట్రలో 56 మందిచనిపోయారు. ఇక తుపాన్లకారణంగా తమిళనాడులో 18, ఆంధ్రప్రదేశ్‌లో 16, కేరళలో తొమ్మిది, కర్ణాటకలో ఎనిమిది, తెలంగాణ, జార్ఖండ్‌లలో ముగ్గురుచొప్పున బీహార్, పుదుచ్చేరిలలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. తుపాను ముప్పుతో చనిపోతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గుతున్నదని కేంద్ర మంత్రి కిరెన్‌రిజిజు ఇటీవలే పార్లమెంటులో చెప్పారు. అంతేకాకుండా తుపాను ముప్పును ముందుగానే పసిగట్టి హెచ్చరించేందుకువీలుగా కేంద్రం జాతీయ తుపాను సమస్యల అతిక్రమణ ప్రాజెక్టు (ఎన్‌సిఆర్ఎంపి)ని ప్రారంభించినట్లు కూడా ఆయన తెలిపారు.



# ఆస్కార్ విజేతకు బొమ్మన్ దంపతుల లీగల్ నోటీస్





**చెన్నై, ఆగస్టు 7:** ఆస్కార్ విజేత ది ఎలిఫెంట్ విష్పరర్స్ దర్శకురాలు కార్తికి గోంజాల్వెస్‌కు బొమ్మన్ బెల్లీ దంపతులు రూ.2కోట్లలీగల్‌నోటీస్ పంపించారు. ప్రాజెక్టు చిత్రీకరించే సమయంలో అన్ని విధాలుగా సాయం చేస్తానంటూ కార్తీకి మాటి చిందని, అయితే ఇప్పటికీ వాటిని నెరవేర్చలేదని నోటీస్‌లో వారు వివరించారు. ఇల్లు, వాహనం, బెల్లి మనవరాలు చదువుకు కావాల్సి న సాయం తోపాటు సినిమాలో నటించినందుకుగాను వసూళ్ల నుంచి కొత్తమొత్తాన్ని ఇస్తానని కార్తికి తమకు చెప్పారని అయితే ఆమె ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఆస్కార్ వచ్చిన తర్వాత దేశప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రినుంచి ఆమె పురస్కారాలు అందుకున్నారని తమకు మాత్రం మొండిచేయి చూపించారంటూ లీగల్‌నోటీసులో పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ విషయమై స్పందించమంటూ ఓ మీడియా సంస్థ బొమ్మన్‌ను సంప్రదించగా కోర్టులో కేసు ఉన్నందువల్ల తాను మాట్లాడకూడదని, అవసరం అయితే తమ న్యాయవాదిని సంప్రదించమని తెలిపారు. తమిళనాడులోని మధుమలై రిజర్వు ఫారెస్ట్‌లో మావటిగా పనిచేస్తున్న బెల్లీ, బొమ్మన్ దంపతుల వాస్తవ జీవనం ఆధారంగా ది ఎలిఫెంట్ విష్పరర్స్ అనే లఘుచిత్రం రూపొందించారు. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగుపిల్లలు వాటిని ఆదరించిన ఈ దంపతులే పాత్రధారులుగా ఈకథ రూపుదిద్దుకుంది. దర్శకురాలి కార్తికి గోంజాల్వెస్ ఈకథను తెరకెక్కించారు. గునీత్ మోగ్నాని నిర్మాతగా ఉనానరు. 42 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రం ఆస్కార్ 2023లో ఉత్తమ లఘుచిత్రంగా అవార్డుసాధించింది. అవార్డు అనంతరం కార్తికి తమను పట్టించుకోవడంలేదని బొమ్మన్, బెలీల్లలు తీవ్ర ఆరోపణలు చేసారు. తమవల్లనే ఆస్కార్ వచ్చినప్పటికీ సన్మానసభల్లో ఆ అవార్డును పట్టుకోనివ్వలేదన్నారు. ఈ డాక్యుమెంటరీ తర్వాత ప్రశాంతత కోల్పోయా మంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కూడా వారు ఆవేదన వ్యక్తంచేసారు. వీరి ఆరోపణలపై నిర్మాణసంస్థ స్పందించింది. ఈ దంపతుల మాటల్లో ఎలాంటి నిజంలేదని వివరించింది. ఈనేపథ్యంలోనే వీళ్లు చిత్రదర్శకురాలికి లీగల్ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది.

# తొమ్మిదేళ్లలో 14.56 లక్షలకోట్ల రానిబాకీల రద్దు

**పార్లమెంటులో సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి లిఖితపూర్వక జవాబు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరంనుంచి సుమారు 14.56 లక్షల కోట్ల మొండి బకాయిలు అలాగే రానిబాకీలను రద్దుచేసినట్లు పార్లమెంటుకు ఆర్థికశాఖ నివేదిక ఇచ్చింది. మొత్తం 14,56,226 కోట్లలో ఎక్కువశాతం భారీ పరిశ్రమలు, సేవలరంగాలకే ఉన్నాయి. ఈ మొత్తం 7,40,968 కోట్లవరకూ ఉన్నాయి. వాణిజ్య బ్యాంకులు గరిష్టంగా 2,04,668 కోట్లు ఈ రద్దు చేసిన రుణాలనుంచి రికవరీ చేసాయి. వాటిలో కార్పొరేట్‌రుణాలుకూడా ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్‌కరద్‌మాట్లాడుతూ 2014 ఏప్రిల్‌నుంచి 2023 మార్చివరకూ ఈరుణాల రద్దుకొనసాగిందన్నారు. ప్రైవేటురంగ బ్యాంకుల్లో రుణాలు, అడ్వాన్సులు 1.25శాతంగా రద్దయ్యాయని, 2018లో నుంచి 2022-23కు సంబం ధించి 1.57శాతంగా ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల పరంగా చూస్తే రెండుశాతం, 1.12శాతంగా ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. నిరర్థక ఆస్తులను గణనీయంగా తగ్గించేందుకు రికవరీలను ఆర్బీఐ కట్టుదిట్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తులు 2018 మార్చి నాటికి 8.96 లక్షలకోట్లవరకూ ఉన్న ఎన్పీయేలు 2023 మార్చినాటికి 4.28 లక్షలకోట్లకు తగ్గినట్లు తెలి పారు. అలాగే డెట్ రికవరీ ట్రిబ్యునళ్ల పరిధిని కూడా పదిలక్షల నుంచి 20 లక్షలకు పెంచామని, డిఆర్‌టిలు అత్యధిక విలువలున్న కేసులపై ఎక్కువ ఫోకస్ పెంచాలని సూచించామని, బ్యాంకులు, ఆర్థికసంస్థల పరంగా రికవరీలకు ఎక్కువ ఉండాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

జాతీయ స్థిరాస్థి పునర్వ్యవస్థీకరణ కంపెనీ లిమిటెడ్‌ను ఇందుకోసం ఏర్పాటు చేసామని, సమస్యాత్మక ఆస్తులు 500 కోట్లకు పైగా ఉన్న వాటిని ఈ సంస్థ పరిష్కరిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. అలాగే ఈసంస్థ జారీచేసిన బ్యాంకు సెక్యూరిటీ పత్రాలకు కేంద్రం 30,600 కోట్ల గ్యారంటీ ఇచ్చేవిధంగా ఆమోదం తెలిపిందన్నారు. భారతీయ స్టేట్‌బ్యాంకు బేసెల్3 ఆధారిత మొదటి అదను శ్రేణి బాండ్లను 20 వేల కోట్లమేరకు జారీచేస్తోందని, రెండోశ్రేణిరకం బాండ్లను 10వేల కోట్లు, మౌలికవనరుల బాండ్లు మరో 20 కట్లోరూపాయలవరకూ బ్యాంకు ఈ ఆర్థికసంవత్సరంలోనే జారీచేస్తున్నట్లు వెల్లడిం చారు. అలాగే బ్యాంకులు నగదురిజర్వు రేషియో, చట్టబద్ధతకలిగిన ద్రవ్యనిష్పతినుంచి మినహాయింపు పొందాయని, మౌలికవనరుల రంగాలకు సంబంధించి జారీచేసే దీర్ఘకాలిక బాండ్లపరంగా కూడా మినహాయింపులిచ్చినట్లు తెలిపారు. ప్రధానమంత్రిమ ఉద్రాయోజనను 2015 ఏప్రిల్ ఎనిమిదవ తేదీ ప్రారంభించామని, దేశవ్యాప్తంగా అమలుచేసినట్లు తెలిపారు.

2023 జూన్ చివరినాటికి 42.20 కోట్లరుణాలు ఇచ్చామని, వీటి విలువ 24.34 లక్షలకోట్లను మంజూరు చేయగలిగినట్లు ఆర్థికశాఖ సహాయ మంత్రి వివరించారు.

# ట్రాఫిక్‌సమస్యలతో ఏటా రూ.19,725 కోట్లనష్టం: బెంగళూరు నగరంపై నిపుణుల కమిటీ సర్వే

**బెంగళూరు, ఆగస్టు 7:** దేశ ఐటి రాజధానిగా ఉన్న బెంగళూరులోట్రాఫిక్‌ను దాటుకుని గమ్యస్థానాలు చేరాలంటే కొన్ని గంటలు పడుతోంది. ఈపరిస్థితిపై నెటిజన్లే తాము ఎదుర్కొన్న అనుభవాలు సోషల్ మీడియాలో పంచుకుంటుండటంచూస్తున్నాం. ట్రాఫిక్ అంతరాయాలు, సిగ్నళ్లవద్ద వేచి ఉండటం వంటి వాటివల్ల సమయం, ఇంధనం వృధాకావడంతో బెంగళూరునగరానికి ఏటా 19,725 కోట్లునష్టం వస్తోంది. ట్రాఫిక్ నిపుణుడు ఎంఎన్‌శ్రీహరి ఆయన బృందం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడి అయింది. రోడ్లప్రణాళిక, ఫ్లై ఓవర్‌ట్రాఫిక్‌మేనేజ్‌మెంట్; మౌలిక సదుపాయాల లోటు వంటి అంశాలను పరిశీలించిన మీదట ఈ విషయం వెల్లడించింది. దాదాపు పూర్తిస్థాయిలోపనిచేసే 60 పై ఓవర్లు ఉన్నప్పటికీ బెంగళూరు నగరం ఏటా దాదాపు రూ.20వేల కోట్ల రూపాయలు భారీనష్టం చవిచూస్తోందని ఆ బృందం వెల్లడించింది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసారు. బెంగళూరు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇక్కట్ల గురించి వివరించారు.

# డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశ పౌరుల హక్కులను బలోపేతంచేయడంతోపాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకువచ్చిన డిజిటల్‌ఫర్సనల్ డేటా పరిరక్షణ బిల్లు 2023కి లోక్‌సభ ఆమోదం తెలిపింది. గతవారం ఈ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టగా సోమవారం చర్చనుచేపట్టారు. బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనచేసాయి. వారి నిరసనల మధ్యనే మూజువాణి పద్ధతిలో ఓటింగ్‌చేపట్టి బిల్లును ఆమోదించారు. భద్రతా కారణాలరీత్యా పౌరుల డేటాను వినియోగించుకునే అధికారం కేంద్రసంస్థలకు ఉంటుంది. వ్యక్తిగత సమాచార గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఆన్‌లైన్ వేదికలు పౌరుల డేటాను అనుమతిలేకుండా వినియోగించుకోడాన్ని నిషేధించేలా చట్టంచేయాలని 2017లో సుప్రీంకోర్టు ఆదేశించింది. అది ఇప్పటికీ కార్యరూపంలోకి వచ్చింది. ఈ బిల్లుప్రకారం డిజిటల్‌యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచారదుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్లనుంచి గరిష్టంగా రూ.250 కోట్లవరకూ జరిమానా విధించే నిబంధనను పొందుపరిచారు.

# రాహుల్‌కు అదే ఇంటిని కేటాయించాలని కాంగ్రెస్ లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు తొలగిపోవడంతో ఆయన లోక్‌సభకు తిరిగివచ్చారు. ఎంపిగా ఆయన సభ్యత్వం పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీచేసిన ఇంటిని తిరిగి ఆయనకు ఇస్తారా లేదా అనేదినిపై సందిగ్ధత నెలకొంది. రాహుల్‌పై అనర్హత వేటును ఎత్తివేస్తూ లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో తుగ్లక్ రోడ్డులో గతంలో ఉన్ననివసించిన ఇంటిని తిరిగి కేటాయించాల్సిందిగా రాహుల్ తరపున పార్టీ సీనియర్‌నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి పార్లమెంట్‌హౌసింగ్ కమిటీకి లేఖరాసారు. కానీ నిబంధనల ప్రకారం రాహుల్ స్వయంగా లేఖరాస్తే ఇంటిని కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని కమిటీ పేర్కొంది. ఎంపిగా అనర్హత వేటు పొందిన తర్వాత ఆయన అధికారిక నివాసం ఖాళీచేసి 10 జన్‌పథ్‌రోడ్డులోని సోనియా గాంధీ ఇంట్లో ఉంటున్నారు. మరోవైపు రాహుల్ ఆ ఇంటిని ఖాళీచేసిన తర్వాత ఆ ఇంటిని ఎవరికీ కేటాయించలేదు. తిరిగి రాహుల్‌కే ఆ ఇంటిని ఇస్తారని పార్టీ నేతలు చెపుతున్నారు. కానీ ఈ విషయంలో ప్రభుత్వ వర్గాలనుంచి ఎలాంటి స్పష్టతలేదు.



# వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచిజరగాలి

### -హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు హైదరా బాద్ నగరపాలక మాజీ మేయర్ బొంతురామ్మోహన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌పై కేసు నమోదు

**విజయనగరం,ఆగస్టు 7 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని మండల కేంద్రం వంగరలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తు లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఓ ఉపాధ్యాయుడికి విద్యార్థినుల తల్లిదండ్రులు సోమవారం దేహశుద్ధిచేశారు. సదరు ఉపాధ్యాయుడు బి.రాముడు గత కొద్ది కాలంగా విద్యార్థినుల పట్ల అసభ్య కరంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థినులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి వంగర పోలీసులకు అప్పగించారు.ఈ సంఘటన పట్ల ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ ఇలాంటి ఉపాధ్యాయులను ఉపేక్షించరాదని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. పోలీసులు ఉపాధ్యాయుడు రాముడును అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు.

# చిత్తూరుజిల్లా ఏమైనా పెద్దిరెడ్డి రాజ్యమా?

## మీరే దాడులు, అల్లర్లు చేసి మీరే బంద్ చేస్తారా?

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యేల ధ్వజం

**మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా ఏమైనా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజ్యమా అంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన పర్యటనలో భాగంగా ఐదురోజుల క్రితం అంగళ్ళు, పుంగనూరులో పర్యటించినపుడు వైకాపా నాయకులు, కార్య కర్తలు చేసిన దాడులకు గాయాలకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందు తున్న టిడిపి కార్యకర్తలను వీరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జడ్‌ప్లెస్ క్యాటిగిరి ఉన్న తమ నాయకుడు ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా అంగళ్ళు, పుంగనూరుకు వస్తే వైసిపి నాయకులు పక్కా ప్లాన్ ప్రకారం రాళ్ళదాడి చేసి టిడిపి కార్యకర్తలను తీవ్రంగా గాయపరచడం జరిగిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలకు రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ప్రతిపక్ష నేత రాష్ట్రంలో ఎక్కడైనా తిరగవచ్చునని ఇక్కడ మాత్రం అడ్డుకోవడం ఏమాత్రం సమంజసంగా లేదన్నారు. బాబు పర్యటనలో వైసిపి కార్యకర్తలు జెండాలు పట్టుకొని దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పలువురు తీవ్రంగా గాయపడడం కూడా జరిగిందన్నారు. పుంగనూరులో దాడులు చేసి వారే బంద్ చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. దాడులు వారే చేసి 70మంది టిడిపి నాయకులు, కార్యకర్తలపై భూకబ్జాలు తండోప తండాలుగా జరుగుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు బైపాస్ మార్గంలో కాన్వాయ్ వెలుతుంటే వైకాపా



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కేసులు నమోదు చేయడం ఎస్‌పి రిశాంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎస్‌పి కూడా వైకాపా నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఏద్దేవా చేశారు. 2014కు ముందు పిఎల్‌ఆర్ కంపెనీ పూర్తిగా దివాలా తీసే స్తితలో ఉండగా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడే ఆ కంపెనీకి ఉన్న పెండింగ్ బిల్లులు చేయించి ఆదుకొన్నారన్నారు. పెద్దిరెడ్డి దుర్మార్గ చర్యలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. గవర్నర్ పెద్దిరెడ్డి మంత్రి పదవిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. ఎటు చూసినా నియోజకవర్గంలో ఇసుక మాఫియా, నాయకులే రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీశారన్నారు. పులివెందలలో చంద్రబాబు సభ సక్సస్ కావడంతో ముఖ్యమంత్రికి కూడా వణుకు పట్టుకొందన్నారు.

అరాచకాలను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి రిశాం త్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి ఇన్‌చార్జ్ పులివర్తినాని, అనంతపురం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, సుగుణమ్మ, పూతల పట్టు టిడిపి అభ్యర్థి మురళీమోహన్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# బెజవాడ నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో ఈ నెల 8న మంగళవారం ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని పోలీసు కమీషనరేట్ కార్యాలయం ప్రకటించింది. సామాన్య ప్రజలకు ఎటువంటి అంతరాయం కలుగుకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించింది. ఉదయం 5గంటల నుంచి సాయంత్రం ఆరుగంటలు ఈ క్రింది ట్రాఫిక్ రూట్‌లలో మళ్ళింపులు,ఆంకక్షలు అమలు కానున్నాయి.చుట్టుగుంట నుండి రామవరప్పాడు వైపుకు పడవలరేవు మీదుగా ఎటువంటి వాహానాలుల అనుమంతిచరు.మధురా నగర్ జంక్షన్ నుంచి రామవరప్పాడు వైపుకు పడవల రేవు మీదుగా ఎటువంటి వాహనాలు అనుమంతించబడును.రామవరప్పాడు నుంచి పడవలరేవు(ఏలూరు రోడ్డు) వైపు ఎలాంటి వాహానాలు అనుమతించరు.రామవరప్పాడు నుండి పడవలరేవు(ఏలూరురోడ్) వైపు ఎలాంటి వాహానాలు అనుమతించబడవు.గుణదల పోస్టు ఆఫీస్ జంక్షన్ నుండి ఈఎస్ఐ కటింగ్ ఏలూరు రోడ్ వైపు ఎలాంటి వాహానాలు అనుమతించబడవు. చుట్టగుంట నుంచి రామవరప్పాడు వెళ్ళవలసిన వాహనదారులు చుట్టూగుంట జంక్షన్ నుండి నైస్ బార్ జంక్షన్- మధు చౌక్- జమ్మి చెట్టుసెంటర్- సిద్దార్ధ జంక్షన్- అమ్మ కల్యాణ మండపం జంక్షన్ వద్ద కుడి వైపుకు - రమేష్ హస్పిటల్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. రామవరప్పాడు నుంచి ఏలూరు రోడ్ ,బీఆర్‌టీసీ రోడ్‌కు వెళ్ళవలసిన వాహనదారులు, రామవరప్పాడు నుండి మహానాడు జంక్షన్- రమేష్ హస్పిటల్ జంక్షన్ వద్ద కుడివైపుకు- అమ్మ కల్యాణ మండపం వద్ద ఎడమ వైపుకు।- సిద్దార్ధ కాలేజీ పంక్షన్- జమ్మిచెట్టు సెంటర్- మధు చౌక్- నైస్ బార్ జంక్షన్- పుష్ప హోటల్ జంక్షన్ - దీప్తి జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.ఈఎస్ఐ ఏలూరు రోడ్డు నుండి రామవర్పపాడుకు విద్యుత్తు సౌదమీదుగా ఎలాంటి వాహానాలకు.పాదచారులకు అనుమతి లేదు,ఈ విషయంలో వాహనదారులు ప్రజలు సహకరించాలని, ట్రాఫిక్ ఆంక్షలు,మళ్ళింపులను అనుసరించి తమ,తమ గమ్య స్దానాలకు చేరుకునేందుకు యత్నించాలని సీపీ తెలపారు.

# జగ్గయ్యపేట మెప్మా కార్యాలయం ఎదుట పొదుపు సంఘాల సభ్యుల ఆందోళన



**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఐకెపి మెప్మా కార్యాలయం వద్ద సోమవారం పలువురు పొదుపు సంఘాల సభ్యులు తమకు అన్యాయం జరుగుతుందంటూ ఆందోళనకు దిగారు. కార్యాలయ ప్రవేశ ద్వారాన్ని అడ్డగించి నిరసన నినాదాలుచేశారు. సేకరించిన సమాచారం ప్రకారం ఇరు పొదుపు సంఘాలకు చెందిన సభ్యులు తాము గతంలో తీసుకున్న బ్యాంక్ రుణాలను మూడు నెలల క్రితం చెల్లించివున్నప్పటికీ ఈఏడాది రుణం పొందేందుకు ఎన్నిసార్లు విన్నవించినా మెప్మా అధికారులు సహకరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు స్థానిక ఎంఎల్ఏ, మున్సిపల్ చైర్మన్,వైస్-చైర్మన్‌లకు కూడా తాము సమాచారం ఇచ్చామన్నారు. తాము యూనియన్ బ్యాంక్‌లో రుణం పొందుతామంటే వీలులేదంటూ సప్తగిరి బ్యాంకులోనే రుణం తీసుకోవాలని మెప్మా స్థానిక అధికారిణి నిర్మల సహకరించకుండా తమను తిప్పుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఒక గ్రూపులో ఒక సభ్యురాలిని తొలగించారని ఈవిషయంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి నుండి తిరిగి తనకు ఏవిధమైన ఉత్తర్వులు రానందున ఎదురు చూస్తున్నామని విలేకరులకు వెల్లడించారు.

## మణిపూర్‌పై మాజీ మహిళా జడ్జితో కమిటీ

### సుప్రీంకోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాధితులకు సహాయ, పునరావాస పర్యవేక్షణకు ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వంలోని ఈ కమిటీలో జస్టిస్ షాలిని పి జోషి, జస్టిస్ ఆశా మేనన్‌లు ఉంటారని పేర్కొంది. రాష్ట్రంలోని చట్టబద్ధపాలనపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ఈ



చర్యలు చేపట్టినట్లు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. మణిపూర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార మెహతా హాజరై గతవారం సుప్రీం ధర్మాసనం కోరిన నివేదికలను అందించారు. ఈ క్రమంలో సుప్రీం ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర డిజిపి రాజీవ్‌సింగ్ కూడా ధర్మాసనం ముందు హాజరయ్యారు. రాష్ట్రంలో హింస, వాటి నివారణకు ఇప్పటివరకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను సుప్రీంకు వివరించనున్నారు. హింసాత్మక ఘటన దర్యాప్తుకు జిల్లా ఎస్పీల నేతృత్వంలో ఎస్ఐటిలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సిబిఐ దర్యాప్తు బృందంలో ఐదు రాష్ట్రాలనుంచి డిఎస్‌పి ర్యాంక్ అధికారులు ఐదుగురు ఉంటారని, సిబిఐ దర్యాప్తును మాజీ ఐపిఎస్ అధికారి దత్తాత్రేయయ పద్సల్గికర్ పర్యవేక్షిస్తారని సుప్రీం వెల్లడించింది. సిబిఐకి బదలీకాని కేసులన్నింటినీ 42 సిట్‌లు విచారణచేస్తాయి. ఈ సిట్‌లను మణిపూర్‌రాష్ట్రంనుంచి కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి డిఐసి ర్యాంక్ అధికారులు నాయకత్వం వహిస్తారు. దర్యాప్తు సక్రమంగా సాగుతున్నదో లేదో ఒక్కో అధికారి ఆరు సిట్‌లను చూసుకుంటారని తెలిపింది. మణిపూర్ డిజిపి రాజీవ్‌సింగ్ వ్యక్తిగతంగా చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు హాజరయ్యారు. ఎఫ్ఐఆర్‌ల వ్యవహారం తప్పుల తడకగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేసిన ధర్మాసనం ఆయన్ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. ఇక మణిపూర్ హింసపై దర్యాప్తునకు ఆరుజిల్లాలవారీగా ప్రత్యేక దర్యాప్తు బమృందాలను ఏర్పాటుచేసినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు నివేదించింది. బయటినుంచి కాకుండా సిట్‌లను జిల్లాస్థాయిల్లో ఏర్పాటుచేయించి దర్యాప్తునకు అనుమతించాలని అటార్నీజనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా బెంచ్‌కు తెలిపారు. అయితే సుప్రీం మాత్రం తమ ప్రతిపాదనలకే ప్రాధాన్యతనిచ్చింది.

# సభలోకి మళ్లీ రాహుల్

>> నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభలో కొద్దిసేపు కూర్చున్నారు. ఆయనపై అనర్హతవేటు ఎత్తివేయడంతో ఢిల్లీలోని 10 జన్‌పథ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకొన్నాయి. సభ్యత్వాన్ని పునరుద్ధరించడంతో రాహుల్ సోమవారం పార్లమెంట్‌కు రావడంతో కాంగ్రెస్ ఎంపిలు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ప్రధానిమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి లోక్‌సభలో చర్చ జరగనుంది. ఈ చర్చలోనూ రాహుల్ పాల్గొననున్నారు. 2019లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మోడీ ఇంటిపేరును ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. దీనిపై గుజరాత్‌లో కేసు నమోదు కాగా, ఈ యేడాది మార్చి 23న సూరత్‌లోని సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు వేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, రెండేళ్లు అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడితే ఆ తీర్పు వచ్చిన రోజు నుంచే అనర్హత అమల్లోకి వస్తుంది. దీంతో వారి సభ్యత్వం రద్దవుతుంది. అంతేకాకుండా, జైలు నుంచి విడుదలైన తర్వాత మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికీ వీలుండదు. ఈ తీర్పుపై అహ్మదాబాద్ హైకోర్టులో ఊరట లభించకపోవడంతో రాహుల్ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఆగస్టు 4 తేదీన విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, జైలు శిక్షపై విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీంతో అనర్హత ముప్పు నుంచి రాహుల్ బయటపడ్డారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ రాహుల్ పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది.

**అవిశ్వాసంపై చర్చ రాహుల్‌తోనే మొదలు**

మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్ష పార్టీలు చివరకు ప్రభహుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మంగళవారం నుంచి చర్చ జరగనుంది. ఒక్కరోజుముందే రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ క్రమంలో అవిశ్వాస చర్చను కాంగ్రెస్‌నుంచి తొలుత రాహుల్ గాంధీయే ప్రారంభిచే అవకాశం ఉంది. మరోవైపు ఇతర విపక్ష పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై అస్సాంకు చెందిన కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. పరిశీలించిన స్పీకర్ ఈనెల 8నుంచి మూడురోజులపాటు చర్చ చేపట్టేందుకు సమయం కేటాయించారు. ఈ క్రమంలోనే చర్చను కాంగ్రెస్ తరఫునరాహుల్ గాంధీ మెదలుపెడతారని కాంగ్రెస్ శ్రేణులే చెపుతున్నారు. అటు అధికారపక్షం కూడా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధం అయింది. పదవ తేదీ ప్రధానిమోడీ ఇందుకు సంబంధించి సమాధానం ఇస్తారు. మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన క్రిమినల్ పరువు నష్టంకేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడటం ఆయన సూరత్‌జిల్లా, హైకోర్టుల్లోకోర్టు, అప్పీలుచేసినా తిరస్కరణకు గురికావడంచివరకు సుప్రీంకోర్టులో ఆయనకు ఊరటలభించడం తెలిసిందే. ఆయనకు కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల ఎంపిలు స్వాగతం పలికారు. అవిశ్వాస తీర్మానానికి ఒకరోజుముందే రాహుల్ లోక్‌సభలోకి రావడం పట్ల కాంగ్రెస్‌కశ్రేణులు హర్షాతిరేకంతో ఆయనకు ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. లోక్‌సభ కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు ఇతర ఎంపిలందరికీ మిఠాయిలు పంచారు.



# చింతలపూడిని సందర్శించిన చంద్రబాబు

### - భారీగా హాజరైన టిడిపి వర్గాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 7, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడి మండల పరిధిలో టిడిపి హయాంలో కోట్ల రూపాయల వ్యయ అంచనాలతో చేపట్టి , అసంపూర్తిగా మిగిలిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సందర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై సమర శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఆయన పోలవరం వెళ్తూ మార్గ మధ్యలో గల అసంపూర్తిగా ఉన్న చింతలపూడి పంప్ హౌస్‌ను పార్టీ ప్రముఖులు, నాయకులు , కార్యకర్తలు సందర్శించారు. గుత్తేదారులు, ఇంజనీరింగ్ అధికారులును ఎత్తిపోతల పథకం గురించి సమాచారం అడిగి తెల్సుకున్నారు. చింతలపూడి పంప్ హౌస్ వద్దకు వచ్చిన చంద్రబాబు నాయుడికి గంటా మురళి గజమాల వేశారు. మహిళలు హారతులిచ్చారు. నారా రాకకు ముందు నుంచే మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, గంటా మురళి, మోడియం శ్రీను, తదితరులు బాబు కోసం ఎదురు చూశారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన టిడిపి అభిమానులు నాయకులతో కలిసి సెల్ఫీలు దిగారు. బాబు రావాలి.. చింతలపూడి చింతలు తీరాలి అంటూ నినాదాలు చేశారు. కొవ్వూరు మండలానికి చెందిన జె.వి.ఎస్ చౌదరి, తాళ్ళపూడి మండల టిడిపి నాయకుడు నామన పరమేశ్వరరావు, మండల టిడిపి యువ నాయకుడు నామా సురే oద్ర, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 11లక్షల విలువైన నల్లబెల్లం పట్టివేత

# నిందితుడు అరెస్టు,పరారులో ఇద్దరు

### అక్రమవ్యారాలపై ఉక్కుపాదం మోపుతాం

### అడిషల్ ఎస్పీ చెన్నయ్య

**నెల్లికుదురు, ఆగస్టు 7, ప్రభాతవార్త** చట్ట వ్యతిరేఖమైన నల్లబెల్లం రవాణా చేస్తున్న క్రమంలో 11లక్షల విలువైన నల్లబెల్లం పట్టుకుని,నిందితున్ని అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నట్లు,వచ్చే ఎలక్షన్ల లోపు అక్రమ వ్యాపారాలైన నల్లబెల్లం,పటిక, పిడిఎస్ బియ్యం వంటి అక్రమ వ్యాపారులపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ నియంత్రించేందుకు ఉక్కుపాదం మోపుతామని జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు,సిఐ సత్యనారాయణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషల్ ఎస్పీ మాట్లాడుతూ ....చట్ట వ్యతిరేఖమైన అక్రమ వ్యాపారాలను అరికట్టేందుకు ప్రజలు కూడ ముందుకు రావాలని,ఒక్క విదంగా



ప్రజలు కూడ కాకి డ్రెస్సలేని పోలీసులే అన్నారు. చట్టవ్యతిరేఖమైన అక్రమ వ్యాపారాలు ప్రజల దృష్టికి వస్తే తమకు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచుతామన్నారు.నెల్లికుదురు పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.9లక్షల విలువైన 120 భస్తాలు(60క్వింటాలు) నల్లబెల్లం,50 కేజిల పటికను సమాచారం మేరకు స్ధానిక ఎస్సై క్రాంతి కిరణ్ పోలీసు బృందంతో ఆదివారం ఉదయం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరువాగు బ్రిడ్జివద్ద మహేంద్ర వాహనం ఏపి 31టిసి8449లో చింతల్ వరంగల్,సంగెం మండలానికి చెందిన డ్రైవర్ బాదావత్ బాస్కర్,గూడురు మండలానికి చెందిన తేజావత్ యాకుబ్‌లు గుడంబా తయారికి ఉపయోగించే నల్లబెల్లం పటికను బీదర్ నుండి మరిపెడకు తరలిస్తున్న క్రమంలో పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకోగా యాకబ్ పరారీలు ఉన్నట్లు తెలిపారు.అదే విదంగా తొర్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో తొర్రూరు ఎస్సై జగదీష్ మడిపెల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం ఉదయం వాహన తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా టాట ఇండిక కారు ఏపి11ఎస్0160లో బీదర్‌నుండి తరలిస్తున్న రూ.2లక్షల 25వేల విలువైన 15 భస్తాలు (7.50క్వింటాలు)25 కేజిల పట్టికను పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకోగా నిందితుడు చింతలపల్లి,తొర్రూరుకు చెందిన గుగులోతు అనీల్ పరారిలో ఉన్నట్లు తెలిపారు.కాగ చాకచక్యంగా నల్లబెల్లం,పటికను పట్టుకున్న ఎస్సైలు క్రాంతికిరణ్,జగదీష్‌తోపాటు పోలీసులు యాకస్వామి,హోం గార్డు రఘులకు రివార్డులకు అందచేసినట్లు అడిషినల్ ఎస్పి తెలిపారు.

# ఎల్‌బి స్టేడియంలో గద్దర్‌కు వేలాదిమంది నివాళులు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణసహా తెలుగురాష్ట్రాల మంత్రులు, అఖిలపక్ష నేతల శ్రద్ధాంజలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్ అమర్‌హై, జోహార్లు గద్దర్ వంటి నినాదాలు, విప్లవ గీతాల అలాపన, డప్పుల మోత, లంబాడీ గిరిజనులు నృత్యాలు, కోలాటం, కన్నీట సంద్రంగా విషాద నినాదాలతో బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియం దద్దరిల్లింది. వందలాది వాహనాల్లో వేలాది మంది వచ్చారు. ప్రజానాయకుడు గద్దర్ భౌతికకాయాన్ని కడసారి చూపు కోసం అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు, ఉద్యమ కారులు సోమవారం ఎల్‌బి స్టేడియంలోకి వచ్చారు. వేలాదిమంది సందర్శించి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. గద్దర్ భౌతిక కాయంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎఐసిసి నేత, తెలంగాణ పిసిసి ఇన్‌చార్జీ మానిక్‌రావుఠాకరే, పిసిసి అధ్యక్షుడు, ఎంపి రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డి.శ్రీధర్‌బాబు, సీతక్క, పార్లమెంట్ సభ్యుడు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు మధు యాష్కి గౌడ్, వి.హనుమంతరావు, మల్లు రవి,మందడి అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాంత్రి కిరణ్, మైనంపల్లి హనుమంత రావు, దానం నాగేంద్ర, రసమయి బాలకిషన్, మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు, ఎపి రాష్ట్ర మంత్రి బోత్స సత్యనారా యణ, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, టిడిపి నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు, పరిటాల శ్రీరామ్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కిరవాణి, సినీ నటులు మోహన్‌బాబు, కొణిదల నాగబాబు, మనోజ్, నిహారిక, ఆర్.నారాయణమూర్తి, ఆలీ, ఆర్టీసీ ఎండి సజ్జనార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, లోక్‌సత్తా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు డా.జయప్రకాష్ నారాయణ, తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు వేలాదిమంది పాల్గొని గద్దర్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వం లాంఛనాలతో ఊరేగింపుగా అల్వాల్‌కు తీసుకువెళ్లారు.

**పేదల కోసం జీవితం త్యాగం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ పేద ప్రజల కోసం గద్దర్ తన జీవితాన్ని త్యాగం చేశారని, తన సాహిత్యం, ఆట, పాటల ద్వారా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ప్రజల హక్కులు, చట్టాలు, ప్రశ్నించే తత్వం నేర్పించారని ఆయన కొనియాడారు. గద్దర్ మరణం ముఖ్యంగా తెలంగాణలోని పేద ప్రజలకు, కళాకారులకు తీరని లోటని, ఆ లోటుని భర్తీ చేయడం కష్టమన్నారు.

**గద్దర్ మనసు సున్నితం: ఎం.ఎం.కిరవాణి**

సంగీత దర్శకుడు ఎం.ఎం.కిరవాణి మాట్లాడుతూ గద్దర్‌ను చూడటానికి దూకుడుగా కనిపించినప్పటికి ఆయన మనసు సున్నీతమైనదన్నారు. తన తల్లిదండ్రుల సమాధి వద్దే తన సమాధి



గద్దర్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

పెట్టాలని చివరిగా గద్దర్ తనతో మాట్లాడిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గద్దర్ లేని లోటు ఎన్నటికి తీరలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుని ప్రార్థిస్తున్నానని కిరవాణి తెలిపారు.

**చిరకాల మిత్రుడు: సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణ**

సుప్రీంకోర్టు మాజీ సిజె జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ తనకు గద్దర్ చిరకాల మిత్రుడని చెప్పారు. ప్రజల అభ్యున్నతి కోసం గద్దర్ నిరంతరం కృషి చేశారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టారని, తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, తన జీవితాన్ని త్యాగంచేశారని, ఆయన మరణం తీవ్రదిగ్భ్రాంతిని కలిగించి దన్నారు.

**ప్రజల మనసులో సుస్థిర స్థానం : స్పీకర్ పోచారం**

గద్దర్ తన ఆటపాటలతో ప్రజల మనసులో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఆయన పాటలు, సాహిత్యం శాశ్వతమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పాటుపడి పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది గద్దర్ అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కొనియా డారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ఎల్బీ స్టేడియం నుంచి అల్వాల్‌కు వరకు సాగిన గద్దర్ అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం, కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావులతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ సంతాపం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ మృతిపై మావో యిస్టు పార్టీ తీవ్రసంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ లేఖ విడుదల చేసింది. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాట ప్రేరణతో తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేయడంలో గద్దర్‌ది ప్రత్యేక శైలిగా మావోయి స్టు పార్టీ పేర్కొంది. పాటలు, నాటికలు, బుర్ర కథలు, ఒగ్గు కథల ద్వారా పీడిత ప్రజలను గద్దర్ చైతన్య పరిచారని, జన నాట్య మండలి ఏర్పాటులో గద్దర్ కృషి వుందని ఆ పార్టీ తెలిపింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, ప్రజాఫ్రంట్ అధ్యక్షుడిగా పనిచేశారని, దోపిడి పాలకులు ఎన్‌కౌంటర్‌లలో బూట కపు ఎన్‌కౌంటర్లలో మరణించిన విప్లవకారుల శవాలను తమ కుటుంబాలకు చేరకుండా చేసిన సందర్భాలలో శవాల స్వాధీనానికి గద్దర్ అనేకసార్లు నాయకత్వం వహిం చారని మావోయిస్టు పార్టీ వెల్లడించింది. నాలుగేళ్లు గద్దర్ అజ్ఞాతంలో వున్నారని, సాంస్కృతిక రంగం అవసరాన్ని పార్టీ గుర్తించి గద్దర్‌ను బయటకు పంపిందని, ఈ క్ర మంలోనే జన నాట్య మండలిని అభివృద్ధి చేసిందని మావోయిస్టు పార్టీ పేర్కొంది. 1997లో గద్దర్‌పై నల్లదండు ముఠా, పోలీసులు కలిపి కాల్పులు జరపగా తీవ్రంగా గాయపడ్డ గద్దర్ ప్రజల ఆశల కారణంగా ప్రాణాలతో బయట పడ్డారని ఆ పార్టీ తెలిపింది. చివరి కాలంలో గద్దర్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పాలక పార్టీలతో కల వడంతో మావోయిస్టు పార్టీ షోకాజ్ నోటీసు ఇచ్చిందని, దీంతో గద్దర్ 2012లో రాజీనామా చేశారని, దీనిని ఆమోదించామని పార్టీ తెలిపింది.



ప్రసంగిస్తున్న ఆల్ ఇండియా హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ పూర్వ చైర్మన్, జెఏసి చైర్మన్ సకినాల నారాయణ

## 14వేల మంది హోంగార్డులను పెర్మనెంట్ చేయాలి: సకినాల

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న 14వేల మంది హోంగార్డులను పర్మినెంట్ చేయాలని ఆల్ ఇండియా హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ చైర్మన్, జేఏసీ చైర్మన్ సకినాల నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సకినాల నారాయణ మాట్లాడుతూ గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలని, చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్యాయంగా విధుల నుంచి తొలగించిన వారికి కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్నవారిని షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ అయిన వారికి డబల్‌బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని,' గుడ్‌సర్వీస్' కింద రూ.10లక్షల రివార్డు ఇవ్వాలి రిటైర్మెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయోపరిమితి 65 సంవత్సరాలకు పెంచాలని, మా న్యాయమైన సమస్యల విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని, కాని రాష్ట్రంలోని హోంగార్డుల కుటుంబాలు రోడ్డెక్కే పరిస్థితిని కొంత మంది నాయకులు, అధికారులు కుట్రలు చేస్తున్నారని, సిఎం కెసిఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శి రాజశేఖర్, నాయకులు చంద్రశేఖర్, సత్యనారాయణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు సృష్టించిన ఎస్‌బిఐ లాభాలు

### తొలి త్రైమాసికంలో నికర లాభం రూ.16,884 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభాలను సాధించడంలో రికార్డు సృష్టించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలతో ముగిసిన మొదటి త్రైమాసికానికిగాను 16,884 కోట్ల రూపాయల నికర లాభంతో సరికొత్త రికార్డు నెలకొల్పింది. గత ఆర్థిక సంవత్సరం 2022-23లో ఇదే కాలానికి 6,068 కోట్ల రూపాయల మేర నికర లాభం రాగా, దాంతో పోలిస్తే ఈ ఏడాది దాని కంటే రెండింతలకు పైగా 178 శాతం చొప్పున నికర లాభంలో వృద్ధి కనపరచింది. గత నెలతో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ ఏకీకృత నికర లాభం 18,537 కోట్ల రూపాయలు కాగా, ఆదాయం 1,32,333 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ బ్యాంక్ మొత్తం ఆదాయం 1,08,039 కోట్ల రూపాయలకు పెరిగింది. గత ఏడాది ఇదే కాలానికి గడించిన రాబడి 74,989 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఇక బ్యాంక్ స్థూల వడ్డీ ఆదాయం 95,075 కోట్ల రూపాయలకు చేరింది. గత ఏడాది ఇదే కాలానికి 72,676 కోట్ల రూపాయలుగా ఉంది. నికర వడ్డీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 24.7 శాతం వృద్ధితో 38,905 కోట్ల రూపాయలుగా, నికర వడ్డీ మార్జిన్ 0.24 శాతం పెరుగుదలతో 3.47 శాతానికి ఎగబాకింది. కాగా, ప్రధానంగా మొండి బాకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం పుంజుకోవడం ద్వారా నికర లాభం భారీగా పెరుగుదలకు దోహదపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి.

## సమ్మె విరమిస్తాం.. సమస్యలు పరిష్కరించండి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పంచాయతీల ఉద్యోగ, సిబ్బంది జెఏసి ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల సిబ్బంది సమ్మె ఒక కొలిక్కి వచ్చింది. మా సమస్యలు పరిష్కరించండి...సమ్మె విరమిస్తామని అంటూ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు జూల కంటి రంగారెడ్డి నేతృత్వంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి ఆద్వర్యంలో పలువురు ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావును కోరారు. సోమవారం మంత్రుల నివాసంలో కలిసి మంత్రితో మాట్లాడారు. ఈసందర్భంగా వారు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముందుగా సమ్మె విరమించిన తరువాత విధుల్లో చేరాలని, ఆ తరువాత సమస్యల గురించి చర్చిద్దామని తెలిపారు. అయితే ముందుగా సాధారణ డిమాండ్‌లను పరిశీలించి పరిష్కరిస్తానని, ఆర్థిక పరమైన అంశాలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.

## త్వరలో హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో త్వరలో ఆర్టీసీకి సంబంధించి మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. మొత్తంగా హైదరాబాద్‌లో 1,300 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో 25 ఎసి బస్సులను త్వరలో రోడ్ల మీదకు తీసుకురావాలని భావిస్తోంది. వీటికి సంబంధించి సోమవారం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ ఎసి బస్సుల నమూనాలను సంస్థ ఎండి సజ్జనర్ పరిశీలించారు. కాగా ఓజీఎల్ కంపెనీకి చెందిన 550 బస్సులకు సంస్థ ఆర్డర్ ఇచ్చింది. వీటిలో 500 బస్సులను హైదరాబాద్ సిటీలోను, 50 బస్సులను విజయవాడ మార్గంలో నడపాలని నిర్ణయించారు. ఇప్పటికే విజయవాడ రూట్‌లో 10 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.

## 14 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం 14 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు సోమవారం జారీ చేసింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వుండటంతో ఎన్నికల ప్రక్రియలో కీలకస్థానాలో వుండి పనిచేసే అధికారులను బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ ప్రక్రియ కొనసాగుతోన్నది. జులై 31లోగా బదిలీలు చేయాలని కోరారు. అందులో భాగంగా సర్దుబాటు చేయడం కోసం రెవెన్యూశాఖ 14మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. రెవెన్యూతో పాటు పోలీసు అధికారులు ఎవరైతే మూడేళ్ళ ఒకే చోట పనిచేశారో వారందరిని బదిలీ చేశారు. రెండున్నర ఏళ్ళు ఒకే చోట పనిచేసి వున్నవారిని కూడా బదిలీ చేసి ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు,

# దోషరహిత ఓటరు జాబితాను తయారుచేయాలి

● జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దోష రహిత ఓటరు జాబితాను తయారీ ఆర్ఓ, ఇఆర్ఓ, బిఎల్ఓలు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆర్ఓలతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సిఇఒ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ 100శాతం పెరిగేలా నగర వ్యాప్తంగా పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడానికి బిఎల్ఓలు, ఇఆర్ఓ, ఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై నియోజకవర్గాల వారీగా బిఎల్ఓలు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటరు నమోదు, మరణించినవారు, చిరునామా మార్పు, ఫారం.6, ఫారం.7, ఫారం.8ల ద్వారా చర్యలు తీసుకునేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఇందుకుగాను ప్రతి కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలో ఒక ప్రత్యేకమైన రోజును ఓటు నమోదు కోసం కేటాయించి బిఎల్ఓలు ఆ కాలనీలో నేరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదుచేసే సంబంధిత రశీదును రిఫరెన్స్‌ను దరఖాస్తుదారులకు అందిస్తారన్నారు. ఓటరు నమోదుకు తప్పనిసరిగా మొబైల్‌నెంబరు, ఆధార్ నెంబర్లకు అనుసంధానం చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఇంటినెంబర్ల డ్రాఫ్ట్‌ను ప్రచురణ చేస్తామన్నారు. ఓటర్లు ఓటర్ హెల్ప్‌లైన్, ఈసీ వెబ్‌సైట్, ఎలక్షన్ కమిషనర్ టోల్ ఫ్రీ నెంబరు 1950 ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని తెలిపారు. ఫైనల్ ఓటరు జాబితాను ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్ఓ వద్ద వార్డు ఆఫీసు వద్ద అందుబాటులో ఉంచుతామన్నారు. పోలింగ్ రోజు ఓటరు తమ పేరును ఓటరు జాబితాలో ఉండి భారత ప్రభుత్వం సూచించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి కలిగి ఉండాలన్నారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డును నేరుగా ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేకంగా క్యాంపెన్‌లతో పాటు రద్దీ ఉన్న ప్రదేశాలలో, బస్‌బేలు, రైల్వే స్టేషన్లు, ప్రార్థన మందిరాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ జాయింట్ సిఈఓ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటరు జాబితాను రూపొందించి ఓటర్లకు అందించాలన్నారు. ఓటరు జాబితాలో సాధారణంగా జరుగుతున్న ఏడు తప్పిదాలను ప్రత్యేక క్యాంపెన్ ద్వారా సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు నివాసం ఉంటున్న పోలింగ్ బూత్ పరిధిలో తమ ఓటును సరిచేయడం, లింగ మార్పు, అడ్రస్, వంటి తప్పిదాలను మార్పులు, చేర్పుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇఆర్ఓలు నిర్ణీత తేదీ, సమయాలలో నగర వ్యాప్తంగా ఉన్న కాలనీలు గేటెడ్ కమ్యూనిటీలలో ఓటరు నమోదుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యానర్లు, మొబైల్ వ్యాన్‌లు, స్వచ్ఛ ఆటోల ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ ఆర్ఓ ఎన్నికల అధికారి శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, ఆర్ఓ, ఇఆర్ఓలు పాల్గొన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనకు చెంపపెట్టు

> రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వ పునరుద్ధరణ
> ప్రజాస్వామ్య విజయం
> టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** 'రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ ప్రజాస్వామ్య విజయం, న్యాయం ఎప్పటికైనా గెలిచితీరుతుంది. బిజెపి నిరంకుశ వైఖరికి ఇది చెంపపెట్టు' అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయంగా రాష్ట్రం కాంగ్రెస్ నేతలు అభివర్ణించారు.
రాహుల్‌ను తిరిగి పార్లమెంట్‌కు సాదరంగా ఆహ్వానించామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. నాలుగు నెలల తరువాత పార్లమెంట్‌లో అడుగుపెట్టిన రాహుల్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారని అనంతరం ఆయన హాల్‌లోకి రాగానే విపక్ష నేతలు ఆహ్వానించారని రేవంత్ వివరించారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో దేశవ్యాప్తంగా టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్నారు.
10 జన్‌పథ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులకు మిఠాయి పంపిణీ చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీకి శిక్ష విధిస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన సస్పెన్షన్ ఎత్తివేసి సభ్యత్వాన్ని పునరుద్ధరించడం శుభపరిణామని కాంగ్రెస్ నేతలు మల్లు రవి, జి.నిరంజన్, వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్, కోదండరెడ్డి తదితరులు హర్షం తెలిపారు.

# ధరణితో దళారిగా అవతరించిన ప్రభుత్వం

● లోపాలపై నోరు మెదపని కెసిఆర్
● ఇటువంటి దుర్మార్గపు సిఎంను చూడలేదు
● కాంగ్రెస్ సభ్యుల పట్ల మంత్రి కెటిఆర్ వైఖరి గర్హనీయం
● కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ధరణి వ్యవస్థతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం దళారీగా మారిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ధరణి బాధ్యతలు ఒక డిఫాల్ట్ అయిన కంపెనీకి ఇచ్చారని ఆయన విమర్శించారు. ధరణిలోని లోపాలవల్లే అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఎమ్మార్వో, రైతు సజీవ దహనం అయ్యారని ఇంత జరిగినా ధరణి లోపాలపై కెసిఆర్ నోరు మెదపలేదని నిందించారు. భూములు సర్వేచేయాలి టైటిల్ గ్యారంటీ చట్టం చేయాలని కేంద్రం చెబుతున్నది కాని అవి చేయకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళారి వ్యవస్థ వస్తుందని కెసిఆర్ వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన డి పట్టా భూములు అమ్ముకోవద్దని చట్టం వుంటే దానిని పేదలు కొంటే క్రమబద్ధీకరణ చేయడానికి వెసులుబాటు కల్పించింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు.



గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్‌లో పేదల వద్ద భూమి గుంజుకొని 300 గజాలు వారికి ఇచ్చి మిగితా ఎకరం భూమిని వంద కోట్లకు విక్రయించే కెసిఆర్‌లాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడు చూడలేదని ఆయన ఆక్షేపించారు. కేశవపల్లిలో 2వేల ఎకరాల భూమిని వ్యాపార సంస్థకు విక్రయించి అందులో బిఆర్‌ఎస్ నాయకులు వాటా తీసుకున్నారని ఆయన ఆరోపించారు. పంట నష్టపరిహారం ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చామని క్యాబినెట్ లో ప్రస్తావించలేదని ఆయన అన్నారు. పంటల నష్టంపై కెసిఆర్ కానీ ఎవరుహామీ ఇవ్వలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని ఎత్తివేస్తారని చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదారి పట్టించడమే. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం ఎన్నికల ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. మునిసిపల్ పరిపాలన ఐటీ మంత్రి తారకరామారావు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అవమానపరచడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు.

# టీచర్ల బదలీలు, పదోన్నతుల కేసు మళ్లీ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** టీచర్ల బదలీలు, ప్రమోషన్లకు సంబంధించిన కేసు సోమవారానికి కొలిక్కి వస్తుందని భావించిన టీచర్లు నిరాశకు గురయ్యారు. ఈ కేసు మళ్లీ వాయిదా పడటంతో ఉపాధ్యాయ వర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. స్టే వెకేట్ అయి టీచర్ల బదిలీలు,పదోన్నతులకు ఇక లైన్ క్లియర్ అవుతుందని అనుకున్నారు. కోర్టు స్టే పొడిగిస్తూ మరో వారం రోజుల పాటు కేసును హైకోర్టు వాయిదా వేయడంతో టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ కేసు వాయిదా పడుతూ వస్తోంది. ఈలోపు ఎన్నికల కోడ్ వస్తే ఎలా? అని టీచర్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీవో నెం.5ను విడుదల చేసి టీచర్ల బదిలీలు, పదోన్నతులకు ప్రక్రియ గతంలోనే మొదలు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోకు చట్టబద్దత లేదని,స్పౌజ్ పాయింట్లపై,టీచర్ సంఘాల ప్రతినిధులకు ఇచ్చిన స్పెషల్ పాయింట్లు తదితర అంశాలపైన కొంత మంది ఉపాధ్యాయులు హైకోర్టులో వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. వాటిపై విచారణను హైకోర్టు గత నాలుగైదు నెలలుగా చేపడుతోంది. కాగా, అసెంబ్లీ ఆమోదం పొందని, చట్టబద్దతలేని జీవో నెం.5 ద్వారా ఏ విధంగా ప్రమోషన్లు, బదిలీలు చేపడతారని పిటీషనర్లు వాదిస్తూ వచ్చారు. ఈ జీవోకు చట్టబద్దత కల్పించాలని భావించిన ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో జీవో నె.5కు చట్టబద్దత కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించింది.

# నోటరీ స్థలాల క్రమబద్ధీకరణపై దరఖాస్తులు స్వీకరించాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ అంశంపై ప్రజలను చైతన్య పరచాలని, వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలు పురోగతిపై సచివాలయం నుంచి సిఎస్.... అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హరితహారం, దశాబ్ది సంపద వనాలు, స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటీ మొక్కలు నాటడం,గొర్రెల పంపిణీ,బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సాయం,గృహలక్ష్మీ,దళితబంధు,భూపట్టాల పంపిణీ, కారుణ్య నియామకాలు,నోటరీ భూముల క్రమబద్ధీకరణ,విఆర్ఏల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. హరితహారం కింద ఈ ఏడాదికి నిర్ధారించిన లక్ష్యాన్ని నెలన్నరలోగా పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జీయో ట్యాగింగ్ చేయడంతో పాటు దాదాపు 85 శాతం మొక్కలు మనుగడ సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దశాబ్ది సంపద వనాల లక్ష్యాలను పూర్తిగా చేయడంతో పాటు వనాలకు ఫెన్సింగ్ చేపట్టి బోర్డులు ఏర్పాటు చేయాలని శాంతికుమారి వెల్లడించారు. ప్రహారీ గోడల నిర్మాణానికి అవసరమైతే హరితనిధి నుంచి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా కోటీ మొక్కలు ఒకే రోజు నాటాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారన్నారు. కోటీ మొక్కలు నాటే తేదిని త్వరలోనే ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లాల్లో ఉన్న 1266 మందికి కారుణ్య నియామకాలను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఎంతోకాలంగా ప్రజలు కోరుతున్న నోటరీ స్థలా క్రమబద్ధీకరణ కోసం 84వ జీవోను విడుదల చేసినట్లు ప్రధాన కార్యదర్శి చెప్పారు. 125 చదరపు అడుగుల విస్తీర్ణంలో భూమిని ఉచితంగా క్రమబద్ధీకరించనున్నట్లు చెప్పారు. అంతకుపైగా విస్తీర్ణంలో ఉండే స్థలాలను స్టాంపు డ్యూటీ మొత్తంతో పాటు,చదరపు అడుగుకు కేవలం ఐదు రూపాయలు అదనంగా చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. పథకాన్ని విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పర్చి వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు.



## ఇప్పట్లో వర్షాలు లేనట్టే

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరో వారం రోజుల పాటు వర్షాలు ఉండబోవని స్పష్టం చేసింది. రుతుపవనాలు నెమ్మదించినా ఈ నెల 15వ తేదీ వరకూ రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం లేనట్లు వెల్లడించింది. అయితే తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే వీలుందని, కానీ ఇది సాధారణం కంటే తక్కువగానే కురిసే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేసింది. కాగా మరోపక్క రాష్ట్రంలో చల్లటి వాతావరణం నెలకొంది. ఇటీవల ఉరుములతో కూడిన వర్షం కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. చాలా చోట్ల సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో వారం రోజుల పాటు ఉదయం సమయాల్లో వాతావరణం ఇలాగే ఉండే వీలుందని వాతావరణ కేంద్రం చెబుతోంది.

## భూపాపల్లిలో లారీ బీభత్సం

### వాహనాలు, వ్యక్తిపైకి దూసుకెళ్లిన వైనం

### ఒకరి మృతి.. 8 ద్విచక్రవాహనాలు ధ్వంసం



**భూపాలపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** లారీ బీభత్సం సృష్టించింది. అతివేగంగా వెళ్లి ఓ వ్యక్తిని, అలాగే 8 ద్విచక్రవాహాలను, రెండు కార్లపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మధ్యాహ్న సమయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కాళేశ్వరం వైపు నుంచి భూపాలపల్లి మీదుగా పరకాల వైపునకు వెళ్తున్న ఏపీ24-4447 అనే నెంబర్ గల లారీ టైర్ పగిలిపోయి ఒక్కసారిగా రోడ్డు పక్కన గల వాహనాలపైకి దూసు కెళ్లింది. ఇదే సమయంలో అక్కడే ఉన్న భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వెలిశెట్టి రంజిత్ (32) అనే వ్యక్తిని కూడా ఢీకొట్టగా బైకుకు, లారీకి మధ్యలో సదరు వ్యక్తి ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకొని లారీ కింద ఇరుక్కున్న వ్యక్తిని తీసేందుకు క్రేన్‌ను తీసుకొచ్చి సహాయ చర్యలు చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు అతన్ని బయటకు తీసేందుకు శ్రమించారు. ఆ తదుపరి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.యి మృతి చెందాడు తొలుత జిల్లా కేంద్రంలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించారు. రంజిత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు కాగా, మృతుడు రంజిత్ కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం ఆయనకు వివాహమైంది. ఇదిలా ఉంటే.. ఈ ప్రమాదానికి కారణంగా లారీ డ్రైవరేనని, మద్యం మత్తులో ఉండటం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చర్చించుకున్నారు.ఘటన స్థలాన్ని డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్‌లు పరిశీలించారు. సీఐ, ఎస్సైలు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టి.. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూశారు.

## రుణ మాఫీకి రూ.18 వేల కోట్ల విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** నెల రోజుల్లో తెలంగాణలోని వ్యవసాయ రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా నిధులు విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ 18,241.94 కోట్ల రూపాయల మేర బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌ను జారీ చేసింది. అయితే ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు రాబోతున్న తరుణంలో వ్యవసాయ రుణాల మాఫీపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. పూర్తి స్థాయిలో రైతుల వ్యవసాయ రుణాలు లక్ష రూపాయల వరకూ పూర్తి స్థాయిలో మాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. వాస్తవానికి 2023-24 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ రుణాల మాఫీకి 6,385.20 కోట్ల రూపాయలను కేటాయించింది. కాని ప్రభుత్వ పూర్తి స్థాయిలో పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కన్నా అదనంగా విడుదల చేసింది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల మాఫీ నిమిత్తం 18,933.80 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాంగా పెట్టుకోగా 18,241.94 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇంకా 691.85 కోట్ల రూపాయలను విడుదల చేయాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

## మా నాన్న రాజకీయ వారసత్వం ప్రజలే నిర్ణయిస్తారు

### ఢిల్లీలో సోనియాగాంధీతో డిఎస్ కుమారుడు సంజయ్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నాయకులు సోనియా గాంధీ కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ మా నాన్న వారసత్వం ఎవరిదనేది ప్రజలు నిర్ణయిస్తారని ఆయన వ్యాఖానించారు. కడుపున పుట్టినంత మాత్రాన రాజకీయ వారసత్వం రాదని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ లో మా నాన్న డిఎస్ చేరినపుడు ఓ అనుచరుడుగా మా నాన్నతో కలిసి వెళ్లానని, ఏరోజు బిఆర్‌ఎస్‌లో క్రియాశీలంగా పనిచేయలేదని ఆయన గుర్తు చేశారు. నేను పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని ఆయన వెల్లండించారు. అయితే కాంగ్రెస్ పార్టీ నన్ను కూడా సస్పెండ్ చేసిందని నేనెప్పుడు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని ఆయన స్పష్టం చేశారు. ఏడేళ్ల తరువాత సోనియాగాంధీని కలిసి ఆశీర్వదించాలని కోరానని, ఆమె తనకు ఆశీస్సులు తెలిపారని వ్యాఖానించారు. ఎన్నికల్లో పోటీ చేసేఅంశం నాయకత్వం నిర్ణయిస్తుందని ఇంకా మంగళవారం,బుధవారం పలువురు సీనియర్ నాయకులను కలుస్తానని ఆయన చెప్పారు.

# మద్యం మత్తులో యువతిని వివస్త్రను చేసిన కీచకుడు

### బాధితురాలికి కవర్లు కప్పి రక్షణ కల్పించిన స్థానికులు

**హైదరాబాద్ (జవహర్‌నగర్), ఆగస్టు 7, ప్రభాతవార్త :** మణిపూర్ దురాగతాలు మరవకముందే హైదరాబాద్ నగరంలో మరో దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు నడి రోడ్డుపై ఓ యువతిని వివస్త్రను చేశాడు. అక్కడే ఉన్న మరో మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆమెపై దాడి చేసేందుకు యత్నించాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బాలాజీనగర్‌కు చెందిన పెద్ద మారయ్య (30) దినసరి కూలీగా పనిచేస్తుంటాడు. ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్న మారయ్య తన తల్లితో కలిసి బాలాజీనగర్ బస్టాండ్ నుంచి ఇంటికి వెళుతున్నాడు. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న యువతిని అడ్డగించి ఆమెపై చేతులు వేశాడు. దీంతో ఒకసారిగా ఖంగుతిన్న యువతి మారయ్యపై చేయి చేసుకుంది. దీంతో విచక్షణ కోల్పోయిన మారయ్య యువతపై దాడి చేసి ఆమె దుస్తులను బలవంతంగా చింపి వేసి వివస్త్రను చేశాడు. పక్కనే ఉన్న మారయ్య తల్లి అడ్డుకునే ప్రయత్నం చేయకుండా యువతినే తిట్టసాగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మహిళ గమనించి అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమెపై కూడా మారయ్య దాడికి యత్నించి అక్కడినుంచి పారిపోయాడు. నడిరోడ్డుపై యువతిపై జరుగుతున్న దాడిని స్థానికులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికులు కవర్లు కప్పి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు యువతికి రక్షణ కల్పించి మారయ్యను అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుషాయిగూడ ఏసిపి మాట్లాడుతూ నిందితుడు మారయ్యను అరెస్టు చేశామని, ఘటనకు సంబంధించిన అన్ని సెక్షన్లు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. కాగా యువతిపై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.

# మార్పులుచేర్పులతో మూడో టీ20కి రెడీ



న్యూఢిల్లీ: వెస్టిండీస్ గడ్డపై టీమిండియా పరాజయాలు కొనసాగుతున్నాయి. ఐదు టి20ల సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిన టీమిండియా మూడో టి20కి సిద్ధం అవుతోంది. మంగళవారం గయానా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రెండుజట్లు పోటాపోటీగా ఆడేందుకు

## నేడు గయానాలో వెస్టిండీస్ వర్సెస్ భారత్ మ్యాచ్

సిద్ధం అవుతున్నాయి. వరుస పరాజయాలతో చతికిలపడిన టీమిండియా పంజా విసిరేందుకు సిద్ధం అవుతుంటే అదేజోరుతో మూడో మ్యాచ్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు విండీస్ పట్టుదలతో ఉంది.

ఈమ్యాచ్‌కూడా అభిమానులకు కావాల్సిన మజాను అందివ్వనుంది. మూడో టి20కోసం టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చోటుచేసకునే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్‌తోనే టీమిండియా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. తిలక్‌వర్మ మినహా మరెవ్వరూ రాణించలేదు. శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్ యాదవ్,

సంజూశాంసన్‌లు కూడాఘోరంగా విఫలం అయ్యారు. ఈక్రమంలోనే ఒకరిపై వేటువేసి యువప్లేయర్ యశస్విజైస్వాల్‌కు చోటిచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే విండీస్ గడ్డపై టెస్ట్‌ల్లోకి అడుగుపెట్టిన జైస్వాల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగాడు. మూడు మ్యాచ్‌ల్లో అదే జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా. అయితే గిల్ లేదంటే సంజూశాంసన్‌లపై వేటుపడే అవకాశం ఉంది. సూర్యతోపాటు యశస్విని ఓపెనర్లుగా పంపించే ఛాన్స్ ఉంది. ఇషాన్‌కిషన్‌ను మిడిలార్డర్‌లోకి పంపించి గిల్‌తోకలిసి యశస్వి ఓపెనింగ్‌చేయాల్సి ఉంటుంది.

ఏమైనామూడో టి20లో యశస్విజైస్వాల్‌కు చోటుదక్కే అవకాశాలున్నాయి. తుదిజట్టులో మార్పులులేకుండా రావాలనిభావిస్తే హార్దిక్ పాండ్యాకు మరో నిరాశే ఎదురుకానుంది. కుల్దీప్ గాయంనుంచి కోలుకుంటే జట్టులోకి వస్తాడు. అప్పుడు రవిబిష్ణోయ్ ఉద్వాసనకు గురవుతాడు. ముకేష్‌కుమార్‌ను పక్కనపెట్టాలనుకుంటే ఉమ్రాన్ మాలిక్, ఉనద్కత్‌ల్లో ఒకరు తుదిజట్టులోకి వస్తారు.

మూడో టి20కి అంచనా జట్టును చూస్తే యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్/సంజుశాంసన్, హార్దిక్ పాండ్య, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్/ రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ఉనద్కత్ యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.



## వన్డే వరల్డ్‌కప్‌కు జట్టును ప్రకటించిన ఆసీస్‌బోర్డు

సిడ్నీ: భారత్‌లో అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ జరిగే వన్డేఫార్మాట్‌లో జరిగే వరల్డ్‌కప్ పోటీలకు ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు జట్టును కూడాప్రకటించింది. 18ందితో ప్రకటించిన ఈజట్టుకు పాట్‌కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. టెస్టుల్లో ఆసీస్ జట్టుకు మూలస్తంభంలా నిలిచే మార్నస్ లబుషేన్‌ను ఈ వరల్డ్‌కప్‌జట్టుకు ఎంపికచేయకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ జట్టునుప్రాథమికప్రాతిపదికన మాత్రమే ఎంపికచేసామని, తదుపరి మార్పులుచేర్పులు ఉంటాయని కూడా క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ జాతీయ జట్టుతరపున ఒక్క మ్యాచ్‌కూడా ఆడని లెగ్‌స్పిన్నర్ తన్వీర్ సంఘా ఆసీస్ వరల్డ్‌కప్ జట్టులో బెర్తు కొట్టేశాడు. భారత్‌లో స్పిన్‌పిచ్‌లను దృష్టిలో ఉంచుకుని సంఘాను ఎంపికచేసినట్లు తెలుస్తోంది. ఇక ఏమాత్రం అంతర్జాతీయ అనుభవంలేని ఆల్‌రౌండర్ ఆరోన్ హరడ్డీ ఎంపిక కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

ఐసిసి నియమావళి ప్రకారం సెప్టెంబరు 28 నాటికి ప్రపంచకప్‌లో ఆడే అన్ని దేవాలు తమ తుదిజట్లను ప్రకటించాల్సి ఉన్న నేపథ్యంలో అప్పటికీ ఆసీస్ జట్టునుంచి కొందరికి ఉద్వాసన పలకడం మరికొందరికి స్థానం కల్పించడం జరగవచ్చని భావిస్తున్నారు. ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా అక్టోబరు 8న ఆతిథ్య జట్టుభారత్‌తో చెన్నై స్టేడియంలో మ్యాచ్ ఆడుతుంది. కెప్టెన్ పాట్‌కమిన్స్ ఇటీవల యాషెస్ సిరీస్‌లో గాయపడిననేపథ్యంలో ఆతడికి రాబోయే మ్యాచ్‌ల్లో విశ్రాంతి ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్‌కు సన్నాహకంగా కంగరూజట్టు వచ్చేనెలలో దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేల సిరీస్ ఆడనున్నారు. సంఘా, ఆరోన్ హార్డీ వంటి కొత్తముఖాలను ఈసిరీస్‌లో ఆడించి అంతర్జాతీయ స్థాయిలో వారి ఆటను అంచనావేయనున్నారు.

## సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా డేనియల్ వెటోరీ





చెన్నై: ఐపిఎల్ 2023లో పేలవమైన ప్రదర్శనచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం జట్టునే ప్రక్షాళనచేస్తోంది. వచ్చే సీజన్‌కోసం ఇప్పటివరకూ హెడ్‌కోచ్‌గా ఉన్న బ్రియాన్ లారాకు గుడ్‌బై చెప్పిన ఆరెంజ్ ఆర్మీ నూతన హెడ్‌కోచ్‌ను ప్రకటించింది. లారా స్థానంలోన్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డేనియల్ వెటోరిని హెడ్‌కోచ్‌గా నియమించింది. సన్‌రైజర్స్ తన అధికారిక ట్విట్టర్‌లో ఈ సమాచారం ప్రకటించింది.. ఆరుసీజన్లలో సన్‌రైజర్స్‌కు ఐదుగురు హెడ్‌కోచ్‌లు మారారు. లారాకంటే ముందు టామ్ మూడీ, ట్రెవర్ బెయిలీస్, టామ్ మూడీ సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌లుగా వ్యవహరించారు. బ్రియాన్ లారాతో రెండేళ్ల అనుబంధంముగిసిందని ఆరెంజ్ ఆర్మీ యజమాన్యం ప్రకటించింది. ఆతడిస్థానిలో కివీస్ దిగ్గజం డేనియల్ వెటోరిహెడ్‌కోచ్‌గాచేరాడని ట్వీట్‌చేసింది. వెటోరికి ఐపిఎల్‌లో అపారమైన అనుభవం ఉంది.2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఐపిఎల్ జర్నీ ప్రారంభించిన వెటోరి 2011లో ఆర్సీబీకి వచ్చాడు. ఆ తర్వాత ఆర్సీబీ కెప్టెన్‌గానుచేసాడు. 2013వరకూ ఆఫ్రాంచైజీతరపునే ఆడాడు. 2014 ఐపిఎల్‌సీజన్‌కుముందు ఆర్సీబీ వెటోరిని హెడ్‌కోచ్గఆప్రకటించింది. 2018వరకూ వెటోరి కొనసాగాడు. 2019లో యూరో టి20 స్లామ్ క్రికెట్ టోర్నీలో డబ్లిన్ చీఫ్స్ బాధ్యతలు వెటోరికి వచ్చాయి. కానీ ఆ టోర్నీ రద్దయింది. తర్వాత బంగ్లాదేశ్ బౌలింగ్‌కోచ్‌గా ఉన్నాడు. 2021లో కరేబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ హెడ్‌కోచ్‌గా వచ్చాడు.



## నా తొలి అర్ధశతకం సమైరాకే అంకితం!

### టీమిండియా యువబ్యాటర్ తిలక్‌వర్మ

ట్రినిడాడ్: ఐపిఎల్‌తో వెలుగులోకి వచ్చిన తెలుగు కుర్రాడు టీమిండియా యువ ఆటగాడు తిలక్‌వర్మ భారత్‌తరపున చెలరేగిపోతున్నాడు. వెస్టిండీస్‌తో తొలిటి20 ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ యువ బ్యాటర్ రెండోంతినే సిక్సర్‌గా మిలిచి తన ఆగమనం ఘనంగాచాటాడు. రెండో మ్యాచ్‌లో ఏకంగా అర్ధశతకం సాధించాడు. 41 బంతుల్లో 51 పరుగులుచేశాడు. అంతర్జాతీయ కెరీర్‌లో తిలక్ వర్మకు ఇదే తొలిఅర్ధసెంచరీ. తన తొలి సెంచరీని టీమిం డియా కెప్టెన్ రోహిత్‌శర్మ కూతురు సమైరాకు అంకిత మిస్తున్నట్లు తెలిపాడు. రోహిత్ రితికా దంపతులకుమార్తె సమైరాకు నాఅర్ధసెంచరీని అంకిత మిస్తున్నా. ముంబయి తరపున ఐపిఎల్‌లో ఆడుతున్నపుడే సమైరాతో ప్రత్యేకఅను బంధం ఉంది. అంతర్జాతీయ కెరీర్‌లో నేనుచేసే తొలి సెంచరీ అయినా తొలి అర్ధసెంచరీ అయినా తనకే ఇస్తానని అప్పుడే నేను తనకుమాటిచ్చా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఛాన్స్ వచ్చింది. ఇక సమైరాతో సంబరాలుచేసుకునే సమయం వచ్చిం దని తిలక్‌వర్మ మనసులోనిమాటను వెల్లడించాడు.

## మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌కు అర ఎకరం భూమి

### గ్లోబల్ కెనడా టి20 లీగ్ నిర్వాహకుల కొత్త ప్రైజ్

న్యూఢిల్లీ: క్రికెట్‌లో నిర్వాహకులు మాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మాన్ ఆఫ్‌ది సిరీస్, ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఇలా రకరకాల ఫేమ్‌లకు క్యాష్ అవార్డులు ప్రకటిస్తారు. ఎక్కువ ఇవికెట్లు తీసినా, ఎక్కువ పరుగులుచేసినా ఇలాంటివి సహజం. ఇప్పటివరకూ కార్లు, మరింత ఖరీదైన ఉత్పత్తులను క్రికెటర్లకు నజరానాలుగా పంచారు. అయితే గ్లోబల్ టి20 కెనడా లీగ్ నిర్వాహకులు మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ పొందిన వ్యక్తికి ఏకంగా అమెరికాలో అర ఎకరం భూమిని ఇచ్చారు. క్యాష్ రికార్డుకన్నా ఇది ఎంతో నయమని నెటిజన్లు పేర్కొంటున్నారు. కెనడా టి20 లీగ్ మూడోసీజన్ విజేతగా మాంట్రియాల్ టైగర్స్ నిలిచింది. సర్రే జాగ్వార్స్‌తో ఆదివారంజరిగిన ఫైనల్‌లో మాంట్రియల్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ ఫైనల్‌లో షెర్ఫాన్ రూథర్ 29 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్సర్లతో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి విధ్వంసక ఇన్నింగ్స్ ప్రదర్శించాడు. వెస్టిండీస్ ప్లేయర్ షెర్ఫానే ప్రదర్శించిన దూకుడువల్లనే సిరీస్ గెలిచినట్లు గ్లోబల్ టి20 కెనడా లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


ముంబై, ఆగస్టు 7: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ ఫలితాల నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. ఐటి, హెల్త్‌కేర్ రంగాల స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు మద్దతిచ్చాయి. చివరికి సెన్సెక్స్ 232.23 పాయింట్లు లాభపడి 65,953.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 80.30 పాయింట్లు పెరిగి 19,597.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.74గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పేటిఎం షేర్లలో చాలా రోజుల తర్వాత మంచి యాక్టివిటీ కనిపించింది. పేటిఎం మాతృ సంస్థ వన్97



కమ్యూనికేషన్స్ షేర్లు ఓ దశలో 11శాతం మేర పుంజుకున్నాయి. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ పేటిఎంలో యాంటిఫిన్ హోల్డింగ్ బివి నుంచి 10.30 శాతం వాటాలను కొనుగోలు చేస్తున్నారన్న వార్తలు ఇందుకు కారణం. మార్కెట్ ముగిసే సమయానికి పేటిఎం షేర్లు 6.83శాతం పెరిగి రూ.851 వద్ద నిలిచింది. టివిఎస్ మొబిలిటీకి చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఒ తేదీ ఖరారైంది. ఆగస్టు 10 నుంచి 14 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.880 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తున్న ఈ ఐపిఒలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.187-197గా నిర్ణయించారు.

## కృత్రిమ మేధపై టెక్ మహీంద్రా శిక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7: ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టెక్ మహీంద్రా ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. జాబ్ మార్కెట్‌లో ఆందోళనలు కొనసాగుతున్న వేళ



సంస్థ తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత యేడాది విడుదలై జాబ్ మార్కెట్‌లో అలజడి సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌పై 8వేల మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. వ్యూహాత్మక అడుగుతో జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చేందుకు కంపెనీ సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా టెక్ మహీంద్రా గ్లోబల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్, మార్కెటింగ్ హెడ్‌హర్షేంద్ర సోయిన్ సంస్థ వృద్ధి సాధించడంలో ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, రిటైల్‌పై సంస్థ దృష్టి సారించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా సంస్థ నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. ఏఐ,ఎమర్జింగ్ టెక్నాలజీలపై టెక్ మహీంద్రా దృష్టి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, జూన్ త్రైమాసికంలో కంపెనీ సవాళ్లను ఎదుర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 38శాతం క్షీణతను చవిచూసింది. కమ్యూనికేషన్స్, మీడియాఅండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ఈ సవాళ్లకు దోహదం చేసింది. అయితే భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తంచేసిన ప్రస్తుత సిఇఒ, ఎండి సిపి గుర్నానీ జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలను వృద్ధికి కీలక టెక్నాలజీ రంగాలుగా గుర్తించారు. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ఏఐపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## ఆటోమొబైల్ రిటైల్ సేల్స్ టాప్‌గేర్

న్యూఢిల్లీ, ఆగస్టు 7: దేశీయంగా జులై నెలలో వాహనాల రిటైల్ అమ్మకాలు యేడాది ప్రాతిపదికన 10 శాతం వృద్ధి సాధించాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా సోమవారం ప్రకటనలో వెల్లడించింది. అయితే నెలవారీ ప్రాతిపదికన 5శాతం క్షీణించాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడబా) గణాంకాలు తెలిపాయి. మొత్తం అమ్మకాల్లో త్రీ-వీలర్ విభాగం రికార్డుస్థాయిలో 94,148 యూనిట్లను నమోదుచేసింది. ఇది గతేడాది 74 శాతం, జూన్ కంటే 9శాతం ఎక్కువ. ద్విచక్ర వాహన విభాగంలో ఎంట్రీ-లెవల్ కేటగిరీలో ప్రతికూలత కొనసాగుతోందని, వాణిజ్య వాహనాల విభాగంలోనూ రుణ పంపిణీ వంటి సవాళ్లు ఉన్నాయని ఫాడా అభిప్రాయపడింది. ఫాడా గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 17,70,181 యూనిట్ల రిటైల్ అమ్మకాలు నమోదయ్యాయి. ప్యాసింజర్ వాహనాల విభాగం 4శాతం పెరిగి 2,84,064 యూనిట్ల



కు చేరుకున్నాయి. ద్విచక్ర వాహన రిటైల్ అమ్మకాలు 8శాతంపెరిగి 12,28,139 యూనిట్లు, వాణిజ్య వాహన విభాగం 2 శాతం వృద్ధితో 73,065 యూనిట్లకు చేరాయి. జులైలో ఆర్డర్లు, ఒరిజినల్ పరికరాల సరఫరా పెరిగాయి. కొత్త వాహనాలు కూడా మార్కెట్లోకి వచ్చాయి. కానీ రుతుపవనాలు, ఉత్తర భారతంలో వరదలు వంటి పరిస్థితులు అమ్మకాలను ప్రభావితం చేశాయి. ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ప్యాసింజర్ వాహనాల విభాగలో అత్యధికంగా ఎస్‌యువిలు అమ్ముడయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## కార్ల ఉత్పత్తి 40 లక్షలకు పెంచడమే లక్ష్యం: మారుతి!


న్యూఢిల్లీ, ఆగస్టు 7: వచ్చే తొమ్మిదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి చైర్మన్ ఆర్‌సి భార్గవ అన్నారు. తద్వారా కంపెనీ 40 లక్షల యూనిట్ల ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన వెల్లడించారు. 2022-23 కంపెనీ వార్షిక నివేదికలో 'మారుతి 3.0' సందర్భంగా మాట్లాడిన భార్గవ, కంపెనీ వృద్ధి కోసం అనుసరిచే ప్రణాళికను వీలైనంత త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 లక్షల యూనిట్లు పెంచేందుకు కావాల్సిన పునర్వ్యవస్థీకరణను ప్రారంభిస్తాం. అందుకోసం అవసరమైన పెట్టుబడులను అంతర్గతంగా సమకూర్చే ప్రయత్నాలు కలిగి ఉన్నాం. మొత్తం ఆటో పరిశ్రమ 2030-31 వరకు యేటా 6 శాతం వృద్ధి చెందుతుందని అంచనావేస్తున్నాం. దేశీయంగా పెరుగుతున్న డిమాండ్, ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయి. ఈ పరిణామాలకు తగినట్లు సరైన వ్యూహంతో రెట్టింపు సామర్థ్యాన్ని సాధిస్తామని భార్గవ పేర్కొన్నారు. 2030-31 నాటికి కంపెనీ దాదాపు 28 రకాల మోడళ్లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం ఈవీల కోసం ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయి. 2024-25లో కంపెనీ మొదటి ఈవీ తీసుకొస్తుంది. 2030-31 నాటికి 6 ఈవీ కార్లను మార్కెట్లో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.

## విదేశీ ఇన్వెస్టర్ల నిధులు విత్‌డ్రా

ముంబై, ఆగస్టు 7: వరుసగా ఐదు నెలల పాటు భారత ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. ఈ నెల మొదటివారంలో దేశీయ మార్కెట్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ) రూ.2 వేల కోట్లకుపైగా నిధులను వెనక్కి తీసుకున్నారు. ప్రధానంగా ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ రేటింగ్స్ అమెరికా క్రెడిట్ రేటింగ్‌ను తగ్గించడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనికి తోడు భారత మార్కెట్ల వాల్యూయేషన్ ప్రీమియం కావడం, స్వల్పంగా లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణకు కారణం కావొచ్చని కూడా ఒక నిపుణుడు చెప్పారు. అమెరికా 10 యేళ్ల బాండ్ల ఈల్డ్ 4శాతం కంటే ఎక్కువ పెరగడం వల్ల అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులకు ప్రతికూలంగా మారిందని మరో నిపుణుడు వెల్లడించారు. గ్లోబల్ పరిణామాలతో ఈ యేడాది మార్చి నుంచి జులై వరకు ఐదు నెలల తర్వాత ఎఫ్‌పిఐలు అమ్మకాలకు మొగ్గుచూపారు.

## యథార్త్ ఐపిఒ ఓకే

ముంబై, ఆగస్టు 7: సోమవారం మార్కెట్లో యథార్త్ హాస్పిటల్ అండ్ ట్రామాకేర్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ పూర్తయింది. తొలిరోజు ఇది నెమ్మదైన లాభాలతో జాబితా చేయబడింది. అయితే లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు ఊపందుకున్నాయి. బిఎస్ఇలో ఇష్యూ ధరకు 13శాతం ప్రీమియంతో ట్రేడయ్యాయి. ప్రారంభ ట్రేడింగ్ సమయంలో షేరు ధర 342.70 రూపాయలకి చేరుకుంది. యథార్త్ హాస్పిటల్ ఐపిఒ ఇష్యూ ధర ఒక్కో షేరుకు 285-300 రూపాయలుగా కంపెనీ నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 490 కోట్ల రూపాయలు విలువైన కొత్త షేర్లు మార్కెట్లోకి జారీ అయ్యాయి. దీనికి తోడు 65,51,690 షేర్లను






ఆఫర్ ఫర్ సేల్ కిందకు విక్రయించారు. ఈ విధంగా మొత్తం ఐపిఒ నుంచి 686.55 కోట్ల రూపాయలను కంపెనీ సమీకరించింది. ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, ఆంబిట్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. అయితే లింక్ ఇన్‌టైమ్ ఇండియా ఇష్యూకి రిజిస్ట్రార్‌గా నియమించబడింది.

## మాల్యా వదులుకున్న కంపెనీలన్నీ లాభాలే

న్యూఢిల్లీ, ఆగస్టు 7: పరిశ్రమ దిగ్గజంగా చెప్పుకునే విజయ్ మాల్యా గురించి తెలిసే ఉంటుంది. యుబి గ్రూప్ సామ్రాజ్యాన్ని ఎంతో విస్తరించి, దేశంలోని గొప్ప వ్యాపారవేత్తలలో ఒకరిగా పేరు తెచ్చుకున్న మాల్యా ఎయిర్‌లైన్స్ పరిశ్రమలోకి అడుగుపెట్టి ఉన్నదంతా పోగొట్టుకున్నారు. ఎయిర్‌లైన్స్ స్థాపించడమే మాల్యా చేసిన అతిపెద్ద తప్పు అని మరో ప్రముఖ పారిశ్రామిక వేత్త, బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా ఇటీవలే వ్యాఖ్యానించడం విశేషం. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ భారీగా అప్పుల్లోకి కూరుకుపోవడంతో యునైటెడ్ స్పిరిట్స్, యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీలను డియాజియో గ్రూప్‌నకు మాల్యా విక్రయించుకోవాల్సి వచ్చింది. ఎయిర్ లైన్స్ కంపెనీల నుంచి తీసుకున్న రూ.9వేల



కోట్లకుపైగా రుణాలను తిరిగి చెల్లించకుండా ఆయన విదేశానికి చెక్కేశారు. మాల్యా విక్రయించిన యుబి గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ నేడు రూ.1.15 లక్షల కోట్లు. వీటిని అమ్ముకోకుండా ఉంటే రూ.లక్ష కోట్లకు అధిపతిగా కొనసాగేవారు. కానీ విధి ఆయన్ని వెంటాడింది. అంతేకాకుండా 1990లో విజయ్‌మాల్యా యుబిగ్రూప్ నుంచి అమ్మేసుకున్న చిన్న పెయింట్స్ కంపెనీ నేడు ఆ రంగంలో రెండో అతిపెద్ద కంపెనీగా అవతరించింది. అదే బెర్జర్ పెయింట్స్. పంజాబ్‌లోని అమృత్ సర్‌కు చెందిన కులదీప్ సింగ్ దింగ్రా, గుర్బచన్ సింగ్ దింగ్రా సోదరులు మాల్యాకు చెందిన యుబి గ్రూప్ నుంచి బెర్జర్ పెయింట్స్ కొనుగోలు చేశారు. కొనుగోలు చేసే నాటికి అది చాలా చిన్న కంపెనీగా ఉంది. కానీ నేడు అదే కంపెనీ మార్కెట్ విలువ రూ.698వేల కోట్లు. బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవ్వడం అంటే అందుకు ఒక నిదర్శనం విజయ్ మాల్యా అని చెప్పుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14